ఆమె 'పాత్రా' సమున్నతం



- ఐటీ కంపెనీలో 'లక్ష్మీ' రాజ్యం
- నలుగురితో ప్రారంభం.. నేడు రెండువేల మందికి ఉపాధి
- నమ్మకం, ఆత్మవిశ్వాసంతో అడుగు ముందుకు

పాత్రా ఇండియా ఎండీ లక్ష్మీ ముక్కవల్లి ఘనత ఇది

జర్నీ JOURNEY

2



హాట్ కేకులా ఇన్‌స్టెంట్ ఫుడ్

- అందుబాటులో రెడీమేడ్ ఫ్రోజెన్ ఫుడ్
- సమయం ఆదా, శ్రమ ఉండదని పలువురి ఆసక్తి
- వీకెండ్స్‌లో చాలా మంది మొగ్గు
- ఆరోగ్యానికి దీర్ఘకాలికంగా నష్టమని వైద్య నిపుణుల హెచ్చరిక

16

ఆదివారం ప్రత్యేకం SUNDAY SPECIAL

ఆంధ్రజ్యోతి విశాఖ సిటీ

andhrajyothy.com

ఆదివారం 27 ఆగస్టు 2017 16 పేజీలు

ఆ భావజాలాన్ని అందుకోలేకపోతున్నాం



సదస్సులో మాట్లాడుతున్న 'ఆంధ్రజ్యోతి' సంపాదకులు కె.శ్రీనివాస్

- కనీస ప్రజాస్వామిక విలువలూ నేడు మృగ్యం..
- 'ఆంధ్రజ్యోతి' సంపాదకులు కె.శ్రీనివాస్
- కన్యాశుల్కం 125 ఏళ్ల ఉత్సవాలు ప్రారంభం..
- పలు రాష్ట్రాల నుంచి తరలివచ్చిన సాహితీవేత్తలు

... *వివరాలు మెయిన్, టాబ్లాయిడ్ 11వ పేజీలో*

భూగర్భ కేబుల్‌కు గ్రీన్‌సిగ్నల్



వర్షంపడినా నిరాటంకంగా విద్యుత్ సరఫరా

- రెండు ప్యాకేజీలు ఓకే
- రూ.223.18 కోట్లతో మొదటి ప్యాకేజీ
- రూ.229.4 కోట్లతో రెండో ప్యాకేజీ
- 18 నెలల్లో పనులు పూర్తి

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

విశాఖపట్నానికి హుద్‌హుద్ తుఫాను నష్టం కలిగించినా దానివల్ల నగర పునర్నిర్మాణానికి చక్కటి అవకాశం లభించింది. విద్యుత్ స్తంభాలన్నీ నేలకొరిగితే వాటి స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం ఎల్‌ఈడీ

... మిగతా 14వ పేజీలో

టెక్‌హబ్‌లో రెండు భారీ కంపెనీలు

- పాత్ర, డబ్ల్యుఎన్‌ఎస్‌లకు నాలుగు ఫ్లోర్లు
- నాలుగు వేల మందికి ఉపాధి




(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ రెండు రోజుల క్రితం సత్యం సెంటర్‌లో ఆవిష్కరించిన టెక్ హబ్‌లో మరో రెండు భారీ కంపెనీలు రాబోతున్నాయి. అందులో ఒకటి పాత్ర ఇండియా కార్పొరేషన్ కాగా మరొకటి డబ్ల్యుఎన్‌ఎస్. ఈ రెండు ఇప్పటికే నగరంలో వేలాది మందికి ఉపాధి కల్పించాయి. విస్తరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ ఎలక్ట్రానిక్స్ ఏజెన్సీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. టెక్ హబ్‌లో ఈ రెండు కంపెనీలకు రెండు ఫ్లోర్లు కేటాయించేందుకు ఒప్పందం జరిగింది. ఒక్కో ఫ్లోర్‌లో షిప్టునకు 360 మందికి ఉపాధి

... మిగతా 14వ పేజీలో

మహా గణపతి



శీలానగర్‌లో 96 అడుగుల భారీ వినాయక విగ్రహం

- రాష్ట్రంలోనే పెద్దది
- మట్టితో తయారీ

3


మర్రిపాలెంలో హత్య



- మద్యం మత్తులో యువకుల కొట్లాట
- అడ్డుకోబోయిన కారుడ్రైవర్‌ను కత్తులతో పొడిచిన దుండగులు

10

పర్యాటక ప్రాజెక్టుల్లో వేగం



- రుషికొండ, ఆర్కే బీచ్‌ల వద్ద సేఫ్ స్విమ్మింగ్ జోన్లు
- భీమిలి వద్ద పాసింజర్ జెట్టీ నిర్మాణానికి రూ.49 కోట్లు మంజూరు
- కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

7

నమ్మకానికి మించిన పెట్టుబడి లేదు. ఆత్మవిశ్వాసానికి మించిన చోదక శక్తి లేదు. ఈ రెండు పుష్కలంగా ఉన్న ఆమె కెరీర్‌ను ఛాలెంజింగ్‌గానే తీసుకున్నారు. బంగారం లాంటి ఉద్యోగంతో హాయిగా గడిచిపోతుంటే దాన్ని వదిలి గురుతర బాధ్యతను భుజానికి ఎత్తుకున్నారు. విశాఖలో అడుగిడిన ఓ బహుళజాతి కంపెనీ బాధ్యతలు చేపట్టి ఆటుపోట్లు ఎదుర్కొనేందుకు సిద్ధమయ్యారు. తొలిరోజుల్లో అన్నీ సవాళ్లే. అడుగు ముందుకు వేయాలన్నా ఏవో అడ్డంకులు చుట్టుముడుతుంటే అగాధంలోకి కూరుకుపోతున్నామన్న భావన. ఆ పరిస్థితుల్లోనూ గట్టి ఆశయమే ఆమెను ముందుకు నడిపించింది. 'అవకాశాలున్నాయి, అందిపుచ్చుకోవడమే చేయాల్సిన పని' అన్న లక్ష్యంతో అడుగు ముందుకు వేసిన ఆమె విజయాన్ని సునాయాసంగా దక్కించుకున్నారు. పాత్రా ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీ ముక్కవల్లి ఘనత ఇది. 'ఆశావహ దృక్పథం, ఆత్మవిశ్వాసాన్ని కోల్పోక పోవడం, భవిష్యత్తుపై ఉన్న నమ్మకమే మా విజయానికి కారణం' అంటున్న లక్ష్మి జీవితంలోని కొన్ని సంఘటనల సమాహారమే ఈ వారం 'జర్నీ'.



ఆమె పాత్రా సమున్నతం

ఐటీ కంపెనీలో 'లక్ష్మీ' రాజ్యం

- నలుగురితో ప్రారంభం.. నేడు రెండువేల మందికి ఉపాధి
- తొలిరోజుల్లో ఆటు పోట్లు షరామామూలే
- నమ్మకం, ఆత్మవిశ్వాసంతో అడుగు ముందుకు
- మూడేళ్లలో ఒడిదుడుకులకు సెలవుచెప్పి అభివృద్ధి పథం
- కలిసివచ్చిన అమెరికాలో పనిచేసిన అనుభవం

పాత్రా ఇండియా ఎమ్‌డీ లక్ష్మీ ముక్కవల్లి ఘనత ఇది

మాది అమెరికన్ మల్టీనేషనల్ కంపెనీ ● నా సూచనతోనే వారు విశాఖలో ప్రారంభించారు

సలహా ఫలించిందని ఇప్పుడు గర్వంగా ఉంది ● విశాఖ ఐటీకి బంగారు భవిష్యత్తు ● సంస్థలో సగం మంది మహిళలుంటే అభ్యున్నతి

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

అమెరికాలో ఉద్యోగం చేసుకుంటున్న ఆమెకు పరిచయస్తులు ఇండియాలో ఐటీ కంపెనీ ఏర్పాటు యోచనలో ఉన్నారని తెలిసింది. హైదరాబాద్ కంటే విశాఖ లో ఏర్పాటు మంచిదని సూచించింది. ఆమెపై ఉన్న విశ్వాసంతో కంపెనీ ప్రతినిధులు నేరుగా విశాఖలో అడుగుపెట్టారు. పరిశీలన తర్వాత ఇక్కడే కంపెనీ ఏర్పాటుకు ఫిక్స్ అయిపోయారు. అక్కడితో ఆగకుండా తమకు ఓ మంచి సలహా ఇచ్చిన ఆమెకే ఇక్కడి నిర్వహణ బాధ్యతలు అప్పగించారు. నలుగురితో సంస్థ ప్రారంభమైంది. తొలిరోజుల్లో ఎదురైనా అనుభవాలతో 'తప్పు చేశామా' అని అనుకున్న సందర్భాలు ఉన్నాయి. మూడేళ్లు తిరిగేసరికి సమస్యలు పటాపంచలయ్యాయి. ఆర్డర్లు ఉక్కిరిబిక్కిరి చేయడంతో ఇక తిరిగి చూడాల్సిన పనిలేకుండా పోయింది. విశాఖలోని పాత్రా ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ ఘనత ఇది.

డాక్టర్ కాబోయి...

పుట్టింది విజయవాడలో అయినా పెరిగింది, చదువుకుంది వైజాగ్‌లోనే. నాన్న ఎన్.వి.మూర్తి ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల (స్థాపితం 1955) తొలి బ్యాచ్ సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థి. అమ్మ నిర్మల గృహిణి. అమ్మానాన్నలకు మేము నలుగురం. అందరిలో నేనే పెద్ద. ఒకటి నుంచి ఇంటర్ వరకు సెయింట్ జోసఫ్ పాఠశాలలో చదివాను. ఇంటర్ మొదటి సంవత్సరం ఫిజిక్స్‌లో శతశాతం మార్కులు రావడంతో ఫిజిక్స్ లెక్చరర్ చలపతిరావు మా ఇంటికి వచ్చి నన్ను మెడిసిన్‌లో చేర్చాలని అమ్మానాన్నకు సూచించారు. అప్పటివరకు వైద్యవిద్య ఆలోచన లేని నేను మాస్టారి సూచన, అమ్మానాన్నల అభిలాషను దృష్టిలో పెట్టుకుని ఎంట్రన్స్ పరీక్ష కోసం కష్టపడి చదివాను. రెండు మార్కులు తక్కువ రావడంతో సీటు చేజారింది.

సీఏ పూర్తిచేయలేదన్న అసంతృప్తి ఉంది

మెడిసిన్‌లో సీటు రాకపోవడంతో బుల్లయ్య కళాశాలలో బీకాంలో చేరాను. బీఎస్సీలో సీటు వస్తుందని తెలిసినా తోటి అమ్మాయిలంతా బీకాంలో చేరుతున్నారని తెలిసి ఈ నిర్ణయం తీసుకున్నాను. డిగ్రీ తరువాత సీఏలో చేరా. సీఏలో ఇంటర్ కోర్సు పూర్తిచేసి ఫైనల్ ఇయర్ పరీక్షలు రాసే సమయంలో పెళ్లి కావడంతో అమెరికా వెళ్లిపోయాను. అమెరికాలో ఎనిమిదేళ్లు ఉన్నాక ఇండియాకు తిరిగి వచ్చిన తరువాత ఫైనల్ ఇయర్ పరీక్షలు రాయాలని ప్రయత్నించా. అప్పటికే సిలబస్ మారిపోవడం, ఫైనల్ ఇయర్ మొత్తం చదవాలనే నిబంధనతో కోర్సు పూర్తిచేయలేకపోయాను. దూర విద్యద్వారా ఏయూ నుంచి ఎంబీఏ చేసినా సీఐ పూర్తిచేయలేదన్న అసంతృప్తి ఇప్పటికీ ఉంది.

అకౌంటెంట్‌గా ఉద్యోగ జీవితం

అకౌంటెన్సీ కోర్సు చేయడం వల్ల అమెరికాలో సాఫ్ట్‌లైన్ అనే కంపెనీలో అకౌంటెంట్‌గా ఉద్యోగంలో చేరా. రెండున్నరేళ్లు పనిచేసిన తరువాత బ్యాంకులకు బిల్లు పేమెంట్ వ్యవస్థను తయారుచేసే సైబర్ బిల్ అనే కంపెనీలో ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్ విభాగంలో దాదాపు నాలుగున్నరేళ్లు పనిచేశాను. అక్కడ ఎనిమిదేళ్లు పనిచేశాక ఇండియాకు వచ్చేశాను. బెంగళూరులోని ఓ కంపెనీలో మరో రెండేళ్లు మేనేజర్‌గా సేవలందించాను. అమెరికాలో పన్నుల చెల్లింపునకు సంబంధించి సేవలందించే సంస్థ ఇది.

విశాఖలో పాత్రా కంపెనీకి సూచన

బెంగళూరులో పనిచేస్తున్న సమయంలో అమెరికాకు చెందినజాన్‌సింప్సన్, మరొకాయన కలిసి హైదరాబాద్‌లో బీపీఎస్ కంపెనీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అమెరికాలో నేను పని చేసే సైబర్ బిల్ కంపెనీకి సింప్సన్ సీఈవోగా వుండే వారు. ఆ పరిచయంతో బెంగళూరులో వున్న నన్ను సంప్రదించారు. అప్పటికే హైదరాబాద్‌లో ఐటీ రంగం బాగా విస్తరించడంతో అక్కడ కంటే వైజాగ్ బాగుంటుందని సూచించాను. నా సూచన మేరకు విశాఖలో పర్యటించిన వారికి నగరం నచ్చింది. అంతే విశాఖలో 'పాత్రా కార్పొరేషన్' ఏర్పాటుచేశారు. అమెరికాలో పనిచేసిన అనుభవం ఉండడంతో నన్ను కంపెనీలోకి తీసుకున్నారు. నాతో పాటు మరో అమెరికన్ వుండేవారు. ఇండియాలో కార్యకలాపాలు పర్యవేక్షణకు అమెరికాలో పనిచేసిన వ్యక్తి వున్నారని చెప్పడంతో ఆ దేశానికి చెందిన పలు కంపెనీలు ఆర్డర్లు ఇవ్వడానికి సుముఖత వ్యక్తంచేశాయి.

బీమా సంస్థలే పెద్ద క్లయింట్లు

అమెరికాలో బీమా వ్యాపారం విస్తృతంగా జరుగుతుంది. అక్కడి బీమా కంపెనీల్లో అతి పెద్దదైన 'హెఫ్రానన్' మా పాత్రా కార్పొరేషన్‌లో వాటాదారు. ఇతర బీమా కంపెనీలకు చెందిన లావాదేవీలను ప్రాసెస్ చేస్తుంటాం. పాత్రా ఇండియా కంపెనీ నూటికి నూరు శాతం ఎగుమతి సంబంధింత సంస్థ. ఏటా పలువురు ఖాతాదారులు మా కంపెనీని సందర్శిస్తుంటారు. ఈ ఏడాది జనవరిలో పాత్రా ఇండియా పదో వార్షికోత్సవం నిర్వహించాం.

ఐటీ రంగంలో వలసలు సాధారణం



ఐటీ, ఐటీ ఆధారిత రంగంలో వలసలు సర్వ సాధారణం. ఉద్యోగంలోకి తీసుకున్న తరువాత మూడు నెలల శిక్షణ, తదుపరి మూడు నెలలు పనిలో మెలకువలు నేర్చుకుంటే తప్ప వృత్తిలో పట్టురాదు. అటువంటిది పనినేర్చుకున్న ఆరు నెలల్లోనే జంప్ అవుతారు. కంపెనీలో పనిచేసే వారి సగటు వయసు 23 నుంచి 30 సంవత్సరాలు. జీవితంలో స్థిరపడిన తరువాతగాని కుదురుగా ఓ చోట ఉండరు. టైర్-1 సిటీల్లో ఉండే ఇబ్బంది టైర్-2 సిటీల్లో ఉండదు. అందుకే విశాఖలో మాకు కొంతమేర వెసులుబాటు కలుగుతుంది. బెంగళూరులో ఆరేళ్ల క్రితం కార్యకలాపాలు ప్రారంభించినా 150 మంది పనిచేయడానికి ఇదే కారణం. అదే రాయపూర్‌లో రెండేళ్ల క్రితం సంస్థ ఏర్పాటు చేసినా 360 మంది ఉద్యోగులు నిలబడ్డారు. పెద్ద నగరాలతో పోల్చితే విశాఖ వంటి చోట్ల ఖర్చులు తక్కువే.

ఈ స్థాయి అభివృద్ధి ఊహించలేదు

నలుగురు ఉద్యోగులతో ప్రారంభించిన కంపెనీ ఈ స్థాయి అభివృద్ధి సాధిస్తుందని ఊహించలేదు. ఇప్పటికే 2 వేల మంది పనిచేస్తుండగా మరో వెయ్యి మందిని నియమించే ప్రయత్నంలో ఉన్నాం. గట్టి ఆశయంతో పనిచేయడం వల్లే ఈ స్థాయి అభివృద్ధి సాధించగలిగాం. కంపెనీ ప్రారంభించి మూడేళ్ల నాటికి ఒక నమ్మకం వచ్చింది. సంస్థ ప్రారంభించినప్పుడు అనేక ఇబ్బందులు పడ్డాం. అయినా నిలదొక్కుకోగలిగాం.



ఆసియా అవుట్‌స్టాండింగ్ అవార్డు అందుకుంటూ..

నలుగురితో ప్రారంభం

పాత్రా కార్పొరేషన్‌లో కార్యకలాపాల కోసం తొలుత నలుగురు ఉద్యోగులను తీసుకున్నాం. సిరిపురంలో కార్యాలయం తెరిచాం. కంపెనీ ఏర్పాటు చేసింది అమెరికన్లు. అక్కడ పనిచేసే అనుభవం ఉన్న నేను ఇక్కడి శాఖలో పనిచేస్తుండడంతో క్రమేపీ అభివృద్ధి సాధించింది. క్లయింట్లు పెరగడంతో పాత్రా కార్పొరేషన్‌కు అనుబంధంగా 2007లో పాత్రా ఇండియా ప్రారంభించాం. కంపెనీ విస్తరించడంతో కార్యాలయం దొండపర్తికి మార్చాం. పాత్రా ఇండియాలో 40 మందిని ఉద్యోగాల్లోకి తీసుకున్నాం. అక్కడ నుంచి రోజు రోజుకు వ్యాపారం పుంజుకోవడంతో కార్యాలయం మరింత విస్తరించడమేకాక దాన్ని జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న మురళీనగర్‌కు మార్పుచేశాం. ప్రస్తుతం మూడు షిఫ్ట్‌లలో 1600 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. విశాఖతోపాటు 2011లో బెంగళూరు, 2015లో రాయపూర్‌లో శాఖలు ఏర్పాటుచేశాం. బెంగళూరులో 150, రాయపూర్‌లో 360 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు.

2018 నాటికి మరో వెయ్యి మంది...

మురళీనగర్‌లో కార్యాలయం అదనంగా మరో కార్యాలయం ఏర్పాటుకు ప్రతిపాదించాం. ఈలోగా టెక్ మహేంద్రలో దాదాపు 33 వేల చదరపు అడుగుల విస్తీర్ణంతో రెండు ఫ్లోర్‌లు మాకు కేటాయించారు. మూడు రోజుల క్రితం రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఇందుకు సంబంధించిన ఒప్పందం జరిగింది. కొత్త కార్యాలయంలో సిబ్బందికి శిక్షణ ఇతర కార్యకలాపాలు త్వరలో చేపడతాం. వచ్చే ఏడాదికల్లా మరో వెయ్యిమంది సిబ్బందిని తీసుకోవాలని ప్రతిపాదించాం.

విశాఖకు ఉజ్వల భవిష్యత్తు

ఐటీ పరంగా విశాఖకు ఉజ్వల భవిష్యత్తు ఉంది. చాలా కాలం క్రితమే ఇక్కడ ఐటీ కంపెనీలు ప్రారంభమైనా అనుకున్నంతగా విస్తరించలేదు. రాష్ట్ర విభజన తర్వాత మంచి భవిష్యత్తు కనిపిస్తోంది. హైదరాబాద్, బెంగళూరులో పనిచేసే అనేక మంది సీనియర్లు సొంతూరు విశాఖకు వస్తున్నారు. విశాఖ ఐటీ రంగానికి ఇదో శుభపరిణామం. విశాఖలో హెచ్ఎస్‌బీసీ తరువాత పాత్రా ఇండియా బీపీఎం పెద్ద కంపెనీ.

కంపెనీల్లో సగం మంది మహిళలు ఉండాలి



పనిచేసే కంపెనీలు/సంస్థలలో సగం మంది మహిళలు వుండాలి. మా కంపెనీలో స్త్రీ, పురుషులు 40:60 వున్నారు. కంపెనీ బాగా పనిచేయాలంటే స్త్రీ, పురుషులు సమానంగా వుండాలి. మహిళలు తక్కువగా వుంటే అభద్రతా భావం వుంటుంది. సగం వరకు వుంటే పురుషులతో పోటీపడి పనిచేస్తారు. మా కంపెనీల్లో మహిళలు సంఖ్య పెంచే ఆలోచన వుంది. ప్రస్తుతం మహిళలకు ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పిస్తోంది. ఆరు నెలల ప్రసూతి సెలవు మంజూరు చేయడంతో ఉద్యోగాలు వదిలేసిన అనేకమంది మహిళలు తిరిగి విధుల్లో చేరుతున్నారు. మహిళలల్ని ప్రోత్సహించేందుకు తాము ముందుంటాం. మహిళలు ప్రతి రంగంలో సమానంగా పోటీ పడాలనే కోరుకునే వ్యక్తిని నేను. సీఐఐకి అనుబంధంగా ఇండియా వుమెన్ నెట్‌వర్క్‌కు వైస్‌చైర్మన్‌గా వుంటున్నా.

పాఠశాలలోనే క్రమశిక్షణ

ఒక వ్యక్తి అభివృద్ధికి క్రమశిక్షణ ఎంతో దోహదపడుతుంది. నా విషయంలో కూడా క్రమశిక్షణ ఉపయోగపడింది. సెయింట్ జోసఫ్ కళాశాలలో నా క్రమశిక్షణకు పునాది పడింది. నా కుమార్తె దీపికాకృష్ణ కర్ణాటకలోని మణిపాల్ మెడికల్ కళాశాలలో చదువుతోంది. వీలు చిక్కినప్పుడల్లా ఆమెకు క్రమశిక్షణ ప్రాధాన్యాన్ని వివరిస్తుంటాను.



వేదికపై నాయకుల సంఘీభావం



సభకు హాజరైన ప్రతినిధులు, ప్రజలు

ప్రభుత్వరంగాన్ని కాపాడుకుందాం

విశాఖపట్నం, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటీకరణ వల్ల ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగుల జీవితాలు అగమ్యగోచరంగా మారిపోతాయని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు అన్నారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద 'సేవ్ పబ్లిక్ సెక్టార్- సేవ్ విశాఖ' పేరుతో శనివారం ఏర్పాటు చేసిన సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశాఖలోని ప్రభుత్వరంగ సంస్థల్లో సుమారు 1.10 లక్షల మంది శాశ్వత ఉద్యోగులు, 60 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులు, మరో 60 వేల మంది పెన్షనర్లు వున్నారన్నారు. వీరిపై నగరంలోని అనేక లక్షల మంది ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. విశాఖలోని జింక్ పరిశ్రమను గతంలో బీజేపీ ప్రభుత్వం వేదాంతకు అప్పగించిందని, దానికి సంబంధించిన 365 ఎకరాల భూములను రియల్ ఎస్టేట్ రంగానికి విక్రయించేందుకు ఆ సంస్థ ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. ప్రైవేటు పోర్టులకు లబ్ధి చేకూర్చడం

> ప్రైవేటీకరణతో ఉద్యోగుల జీవితాలు నాశనం
>
> 'సేవ్ పబ్లిక్ సెక్టార్- సేవ్ విశాఖ' సభలో సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు

కోసం విశాఖ పోర్టులోని బెర్తులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించారని, విమానయాన రంగంలో ప్రభుత్వ రంగ విమానాలు లేకుండా చేసేందుకు అప్పుల పేరుతో ప్రైవేటు సంస్థలకు విమానాలను, విమానాశ్రాయాల నిర్వహణను అప్పగించేస్తున్నారని దుయ్యబట్టారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సీహెచ్ నరసింగరావు మాట్లాడుతూ దేశభక్తుల్లా ప్రభుత్వరంగాన్ని కాపాడుకునేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. స్టీల్‌ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం కేవలం రూ.ఐదు వేల కోట్లు పెట్టుబడిగా పెడితే ఇప్పటివరకూ రూ.36 వేల కోట్లను వివిధ పన్నుల రూపంలో స్టీల్‌ప్లాంట్ తిరిగి కేంద్రానికి చెల్లించిందన్నారు. లక్షల కోట్ల విలువైన ఆస్తులను కలిగి వున్న ప్రభుత్వరంగ సంస్థల్లోని కార్మికులు సరిగా పనిచేయడంలేదంటూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు తమకు అనుకూలమైన మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నాయని అన్నారు. దేశ జీడీపీలో గాజువాక, పెదగంట్యాడ ప్రాంతాలకు చెందిన ప్రజలే ముందువరుసలో వున్నారన్నారు. అందుకు కారణం ఆ ప్రాంతంలో పెద్దఎత్తున పరిశ్రమలు వుండడమేనన్నారు. అంతకు ముందు రైల్వేస్టేషన్ నుంచి గాంధీ విగ్రహం వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వాల విధానాల కారణంగా సామాన్యులు ఎలా బలైపోతున్నారు, ఎంత భారాన్ని మోస్తున్నారనేదానిపై విచిత్ర వేషాలతో కళారూపకం ప్రదర్శించారు. ఈ సమావేశంలో సీపీఎం నగర కార్యదర్శి గంగారావు, పద్మనాభరాజు, కుమార్, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

96 అడుగుల గణేశుడికి గంటా తొలి పూజ



వినాయకుడికి తొలి పూజ చేస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

అక్కిరెడ్డిపాలెం: షీలానగర్ వద్ద మహాగణపతి ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన 96 అడుగుల భారీ వినాయక విగ్రహానికి మంత్రి గంటా శ్రీనివాసరావు శుక్రవారం తొలి పూజ చేసి ఉత్సవాలను ప్రారంభించారు. విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఉత్సవ కమిటీ చైర్మన్ బచ్చల త్రిమూర్తులు తదితరులను మంత్రి గంటా అభినందించారు. మంత్రిని నిర్వాహక కమిటీ సభ్యులు సత్కరించారు. ఈ భారీ వినాయక విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, టీడీపీ నేతలు కరణంరెడ్డి నరసింగరావు, రాధాకృష్ణమూర్తి, సర్వసిద్ధి అనంతలక్ష్మి, గవర రోహిణి తదితరులు దర్శించుకున్నారు.

కాగా.. శుక్రవారం మధ్యాహ్నం పారిశ్రామిక ప్రాంతంలో భారీగా వర్షం పడడంతో ప్రాంగణం చిత్తడిగా మారింది. భక్తులు ఇబ్బందులు పడ్డారు.

20 నుంచి దసరా సెలవులు

భీమునిపట్నం-రూరల్: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెప్టెంబర్ 20 నుంచి అక్టోబర్ 4 వరకు దసరా సెలవులు ప్రకటిస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే.. దసరా సెలవుల అనంతరం సమ్మిటివ్(ఎస్ఏ) పరీక్షలు నిర్వహించాలని ఈ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. సెప్టెంబర్ 19లోగా ఎఫ్ఏ 2 పరీక్షలు, నవంబర్ 20లోగా ఎఫ్ఏ 3 పరీక్షలు, జనవరి 31 లోపు ఎఫ్ఏ 4 పరీక్షలు నిర్వహించాలని అధికారులు పేర్కొన్నారు. సమ్మిటివ్ రెండో విడత పరీక్షలు మార్చి 7 నుంచి 14 మధ్య నిర్వహించనున్నారు. ఇక.. జూన్ 1న పాఠశాలలు పునఃప్రారంభమవుతాయని ఆ ప్రకటనలో పేర్కొంది.

డాక్టర్ సయ్యద్‌నా ముఫద్దల్ సైఫుద్దీన్‌కు ఘనస్వాగతం

బోహ్రా మతస్థుల కల సాకారం

ఎండాడ: దావూదీ బోహ్రా మతస్థుల ఆరాధ్య దైవం, ఆధ్యాత్మిక గురువు డాక్టర్ సయ్యద్‌నా ముఫద్దల్ సైఫుద్దీన్‌కు ఎండాడ ముబారక్‌కాలనీలో శనివారం బోహ్రా కమ్యూనిటీ వాసులు ఘనస్వాగతం పలికారు. కొలంబో నుంచి విశాఖ విచ్చేయడంతో బోహ్రా మతస్థుల దశాబ్దాల కల సాకారమయ్యింది. దక్షిణాది రాష్ట్రాల్లో తొలిసారిగా విశాఖలోని ముబారక్ కాలనీకి విచ్చేయడంతో కాలనీ వాసుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. మహిళలు ఆనందానికి గురై భావోద్వేగంతో కళ్ల నీళ్లు పెట్టుకుని స్వాగతం పలికారు. రెండు చేతులు జోడించి రెప్పవాల్చకుండా చూశారు. నాలుగు రోజుల పర్యటనలో భాగంగా సయ్యద్‌నా ముఫద్దల్ సైఫుద్దీన్ పలు ఆధ్యాత్మిక వేడుకల్లో పాల్గొంటారు. అనుచరులతో, శిష్య బృందంతో కలిసి పలు అంశాలపై చర్చిస్తారు. గుజరాత్, ముంబై, హైదరాబాద్ వంటి ప్రాంతాల నుంచి ఆయనను కలవడానికి భారీ సంఖ్యలో విచ్చేశారు. కాగా.. సఫీ స్కౌట్స్ బోహ్రా కమ్యూనిటీ వాసుల బ్యాండ్ నుంచి సైఫుద్దీన్ గౌరవ వందనం స్వీకరించారు.





సైఫుద్దీన్‌కు స్వాగతం పలుకుతున్న సైఫీ స్కౌట్స్, అభివాదం చేస్తున్న సైఫుద్దీన్

ఏయూ స్పెషల్ డ్రైవ్ పరీక్షలు వాయిదా

ఎంవీపీ కాలనీ: ఏయూ ఈనెల 28 నుంచి నిర్వహించాల్సిన పీజీ స్పెషల్ డ్రైవ్ పరీక్షలు, సెప్టెంబరు 6 నుంచి నిర్వహించాల్సిన డిగ్రీ స్పెషల్ డ్రైవ్ పరీక్షలు వాయిదా వేసినట్టు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేన్స్ ఎస్.హనుమంతరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలు ఎప్పుడు నిర్వహించేది త్వరలో ఏయూ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామన్నారు.

హరశ్రీరాములుకు అభినందన



హరశ్రీరాములను అభినందిస్తున్న ఏయూ వీసీ

ఎంవీపీ కాలనీ: ఐఐఐటీ శ్రీకాకుళం సంచాలకునిగా నియమితులైన ఆచార్య హరశ్రీరాములును ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.నాగేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వరరావు శనివారం అభినందించారు. ఐఐఐటీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని సూచించారు.

ఏయూలో పూర్వ విద్యార్థుల సమావేశం



సమావేశంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): ఏయూ జువాలజీ 1985-87 బ్యాచ్ విద్యార్థులు శనివారం వర్సిటీలో సమావేశమయ్యారు. విశాఖ, గుంటూరు, కర్నూలు, హైదరాబాద్, విజయవాడ, నెల్లూరుతోపాటు అమెరికా నుంచి పలువురు పూర్వ విద్యార్థులు విచ్చేశారు. సమావేశం అనంతరం విభాగాన్ని సందర్శించారు. విభాగంలో ఒక గదికి ఏసీ సమకూర్చేందుకు అయ్యే ఖర్చును భరించాలని పూర్వ విద్యార్థులు నిర్ణయించారు. ఈ సమావేశానికి హాజరైనవారిలో మునిసిపల్ పరిపాలన విభాగం ఉన్నతాధికారి ఆశాజ్యోతి, కేంద్ర హెల్త్ మిషన్ డైరెక్టర్ వాసుదేవరావు, గన్నవరం ఆర్టీసీ డీఎం జె.వెంకటేశ్వరరావు, బ్యాంకు ఉన్నతాధికారులు రాజబాబు, డి.శ్రీనివాసరావు, ఏవీఎన్ కళాశాల జువాలజీ విభాగాధిపతి పుష్పరాజ్ తదితరులున్నారు.

మదర్ థెరిస్సా సేవలు ప్రపంచానికే ఆదర్శం

•జయంతి వేడుకల్లో ఎమ్మెల్సీ ఎంవీవీఎస్ మూర్తి



నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ ఎంవీవీఎస్‌మూర్తి

సాగర్‌నగర్: మదర్ థెరిస్సా సేవలు ప్రపంచానికే ఆదర్శమని ఎమ్మెల్సీ డాక్టర్ ఎంవీవీఎస్ మూర్తి అన్నారు. థెరిస్సా జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ థెరిసాకు విశాఖతో ఉన్న అనుబంధం ప్రత్యేకమైనదని, ఆమె స్ఫూర్తితో ఎందరో సేవా మార్గాన్ని ఎంచుకున్నారని తెలిపారు.

గీతంలో ఘన నివాళి

సాగర్‌నగర్: గీతం దంత వైద్యకళాశాల, ఆస్పత్రి ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా 107వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆస్పత్రి ఆవరణలోని మదర్‌థెరిస్సా విగ్రహం వద్ద దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.గంగాధరప్రసాద్ పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. కార్యక్రమంలో దంత వైద్య కళాశాల సీనియర్ ప్రొఫెసర్లు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

భీమునిపట్నం: మదర్ థెరిస్సా జయంతిని భీమిలిలో శనివారం ఘనంగా నిర్వహించారు. బీచ్‌రోడ్డులోని జీసస్ పార్క్‌లో వున్న విగ్రహానికి టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి, మదర్‌థెరిస్సా అవార్డు గ్రహీత కె.ఎస్.ఎం.సుధాకర్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం భీమిలి ఏఎంజీ స్కూల్ నుంచి మదర్ వేషధారణలో వచ్చిన విద్యార్థినులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. మదర్ థెరిస్సాను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా, కేక్ కట్‌చేసి చిన్నారులకు తినిపించారు. కార్యక్రమంలో పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు డేవిడ్‌రాజ్, జి.యేసుదాసు, సురేంద్ర, కృపారావు, ప్రధానోపాధ్యాయుడు దత్తి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'ఇంటింటికీ తెలుగుదేశం' విజయవంతం చేయాలి

మాజీ మంత్రి అప్పల నరసింహ రాజు



మాట్లాడుతున్న మాజీ మంత్రి అప్పల నరసింహరాజు

భీమునిపట్నం: ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం విజయవంతానికి కార్యకర్తలు కృషిచేయాలని మాజీ మంత్రి ఆర్ఎస్‌డీపీ అప్పల నరసింహరాజు పిలుపునిచ్చారు. గంటా శ్రీనివాసరావు క్యాంపు ఆఫీసులో శనివారం రాత్రి జరిగిన నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకుంటున్న సమర్థ నిర్ణయాలు, అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. సమావేశంలో మునిసిపల్ మాజీ చైర్మన్ డి.ఎస్.డి. శైలేందర్‌రెడ్డి, కొప్పల ప్రభావతి, గాడు చిన్నికుమారిలక్ష్మి, మాజీ ఎంపీపీ గాడు వెంకటప్పడు, భీమిలి, పద్మనాభం జడ్పీటీసీ సభ్యులు ఎస్.అప్పారావు, కెదామోదరరావు, టీడీపీ జిల్లా నాయకుడు బంటుపల్లి మణిశంకరనాయుడు, తగరపువలస, పద్మనాభం పార్టీ అధ్యక్షులు కొప్పల రమేష్, కాళ్ల నగేష్‌కుమార్, మాజీ కౌన్సిలర్ గొలగాని నరేంద్రకుమార్, టీడీపీ నాయకులు అల్లిపిల్లి కోదండరావు, జి.పోలిరాజు, పార్టీ మహిళా నాయకురాలు జహనారా పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత: ఏయూ రిజిస్ట్రార్ వెలగపూడి



ఏయూ రిజిస్ట్రార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

కొమ్మాది: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని ఏయూ రిజిస్ట్రార్ వెలగపూడి ఉమామహేశ్వరరావు అన్నారు. సాంకేతిక ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వచ్ఛభారత్ ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు.అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి ఎస్‌వీహెచ్ రాజేంద్ర, ప్రిన్సిపాల్ మురళీ, కళాశాల డైరెక్టర్ కేఎస్‌పీరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హాస్టల్ మరమ్మతులకు చర్యలు

పద్మనాభం: పద్మనాభంలోని వెనకబడిన వసతి గృహం భవనం మరమ్మతులకు చర్యలు తీసుకుంటామని జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమాధికారి ఎ.ఎస్.ప్రకాష్ తెలిపారు. అధికారుల పల్లె నిద్రలో భాగంగా పద్మనాభంలోని వసతి గృహాన్ని శనివారం ఆయన సందర్శించి, విద్యార్థుల హాజరును పరిశీలించారు.

వైసీపీ వార్డు నేతల నూతన కార్యవర్గం

కొమ్మాది : జీవీఎంసీ నాలుగో వార్డు కార్యవర్గాన్ని పార్టీ వార్డు అధ్యక్షుడు గాదె రోసిరెడ్డి ప్రకటించారు. వార్డు మహిళా అధ్యక్షురాలిగా ధర్మాల సుజాత, యువజన విభాగం అధ్యక్షుడిగా రాయన సాయికుమార్, యువత ప్రధాన కార్యదర్శిగా కె.సత్యనారాయణ, బీసీ సెల్ అధ్యక్షుడిగా బొట్టా అప్పలరాజు, విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా భరణి తదితరులను ఎన్నుకున్నట్టు ఆయన తెలిపారు.

మదర్ థెరిస్సా జయంతి పోటీల విజేతలకు బహుమతులు

భీమునిపట్నం: మదర్‌థెరిస్సా బాటలో పయనిస్తూ, సమాజసేవలో అందరూ పాలుపంచుకోవాలని జీవీఎంసీ భీమిలి సెంట్రల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు సింహాచలం అన్నారు. మదర్‌థెరిసా జయంతిని పురస్కరించుకుని టీచర్స్ హెల్ప్ స్వచ్ఛంద సంస్థ పట్టణంలోని విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించింది. ఈ సందర్భంగా, శనివారం ఆ హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందించారు. వ్యాసరచన సీనియర్ల గ్రూపులో జి.పుష్ప, జూనియర్ల విభాగంలో టి.రమాదేవి, జి.భావన వరుసగా ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. వక్తృత్వంలో సీనియర్లలో జి.శ్రావణి, ఎస్.సాయికళ్యాణ్., జూనియర్లలో జి.భావన, ఎన్.ఓంకార్ వరుసగా ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. చిత్రలేఖనంలో సీనియర్లలో సాయి సంతోషికుమారి, పి.నవీన్, జూనియర్లలో మోహన్‌రెడ్డి, వాసంతి వరుసగా ప్రథమ, ద్వితీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో టీచర్స్ హెల్ప్ గౌరవాధ్యక్షుడు కె.ముత్యాలరావు, హెచ్.ఎం. సింహాచలం, ఆ సంస్థ అధ్యక్షుడు ఎం.రామకృష్ణ, సభ్యులు జి.పండరీనాథ్, ఉపాధ్యాయులు అల్లాడ శ్రీనివాసరావు, సుజాత కుమారి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలతో ప్రమాదాలకు చెక్

ఆనందపురం: రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలకు చెక్ పెట్టవచ్చునని మధురవాడ ట్రాఫిక్ సీఐ పి.వెంకటరమణ తెలిపారు. వేములవలసలో శనివారం నిర్వహించిన ఆటో డ్రైవర్ల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అజాగ్రత్త వల్లే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.మోటారు వెహికల్ అధికారి టి.దుర్గాప్రసాదరెడ్డి, ట్రాఫిక్ ఎస్.ఐ.సోమరాజు, ఆటోడ్రైవర్ల యూనియన్ నాయకుడు పతివాడ నరసింగరావు, ట్రాఫిక్ హెచ్.సి.తారకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కణమాం భూములపై సర్వే

ఆనందపురం: మండలంలోని కణమాం గ్రామంలో స్థానిక రెవెన్యూ సిబ్బంది కొండ పోరంబోకు(బంజర్లు)పై శనివారం ప్రాథమిక సర్వే నిర్వహించారు.ఇక్కడి సర్వే నంబరు 50లో 155 ఎకరాల 56 సెంట్ల ప్రభుత్వ బంజరు భూములు ఉన్నాయని గుర్తించారు. వీటిని ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది.ఈ మేరకు ఆయా భూముల్లో ఎంత మంది రైతులు అనుభవంలో ఉన్నారు?,ఎంత మంది డి.ఫాం పట్టాలు కలిగి ఉన్నారు? ఎంత మంది 4సీ రికార్డుల్లో నమోదై ఉన్నారన్న అంశాలను పరిశీలించారు.ఆ సర్వేలో ఆయా భూముల్లో 158 మంది రైతులు అనుభవంలో ఉన్నట్లు గుర్తించారు.అందులో 8 మంది డీఫాం పట్టా కలిగి ఉండగా, మిగిలినవారు 4సీలో నమోదై ఉన్నట్లు తహసీల్దార్ ఈశ్వరరావు తెలిపారు. అనంతరం నిర్వహించిన గ్రామ సభలో తహసీల్దార్ వాటి వివరాలు తెలిపారు.

ఇద్దరిని రక్షించిన కమ్యూనిటీ గార్డులు

సాగర్‌నగర్: రుషికొండ బీచ్‌లో శనివారం మధ్యాహ్నం స్నానాలకు దిగిన డాక్‌యార్డు ఉద్యోగులు మంగళసింగ్, రాహుల్‌సింగ్‌ను పెద్ద కెరటం లోపలకు లాక్కెళ్లిపోతుండగా కమ్యూనిటీ గార్డులు రక్షించారు. వారు ప్రమాదంలో ఉన్నట్టు గుర్తించిన రుషికొండ కమ్యూనిటీ గార్డులు కె.రాజు, కె.రమేష్ రక్షించారు.

మోటారుసైక్లిస్ట్‌కు తీవ్రగాయాలు

భీమునిపట్నం: భీమిలి నుంచి నగరానికి శుక్రవారం రాత్రి బైక్ మీద వెళ్తున్న ద్విచక్ర వాహనచోదకుడు కె.మెహనకృష్ణ తిమ్మాపురం జంక్షన్‌లో వాహనం అదుపు తప్పడంతో కిందకు పడిపోయాడు. ఈ ప్రమాదంలో అతడికి తీవ్ర గాయాలు కావడంతో నగరంలోని ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

గీతం విద్యార్థులకు వినూత్న శిక్షణ

కార్పొరేట్ తరహాలో ఔట్ బౌండ్ కార్యకమ్రం

సాగర్‌నగర్: గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఎంబీఏ అభ్యసిస్తున్న విద్యార్థులకు ఔట్‌బౌండ్ పేరిట కార్పొరేట్ కంపెనీల ద్వారా వినూత్న శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మేనేజ్‌మెంట్ వంటి వృత్తి విద్యాకోర్సులు అభ్యసించే విద్యార్థుల నిపుణతను పెంచడానికి, ఒత్తిడిలను తట్టుకోవడానికి, టీమ్ వర్క్‌గా విజయాలు సాధించడానికి అవసరమైన అంశాలను ఔట్ బౌండ్ కార్యక్రమం ద్వారా వారికి శిక్షణ అందిస్తున్నామని ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.శీలా తెలిపారు. ఈ కార్యక్రమం ఆదివారం వరకూ ఉంటుందని తెలిపారు.



బిహార్‌లో భారీ వర్షాలతో పలు రైళ్లు రద్దు

విశాఖపట్నం, ఆగస్టు 26: బిహార్‌లో భారీ వర్షాలు కురుస్తుండడంతో ఉత్తర సరిహద్దు రైల్వే జోన్‌లోని కతిహార్ డివిజన్‌లో రైల్వే ట్రాక్ పూర్తిగా దెబ్బతిన్నది. దీంతో తూర్పుకోస్తా రైల్వే పరిధి మీదుగా రాకపోకలు సాగించే పలు రైళ్లను రద్దు చేశారు.

రద్దయిన రైళ్లు

ఈనెల 27న త్రివేండ్రం-గౌహతి ఎక్స్‌ప్రెస్(12515); 28న గౌహతి-బెంగళూరు ఎక్స్‌ప్రెస్(12510), గౌహతి-సికింద్రాబాద్ ప్రత్యేక రైలు(07150), తాంబరం/చెన్నై ఎగ్మోర్-గౌహతి ఎక్స్‌ప్రెస్(15629); 29న కామాఖ్య-బెంగళూరు కంటోన్మెంట్ ఎక్స్‌ప్రెస్(12504), గౌహతి-బెంగళూరు ఎక్స్‌ప్రెస్(12510), త్రివేండ్రం-గౌహతి ఎక్స్‌ప్రెస్(12507); 30న గౌహతి-త్రివేండ్రం ఎక్స్‌ప్రెస్(12516), కామాఖ్య-యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(12552); 31న గౌహతి-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్(12514), కామాఖ్య-పూరి ఎక్స్‌ప్రెస్(15644), కన్యాకుమారి-డిబ్రూఘర్ ఎక్స్‌ప్రెస్(15905), తాంబరం-డిబ్రూఘర్ ఎక్స్‌ప్రెస్(15929); సెప్టెంబర్ మూడో తేదీన త్రివేండ్రం-గౌహతి ఎక్స్‌ప్రెస్(12515)లను రద్దు చేశారు. అయితే ఆయా ప్రాంతాలకు చేరే ప్రయాణికుల సౌకర్యార్థం ఈనెల 27న హౌరా-సికింద్రాబాద్ ((07183), త్రివేండ్రం-హౌరా(06515), హౌరా-బెంగళూరు (02502); 31న హౌరా-త్రివేండ్రం ఎక్స్‌ప్రెస్ (06516) ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్టు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

సినిమా గైడ్

తగరపువలస
తాతా: మాయా మహల్
చిట్టివలస
సప్తగిరి: ఫిదా
గణేష్: గౌతమ్ నంద
మధురవాడ
దుర్గ: జయ జానకీ నాయక

అణువు అణువునా...వెలసిన దేవా..

మండపాల్లో కొలువుతీరిన గణనాథులు

భక్తిశ్రద్ధలతో పూజలు



పద్మనాభంలో వేంకట గణనాథుడు



భీమిలి బొక్కిదొర మేడ జంక్షన్‌లో...



రుషికొండ స్వర్ణభారతినగర్‌లో బాహుబలి గణనాథుడు





వేములవలస మండపం వద్ద విద్యుద్దీపాలంకరణ, మండపంలో పూజలు చేస్తున్న దృశ్యం

భీమునిపట్నం: వినాయక చవితిని పురస్కరించుకుని పట్టణంలోని ఎగువపేట, బోయ వీధి, గొల్లవీధి, బొక్కిదొరమేడ, చిన్నబజారు, అప్పికొండ వీధి, కృష్ణాకాలనీ, బ్యాంకు కాలనీ, నేరేళ్ల వలసకాలనీ, మండలంలోని కాపులుప్పాడ, మంగమారిపేట, కె.నగరపాలెం, చేపలుప్పాడ, నిడిగట్టు, జేవీ అగ్రహారం తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పందిళ్లలో ప్రత్యేక పూజలు చేశారు.

తగరపువలస: సంగివలస ఊళ్లపేటలో నిర్వహించిన వినాయక ఉత్సవంలో కమిటీ గౌరవాధ్యక్షుడు అక్కరమాని మంగరాజు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఊళ్ల చిన్నారావు తదితరలు పూజలు చేశారు.గ్రంథాలయం వీధిలో నెలకొల్పిన గణపతి విగ్రహాన్ని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కొప్పల ప్రభావతి ప్రారంభించి పూజలు చేశారు.

సింహాచలం : మహావిశాఖ 72వ వార్డు పరిధిలోని విజినిగిరిపాలెం, పాతఅడివివరం, సింహాచలం కాపువీధి, కుమ్మరివీధి, రాజవీధి, ప్రియాగార్డెన్స్ సంక్షేమ సంఘం, తదితర ప్రాంతాల్లో శ్రీనివాసా యూత్, గణేష్ యువజన సేవాసంఘం, సింహాద్రి యూత్ ఫ్రెండ్స్, తదితర యువజన సంఘాల సారధ్యంలో వినాయక చవితి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమ య్యాయి. చవితి పందిళ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున విగ్రహాలను దర్శించుకుని పూజలు చేశారు. కాపువీధి చింతచెట్టు కూడలిలో రెడ్‌స్టార్ యువజన సంఘం ఆధ్వర్యంలో గణపతికి శుక్రవారం ఉదయం పూజలు చేసిన తర్వాత సాయంత్రం నిమజ్జనోత్సవం ఘనంగా నిర్వహించారు.

వేములవలసలో ఉత్సవాలు

ఆనందపురం: మండలంలోని వేములవలసలో భీమిలి మార్కెట్ కమిటీ అధ్యక్షుడు కోరాడ నాగభూషణరావు ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. భారీ మండపాన్ని ఏర్పాటు చేసి సుమారు 15 అడుగుల వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. వేములవలస జాతీయ రహదారిని అనుకుని ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణ విశేషంగా ఆకట్టుకుంటోంది. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, భీమిలి మార్కెట్ కమిటీ అధ్యక్షుడు కోరాడ నాగభూషణరావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎండాడ: జీవీఎంసీ ఆరో వార్డు ఎండాడ, రాజీవ్‌నగర్, ఎస్సీ, బీసీ కాలనీ, గొల్లల ఎండాడ, శాంతి నగర్, గణేష్‌నగర్ ప్రాంతాల్లోని పందిళ్లలో వినాయక చవితి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.

మధురవాడ : జీవీఎంసీ 5వ వార్డు మధురవాడ పరిసరాల్లో గణేష్ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మిధిలాపురి వుడాకాలనీలోని ఎమరాల్డ్ అపార్ట్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యలో ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. మధురవాడ కూడలి,వాంబేకాలనీ, పిల్లకోమటివానిపాలెం తదితర ప్రాంతాల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.

పద్మనాభం: మండలంలోని పలుగ్రామాలలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. మద్దిలో ఎంపీపీ కె.పద్మ, టీడీపీ మండల అధ్యక్షుడు కె.నగేష్‌కుమార్ దంపతులు వినాయకుడికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. పద్మనాభంలో అనంత యూత్ సభ్యులు వేంకటేశ్వరస్వామి అలంకరణ రూపంలో ఉన్న వినాయకుడిని మండపంలో నిలిపారు.

కొమ్మాది : కొమ్మాదిలో పలు చోట్ల గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పందిళ్లు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక్కడి హౌసింగ్ బోర్డు కాలనీలో ఏర్పాటు చేసిన పందిరిలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు ప్రత్యేక పూజలు చేశారు.



సింహాచలంలో శేషశయన గణపతి



మిథిలాపురి వుడా కాలనీలోని ఎమరాల్డ్ అపార్ట్‌మెంట్ వద్ద కొలువుతీరిన గణనాథుడు



మధురవాడ కొమ్మాది హౌసింగ్ బోర్డు కాలనీలో కొలువుతీరిన గణనాథుడు

గురుకుల పాఠశాలలో 'వనం-మనం'

సింహాచలం : మహాత్మా జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో శనివారం వనం-మనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డివిజినల్ ఫారెస్ట్ ఆఫీసర్ ఎల్ఎన్ చాంగ్‌టెరాన్ మాట్లాడుతూ చెట్లను నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం గురుకుల పాఠశాల ఆవరణలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కేబీబీ రావు పర్యవేక్షణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు జానకీరావ్, ఆంజనేయరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మైండ్ మ్యాప్ విధానంతో జ్ఞాపక శక్తి పెంపు

సింహాచలం: తరగతి గదిలో ఉపాధ్యాయలు బోధించిన పాఠాలను జ్ఞాపకం ఉంచుకోవడానికి మైండ్ మ్యాప్ విధానం దోహదపడుతుందని బాపట్ల బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీతాపతి తెలిపారు. సింహాచలం గురుకుల పాఠశాలలో శనివారం ఉదయం 'మైండ్ మ్యాపింగ్' అంశంపై విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు.

అప్పన్నకు ఘనంగా సహస్ర దీపాలంకరణ

సింహాచలం: వరాహలక్ష్మీనృసింహస్వామికి భక్తిశ్రద్ధలతో సహస్ర దీపాలంకరణ సేవ నిర్వహించారు. ఆలయంలో జరిగే ఆర్జిత సేవల్లో భాగంగా శనివారం సాయంత్రం సహస్ర దీపాలంకరణ సేవను జరిపారు.

సింహగిరికి టూరిస్ట్‌ల తాకిడి

వరాహలక్ష్మీనృసింహస్వామిని దర్శించుకునేందుకు ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన యాత్రికులు శనివారం అధిక సంఖ్యలో తరలివచ్చారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన భక్తులు టూరిస్ట్ బస్సుల్లో వచ్చి స్వామిని దర్శించుకున్నారు.

'జలధార పరిరక్షణకు చర్యలు తీసుకోండి'

సింహగిరిపై నిరంతరం ప్రవహించే సహజసిద్ధమైన జలధారల పరిరక్షణకు చర్యలు చేపట్టాలని మదరిండియా చారిటబుల్ ట్రస్ట్ 72వ వార్డు కోఆర్డినేటర్ విజినిగిరి బాలభానుమూర్తి కోరారు. ఈ మేరకు శనివారం ఆయన సింహాచల ఆలయ ఈవో కె.రామచంద్రమోహన్‌కు వినతిపత్రం అందజేశారు.



దీపారాధన చేస్తున్న భక్తులు

'కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోండి'

సింహాచలం : కేంద్రప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధి కోసం పలు పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా నిరుద్యోగ యువత స్వయం ఉపాధిని పొందాలని రాష్ట్ర పరిశ్రమల సమాఖ్య అధ్యక్షుడు, సూక్ష్మ,చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మన్ బి.వి.రామారావు అన్నారు.ఈ క్రమంలో నిరుద్యోగ యువతకు కేంద్ర ప్రభుత్వ పథకాలు, రుణ సదుపాయాలు, సబ్సిడీలు తదితర అనేక అంశాలపై సమగ్ర అవగాహన కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పలు నగరాల్లో ఇప్పటికే ప్రత్యేక సదస్సులు నిర్వహించామన్నారు. సెప్టెంబర్ నెలాఖరులో తిరుపతిలో ప్రత్యేక సదస్సు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.

నేడు దుర్గాంబ ఆలయ వార్షికోత్సవం

ఎండాడ : దుర్గానగర్‌లో గల దుర్గాంబ ఆలయ వార్షికోత్సవాన్ని ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు ఉప్పాలూరి గోపీ తెలిపారు. ఆలయంలో అమ్మవారికి వేకువ జాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు.



AGRI BUSINESS

NURSERY

★ ఇకోఫ్రెండ్స్ నర్సరీ : మలబారు వేప, ఆపిల్ బేర్, డ్రాగన్ ఫ్రూట్, మామిడి, కొబ్బరి అన్నిరకాల ఎవెన్యూ మొక్కలు లభించును. ల్యాండ్ స్కేపింగ్. సం||: 9848311236, 9246651236
AJV_394628

BOREWELLS

★ SREE RAM బోర్వెల్స్, 4½ మరియు 6½ బోర్లు అనుభవజ్ఞులైన డ్రిల్లర్తో హైప్రెజర్ ప్రూ, కంప్రెసరులతో వేయుట మా ప్రత్యేకత. ఫోన్ : 8106655999, 7287876666
AJV_394587

BUSINESS OFFER

LOANS

★ అతితక్కువ సమయంలో అన్ని రకముల హౌసింగ్, మార్టిగేజ్, కన్స్ట్రక్షన్ అన్ని బ్యాంకు లోన్లు ఇప్పించబడును. సం||: 9581503068, 9494131255
AJV_394577

☞ Wanted Town Wise Distributors in Andhra for FONICS LED LIGHTS with investment 25,000/- with good returns. Ph : 91334 93344
AJB_398659

★ శరవేగముగా అభివృద్ధిచెందుతున్న ప్రముఖ ఫుడ్ ఇండస్ట్రీ కొరకు పార్టనర్స్, ఎగ్జిక్యూటివ్స్, సేల్స్బాయ్స్, గర్ల్స్ కావలెను. సం||: 9705721102, 8523049296
AJV_394627

బంగారం కొనబడును

బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో కుదువపెట్టిన బంగారం విడిపించి కొనబడును (స్పాట్ పేమెంట్, నోచార్జెస్), Cont: 8790624566.
AJC_397076

INSURANCE

★ LIC పాలసీలు నేషనల్ & జనరల్ ఇన్సూరెన్స్, బైక్, కారు, బస్ etc., మరియు స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలు, డోర్స్టెప్ సర్వీస్ కలదు. సం||: 8977651622, 7989359332
AJV_394575


MOSQUITO SCREENS

★ Netlon / Fiber Mesh @ 17.90 Alluminium Frame, Rollupsliding Mesh with Saint Gobain / SS Mesh also available. Cont.: 9849112328
AJV_383989

CATERING

★ శ్రీ భారత్ కేటరింగ్, 60 ft. Road, Near జయభేరి మారుతి, నక్కవానిపాలెం, విశాఖ-13. వెజ్ & నాన్వెజ్ కేటరింగ్ తక్కువ ధరకు రుచిగా చేయబడును. సం||: 9246613452, 8885513452.
AJV_394560

MANNAA CATERING & COOKING



Our Speciality : Krishna District Indupalli Foods
Our Speciality : Veg & Non Veg is Cook & Catering As Your Like - with Star Hotel Experts
వంట మాస్టర్: P. బాపనయ్య, కృష్ణా జిల్లా, ఇందుపల్లి
D.No.6-132, సెక్టార్9, MVP కాలనీ, వైజాగ్. సెల్ : 9948903055, 9866404734, 8466044488

EDUCATION

ENGINEERING TUITIONS
(BE, B.Tech, Polytechnic, B.Sc, B.Com, MBA, AMIE)
SPOKEN ENGLISH / HINDI
Computers: C,C++, Java, AutoCad
OmegA
Dwarakanagar, VSP-16.
Ph: 9347046459

DIET-2016-18 Batch

Qua: ఇంటర్ 35% Any Category, Fee: 15000/- Per year, Kadapa, A.P. Cont. : 7673998888, 8008458245
AJC_397285

ELECTRONICS

TV REPAIRS

★ ఒక్క ఫోన్ కాల్తో మీ ఇంటివద్దనే Ex. ఇంజినీరుచే TV, LCD, LED, A/C, వాషింగ్ మిషన్స్, ఫ్రిజ్, స్పాట్ రిపేరు 3 Yrs. వారంటీ, *Old TV's, LED's, LCD's కొనబడును. S.S.V ఎలక్ట్రానిక్స్ ✆ 9394235623, 9291488856
AJV_394589

SECOND SALE

OLD AC BUYING

★ More Value any old A/C 4000/- to 5000/- below 5yrs A/C 6000/- to 12000/- any uncondition A/C 2500/- to 3000/- Towers A/C Package A/C buying only. Cont. 9550953369
AJV_403103

OLDAGE HOME

★ వృద్ధులకు మంచాన ఉన్నవారికి ఆహ్లాద కరమైన వాతావరణంలో డాక్టర్ల పర్యవేక్ష ణలో సేవలు లభించును. మరియు మీ ఇంటి వద్దకే సేవలు. 9640428395.
AJV_394604

★ మదర్ గోల్డెన్ ఓల్డేజ్ హోమ్ వృద్ధాప్యం, పక్షవాతం, దీర్ఘకాలిగా మంచాన ఉన్నవారికి మా ఆశ్రమంలో భోజన, వసతి, డాక్టరు, నర్సు, ఆయా 24 గం॥లు మీ ఇంటి వద్దకే మా ఆశ్రమ సేవలు లభించును. ✆ 9247245777, 9550831319
AJV_394574

HEALTH CARE

AIDS/HIV

HIV పేషెంట్లకు శుభవార్త!

హోమియో వైద్యంలో HIV పేషెంట్ల కొరకు కొత్త మందు వచ్చింది. ఈ మందు వలన ఇమ్యూనిటీ పవర్ పెరిగి CD4 కౌంట్ బాగా పెరిగి, వైరల్లోడ్ బాగా తగ్గి వ్యాధి నివారణ జరుగుతుంది.

పూర్తి వివరాలకు :
డా॥ చీగటి చంద్రశేఖరరావు, BHMS ప్రముఖ హోమియో వైద్యులు
సెల్: 98480 25564

AYURVEDIC

● డా॥ పద్మజారాణి (Ex. పతంజలి డా॥) డయాబెటిస్, థైరాయిడ్, SEX సమస్యలు మరియు అన్ని రకముల వ్యాధులకు ఖచ్చితమైన ఆయుర్వేదిక్ చికిత్స చేయబడును. House Visiting available. అక్కయ్యపాలెం. ఫోన్ : 9505617699.
AJV_394603

FOR SALE

★ 2 Doctor Chambers with Good Running Medical Store for Sale at Kancharapalem. Cont.: 7794999789
AJV_383987

CHANGE OF NAME

I, Srinivasa Nagendra Sudhakara Reddy Tadi (Old Name), Father: Tadi Satyanarayana Reddy (Old Name), Mother: Tadi Venkata Lakshmi (Old Name), Spouse: Tadi Sudha (Old Name), D.No. 50-1-86, ASR Nagar, Seethammadhara, Visakhapatnam-530013 (Old Address), shall henceforth be known and called as **SREENIVASA NAGENDRA SUDHAKARA REDDY TADY (NEW NAME), Father: TADY SATYANARAYANA REDDY (NEW NAME), Mother: TADY VENKATA LAKSHMI (NEW NAME), Spouse: TADY SUDHA RANI (NEW NAME)**, D.No. 50-1-66, ASR Nagar, Seethammadhara, Visakhapatnam-530013 (New Address)

MARRIAGE SERVICES

SWEET HOME

★ మీ అమ్మాయికి / అబ్బాయికి సంబంధం కావాలా? హిందు, క్రిస్టియన్, ముస్లిం సంబంధాలు చాలా కలవు. Engineers, Doctors, Govt., Pvt., 2nd Marriage. 0891-2739003, 9849072372., www.sweethomemarrage.com.
AJV_383135

PEST CONTROL

★ Hari Pest Control చెదలు, బొద్దింకలు, చీమలు, ఎలుకలు, బల్లులు, కందిరీగలు, అపార్ట్ మెంట్స్, హోటల్స్, రెస్టారెంట్స్కి, సర్వీసు ఇవ్వబడు ను. ✆ 9000253382, 9010001239
AJV_394566

SEPTIC TANK

★ పూజిత సెప్టిక్ క్లీన్ హైటెక్ మిషన్తో అతి తక్కువ ఖర్చుతో (ఒక్క లోడు 2000 రూ॥) ఇరుగు పొరుగు వారికి ఎటువంటి అసౌకర్యము లేకుండా క్లీన్ చేయబడును. ✆ 8978328679
AJV_394668

REAL ESTATE

FLATS FOR SALE

★ **Hyd Banjara Hills**, Road No.10, Taj Krishna Hotel Backside, Naveen Nagar, N/F Road Side Flat for Sale. 2000 sft. 3 BHK and Big Hall, Fully Furnished, Free Hold, Lift & Open Car Parking, 25 yrs. Old (Full Condition) Flat. Rate 75 Lakhs. Cont.: 9885180930
AJV_394612

★ **1 BHK MIG Flat** at APHB Colony, Pedagantyada, First Floor for Sale. Ready for Occupation. Cont.: 81437 62449.
AJV_394679

★ **3rd Floor** East Facing 2 Bed Room, 760 sft. Madhura Veedhi, Chinna Waltair, Cell: 9182381088, 8341701147
AJV_394586

★ **2 B/R 900 sft.** 1st Floor E/F, వుడ్ వర్క్, మార్బుల్ ఫ్లోరింగ్, కార్పార్కింగ్ @ 26 లక్షలు at డెయిరి హాస్పిటల్, షీలానగర్. సం||: 9160339808, 8332813056
AJV_403101

★ **2 & 3 BHK** All facings, under construction, Ready to Occupy flats available. Madhurawada, Kommadi, PM Palem, Sagarnagar. 80% Loan available. Cont: 9849741114, 9966584353.
AJV_394737

PLOTS FOR SALE

★ సబ్బవరం, కొత్తవలసకు దగ్గరలో కేవలం రూ.2.99/- లక్షలకే అన్ని సదుపాయాలతో గోల్డ్స్టార్ జంక్షన్ వద్ద వుడా అనుమతులతో ప్లాట్లు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంకు లోను. సం||: 7780217788
AJV_403152

★ తగరపువలస (NH Facing), ఆనందపురం, భోగాపురం, పద్మనాభం, కొత్తవలస, అయినాడ ఏరియాలలో 75% బ్యాంక్ లోను సదుపాయంతో Vuda Plots కలవు. Spot రిజిస్ట్రేషన్. సం||: 9640429549
AJV_403109

PLOTS IN EMI SCHEME
MONTHLY INSTALMENTS available for Plots in well developed Gated Community Layout attached to Petro, IMU, MIT and other upcoming Universities at Educational Hub, Sabbavaram
73311 67847

★ **534 Sq Y. Vuda Plot**, 80/60, W/F 40 ft. Road, 50 Metres from 300 ft. Road, 10 km from Kothavalasa, Towards Vizianagaram, for Sale @ 30 Lakhs. Reasonable Price, Genuine Property & Excellent for Investment. Ph: 9490831232. No Mediaters.
AJV_394973

☞ విజయవాడ, బెంజిసర్కిల్కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్ దగ్గర ప్లాట్లు చ.గ. రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సెల్ : 93906 65999
AJB_424

VUDA PLOTS FOR SALE
Near PENDURTHI Jn.
And Gated Community Near Educational Universities Bank Loan, 15 yrs. Instalments
VENU GOPAL, Director (Marketing) Terracon Projects
7995106813

PLOTS FOR SALE
సింహాచలం, S.R. పురం, గండిగుండం, పెందుర్తికి అతి దగ్గర్లో, వుడా అప్రూవ్డ్, పంచాయతీ L.R.S. ప్లాట్లు కలవు. 70% బ్యాంక్ లోన్ మరియు Fully Developed. Spot Registration.
79934 80748

VUDA PLOTS FOR SALE
Bank Loan
15 yrs. Instalments
Near **SIMHACHALAM**
AND
Main Road, **ATCHUTAPURAM**
7995881655

HOUSE FOR SALE

★ **Individual House** LIG, PM Palem, N/F, Newly Construction with Pillars, Ground & First Floor, 2 B/R with Borewell (No Mediators). Cont.: 9703668200
AJV_394582

★ **New Individual** 2000 sft. Duplex House in 150 sq.yds. 3 BHK Deluxe Features Nr. IT Sez, Madhurawada. Cont.: 9505926246
AJV_403113

★ **4 BHK** Independent Villa in Sheelanagar 2930 sft. in 339 sq.yds. with Furniture and 3 Car Parking. Cont.: 9505926246
AJV_403113

★ వేపగుంటకు 5 కి.మీ. దూరంలో పినగాడిలో 100 అడుగుల రోడ్డు ప్రక్కన 60 గజాల్లో ఇండివిడ్యువల్ ఇల్లు అమ్మకమునకు కలదు. 9951357805, 7036174435
AJV_403113

★ **House for Sale** in MVP Colony, Sector-6, Corner and Good Facing Bit 140 sq.yds. No Brokers. Cont.: 9505926246
AJV_403113

★ అనకాపల్లి ఆనందిని హోమ్స్ వుడా అప్రూవ్డ్ లే అవుట్ నందు విల్లాస్ ఫర్ సేల్ 26 లక్షలు నుండి. సం||: 9502839924, 9848039898.
AJV_394680

LEASE / RENT

★ షీలానగర్, వెంకటేశ్వర కాలనీలో 10,000Sft., E/F స్కూల్స్, కాలేజ్, హాస్టల్స్, హాస్పటల్స్, బ్యాంక్స్ & ఏదైనా కమర్షియల్ కొరకు ఇవ్వబడును. ✆ 9000329777
AJV_394677

COMMERCIAL

★ **1500 Sft.** Anandpuram Market Road, Ground Floor, Rent for Super Market / Banks / Offices / Showrooms. ☎ : 9866808744.
AJV_394607

★ **Each 1650 sft.** S/F, G+2 Building for Commercial at PM Palem Last Bus Stop, Opp. SBI ATM. Cont.: 9848407700, 9603424455
AJV_394684

★ **Anakapalle** New Building available Rent for Shops, Showrooms, Offices, Banks with Lift & Parking each floor 2800 sft. Total 4 Floors. Near Main Road Jn., Anakapalle. Cont.: 09884671909
AJV_394681

TO-LET

★ **3 BHK 1670 sft.** A/C Full Wood Work & Fall Ceiling, Akkayyapalem, Jagannadhapuram. 24x7 Power Backup. 1800 per month. Cont.: 9032014857
AJV_394588

★ **3BHK Flat with car parking**, for Rent at Muralinagar @ 10,000/. Contact : 9604295346. Visakhapatnam.
AJV_394614

★ **3 BHK Flat** for Rent Gated Community with CC TV Coverage. RO Water, M.Water & Car Parking best eminities at Gajuwaka Police Station Road. Ph: 9701347293
AJV_383948

✦ 1.3 ఎకరాల మామిడితోట దోసవానిపాలెం సెంటు 65K, 1100 sq.yds. జిందాల్ కొత్తవలస @ గ॥ రూ.4,500/- ✦ 1.7 ఎకరాల వ్యవసాయ భూమి అలమండ సెంటు 20K జిందాల్ మెయిన్రోడ్డుకు అనుకొని 82 సెంట్లు @ గ॥ రూ.5,300/- ✦ 2 ఎకరాల మామిడితోట సెంటు 36K
9848372035/8500766135

GULF కి అర్జంట్ జాబ్స్
CIM ENG / SUP / అక్కౌంటెంట్, BMS టెక్నీషియన్స్, స్టోర్ కీపర్స్, సెక్యూరిటీగార్డ్స్ / టీవ్ / డ్రైవర్స్ / సూపర్వైజర్స్, CHEFS, వైటర్స్, ఎలక్ట్రీషియన్స్, మేసన్స్, కార్పెంటర్స్, ప్లంబర్స్, L/H డ్రైవర్స్, కుక్స్, M/F నర్స్, ఫ్లంబర్స్, టర్నర్స్, పెయింటర్స్, AIR-PORT - Helpers, AC/మెకానిక్స్, సం||: SRK ఎంటర్ప్రైజెస్. 9849598927
AJD:

సినిమా ఛాన్స్

★ సినీ పరిశ్రమలో మీరూ ఓ గొప్ప కళాకారునిగా గుర్తింపు పొందాలనుకుంటున్నారా! అయితే మీరు "షార్ట్ ఫిల్మ్" నిర్మించి మీ టాలెంట్ నిరూపించుకోండి. అందుకు తగిన మంచి కాన్సెప్ట్తో కథ, మాటలు, స్క్రీన్ప్లేతో కూడిన స్క్రిప్ట్ మీకు అందించగలవారము. సం||: 9182515124, 9951311713
AJV_394686

మరిన్ని క్లాసిఫైడ్స్ 7వ పేజీలో..



'జెండాపై గురజాడ' నాటకాన్ని ప్రదర్శిస్తున్న విద్యార్థులు



'కన్యాశుల్క జానపదం' నృత్యరూపకాన్ని ప్రదర్శిస్తున్న వంగపండు తదితరులు

కన్యాశుల్కం నాటకంపై చర్చ

ఆకట్టుకున్న సాంస్కృతిక కళాప్రదర్శనలు

విశాఖ/కల్చరల్, ఆగస్టు 26: కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయ చర్చాగోష్ఠిని శనివారం ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని ప్లాటినం జూబ్లీ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత రామతీర్థ రచించిన 'జెండాపై గురజాడ-సాంస్కృతికాంజలి' పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించిరు. అనంతరం కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బీవీఏ రామారావు నాయుడు మాట్లాడుతూ కన్యాశుల్కం నాటకాన్ని మహాకవి గురజాడ ప్రతి ఒక్కరూ చూసే విధంగా సరళమైన హాస్యాన్ని జోడించి రాశారన్నారు. నూటపాతికేళ్లయినా ఈ నాటకానికి ఎనలేని ఆదరణ ఉందన్నారు.

ఏయూ రిజిస్ట్రార్ వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విజ్ఞానవంతులు, పలువురు రచయితలు కలిసి ఏయూలో గురజాడ అప్పారావు రచనలపై జాతీయ స్థాయి సదస్సు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. 'కన్యాశుల్కం' ఇప్పటికీ ప్రజల మనసులకు హత్తుకుంటుందన్నారు. కార్యక్రమంలో ఇన్‌కమ్ ట్యాక్స్ అడిషనల్ కమిషనర్ సయ్యద్ సలీం, వక్తలు.. రచయితలు పి.లక్ష్మణరావు, పేరం జయశీలరావు, చలసాని రాఘవేంద్రరావు, హరనాథరావు, గరిమెళ్ల నాగేశ్వరరావు, విజయభాను కోటే తదితరులు పాల్గొన్నారు. రచయిత రామతీర్థ మాట్లాడుతూ గురజాడ తన కన్యాశుల్కంలో తరతరాలను తీర్చిదిద్దేలా... నవ్వుతూ నవ్వించే యుద్ధం సాగించారన్నారు. గురజాడ రచనలతో అధ్యయన కేంద్రాన్ని ఏయూలో ప్రవేశపెట్టాలని కోరారు. అనంతరం ఛత్తీస్‌గఢ్ ఇందిరా గాంధీ కళాసంగీత విశ్వవిద్యాలయానికి చెందిన కర్నాటక సంగీత విభాగం అధిపతి డాక్టర్ డాక్టర్ పీవీ నరసింహరావు వయోలిన్ వాదనం, విజయనగరం గురజాడ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల 'జెండాపై గురజాడ' నాటకం ఆహూతులను ఆకట్టుకుంది. ఆ తరువాత తొమ్మిది గంటల నిడివితో కూడిన 'కన్యాశుల్క జానపదం' నాటకాన్ని 40 నిమిషాల్లో వంగపండు ప్రసాదరావు బృందం నృత్యరూపకం ద్వారా ప్రదర్శించారు.





ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న జీసీసీ ఎండీ రవిప్రకాశ్...పక్కన ప్రదర్శనలో ఆకట్టుకుంటున్న చిత్రం

హవామహల్‌లో ఇంటర్నేషనల్ ఫొటోగ్రఫీ ఎగ్జిబిషన్ ప్రారంభం

మహారాణిపేట: విశాఖ అందాలను ప్రపంచానికి పరిచయం చేసేందుకు 'ఇంటర్నేషనల్ ఫొటోగ్రఫీ ఎగ్జిబిషన్' ఉపయోగపడుతుందని జీసీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఏఎస్‌పీఎస్ రవిప్రకాశ్ అన్నారు. స్థానిక హవామహల్‌లో విశాఖ కెమెరా క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫొటోగ్రఫీ ఎగ్జిబిషన్‌ను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఫొటో ద్వారా భావం ప్రతిబింబిస్తుందని.. తద్వారా ఆదర్శంగా నిలుస్తుందన్నారు. విశాఖ క్లబ్ చైర్మన్ బీకే అగర్వాల్ మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ అర్హత పోటీల్లో 39 దేశాల నుంచి 3,582 ఫొటోలు వచ్చాయన్నారు. వీటిలో 958 ఫొటోలు ప్రదర్శనకు ఎంపికయ్యాయన్నారు. ఈ ప్రదర్శనలో విశాఖకు చెందిన 11 మంది ఫొటోగ్రాఫర్లు అందించిన 55 అత్యుత్తమ ఫొటోలను ఎంపిక చేసి ప్రదర్శనలో ఉంచామన్నారు. రెండు రోజులపాటు జరిగే ఈ ప్రదర్శన ఉదయం పదిన్నర నుంచి రాత్రి తొమ్మిది వరకు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏపీటీడీపీ ఆర్.శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

జోన్-4 పరిధిలో రేపు నీటి సరఫరాకు అంతరాయం

విశాఖపట్నం, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ జోన్-4 పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో నీటి సరఫరా పైప్‌లైన్ మరమ్మతుల కారణంగా నగరంలోని పలు ప్రాంతాల్లో సోమవారం నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని నీటి సరఫరా విభాగం ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. రైవాడ ప్రధాన నీటి సరఫరా పైప్‌లైన్‌కు ఊర్వశి జంక్షన్ నుంచి నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ వరకూ పలుచోట్ల మరమ్మతులు ఏర్పడ్డాయి. దీనివల్ల నీటి సరఫరాకు తీవ్ర విఘాతం ఏర్పడుతోంది. జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ దృష్టికి విషయం చేరడంతో ఆయన ఆదేశాల మేరకు సోమవారం ఉదయం పది నుంచి మంగళవారం రాత్రి ఎనిమిది వరకూ మరమ్మతులు పూర్తిచేయనున్నామన్నారు. అందువల్ల జోన్-4లోని ఎన్ఎస్‌టీఎల్ ఏరియా, బుచ్చిరాజుపాలెం, ఎన్ఏడీ జంక్షన్, గోపాలపట్నంతోపాటు మాధవధార, మురళీనగర్, మర్రిపాలెం, కంచరపాలెం, సీతమ్మధార, పీఅండ్‌టీ కాలనీ, డాక్టర్స్‌కాలనీ, హెచ్‌బీకాలనీ, రాంజీఎస్టేట్, కంచరపాలెం మెట్టు, ఏఎస్ఆర్ నగర్ తదితర ప్రాంతాల్లో నీటి సరఫరా నిలిచిపోతుందన్నారు. దీనిని అధిగమించేందుకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయనున్నట్టు ఈఈ బి.కేశవరెడ్డి తెలిపారు.

ఎన్టీపీసీ రెండో యూనిట్‌లో ఉత్పత్తి పునఃప్రారంభం

పరవాడ: సింహాద్రి సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రం (ఎన్టీపీసీ)లోని 500 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రెండో యూనిట్‌లో ఉత్పత్తిని శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ యూనిట్‌కు సంబంధించి బాయిలర్ ట్యూబ్‌లకు రంధ్రాలు ఏర్పడడంతో బుధవారం సాయంత్రం ఉత్పత్తిని అర్ధంతరంగా నిలిచిపోయిన సంగతి తెలిసిందే. దీంతో యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి ఉత్పత్తిని పునరుద్ధరించారు. ఇదిలావుండగా వార్షిక నిర్వహణ పనుల నిమిత్తం మూడో యూనిట్‌ను మూడు రోజుల కిందట షట్‌డౌన్ చేశారు. మిగతా 1, 2, 4 యూనిట్లలో ఉత్పత్తి పూర్తి స్థాయిలో జరుగుతుందని అధికారులు వెల్లడించారు.

బీసీ కార్పొరేషన్ ఇన్‌చార్జి ఈడీగా మహలక్ష్మి

విశాఖపట్నం, ఆగస్టు 26, (ఆంధ్రజ్యోతి): బీసీ కార్పొరేషన్ ఇన్‌చార్జి ఈడీగా సీహెచ్ మహలక్ష్మిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ఈడీగా విధులు నిర్వర్తించిన మురళీకృష్ణను బీసీ సంక్షేమశాఖ కేంద్ర కార్యాలయానికి బదిలీ చేశారు. ఈయన స్థానంలో ఈడీని నియమించేంతవరకు ఇన్‌చార్జిగా మహలక్ష్మి వ్యవహరిస్తారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, వుడా వీసీ బసంత్‌కుమార్

పర్యాటక ప్రాజెక్టుల్లో వేగం

విశాఖకు అంతర్జాతీయ ఖ్యాతి తేవడమే లక్ష్యం
విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా కొత్త ప్రాజెక్టులకు శ్రీకారం
పర్యాటకులను ఆకర్షించేందుకు ఏడాది పొడవునా కార్యక్రమాలు
జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

విశాఖపట్నం, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): పర్యాటక రంగం అభివృద్ధితో విశాఖకు అంతర్జాతీయంగా గుర్తింపు తేవడమే ప్రభుత్వ లక్ష్యమని, విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా జిల్లాలో మరిన్ని కొత్త ప్రాజెక్టులు అమలు చేయనున్నట్టు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో వుడా వీసీ బసంత్ కుమార్‌తో కలసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొట్లకొండ, రేవుపోలవరం, రుషికొండ బీచ్‌ల అభివృద్ధికి, మధురవాడ హిల్‌టాప్ రోడ్ అభివృద్ధికి రూ.13.6 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. లోకల్ టూరిజం పనుల్లో భాగంగా రూ.11.3 కోట్లతో తొట్లకొండ వ్యూపాయింట్, మంగమారిపేట బీచ్, కేడీపేట, టైడాలో రిసార్ట్స్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంత పర్యాటక స్థలాల్లో సందర్శకులకు వసతుల కల్పనకు చర్యలు చేపట్టామన్నారు. రూ.65 లక్షలతో విశాఖ విమానాశ్రయం వద్ద కమ్యూనికేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కటికి, తాడిగుడ జలపాతాల వద్ద వాష్‌రూమ్స్, కేఫ్టేరియా వంటి సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఈ ఏడాది లంబసింగి, డల్లాపల్లిల్లో రిసార్ట్స్ నిర్మాణం పూర్తవుతాయని, వాటర్ స్పోర్ట్స్, యారాడ బీచ్, ఎంవీపీకాలనీ వద్ద పర్యాటక భవన్ నిర్మాణాలకు రూ.14.5 కోట్లు వ్యయం చేస్తున్నామని వివరించారు. రూ.3.60 కోట్ల వ్యయంతో తొట్లకొండ, బావికొండ ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని, అరకులో ఎల్ఈడీ వీధి దీపాలను ఏర్పాటు చేశామన్నారు. తాజంగి జలాశయం సమీపంలో ఇరిగేషన్ గెస్ట్‌హౌస్ వద్ద డార్మెటరీ కమ్ రెస్టారెంట్ ఏర్పాటుకు ప్రతిపాదనలున్నాయన్నారు.

విశాఖలో సేఫ్ స్విమ్మింగ్ జోన్లు

విశాఖ బీచ్‌లో కొంతమంది ప్రమాద హెచ్చరికలను బేఖాతరు చేస్తూ సముద్రంలో ఈతకు వెళ్లి మృత్యువాత పడుతున్నారని, ఈ పరిస్థితిని నివారించేందుకు ప్రత్యేకంగా స్విమింగ్ జోన్లను ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. తొలుత రుషికొండ, ఆర్కే బీచ్‌ల వద్ద వీటిని ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. తాండవ జలాశయం గట్టు ప్రాంతాన్ని పర్యాటక ప్రదేశంగా, సరుగుడు వాటర్ ఫాల్స్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. పర్యాటక అభివృద్ధిలో భాగంగా కేంద్ర ప్రభుత్వం తొట్లకొండ, బావికొండ, బొజ్జన్నకొండ అభివృద్ధికి రూ.110 కోట్లతో ప్రత్యేక ప్యాకేజీ అమలు చేస్తుందని తెలిపారు. సాగరమాల పథకం కింద భీమునిపట్నం వద్ద పాసింజర్ జెట్టీ నిర్మాణానికి రూ.49 కోట్లు మంజూరయ్యాయన్నారు. సీఎం హామీలో భాగంగా అరకు ఎకో టూరిజం సర్క్యూట్ ప్రాజెక్టుకు సంబంధించిన పనులకు రూ.110 కోట్లతో అంచనాలు తయారుచేశామని పేర్కొన్నారు.

ఏడాది పొడవునా ప్రత్యేక కార్యక్రమాలు

పర్యాటకులను ఆకర్షించే విధంగా, ఇదే సమయంలో విశాఖ జిల్లాకు ప్రపంచస్థాయి గుర్తింపు తేవడానికి 2017-18 సంవత్సరంలో ప్రత్యేక ఈవెంట్స్‌తో క్యాలండర్‌ను రూపొందించామని కలెక్టర్ తెలిపారు. నవంబర్ 11, 12 తేదీల్లో హార్స్ రైడింగ్, సౌండ్ మారథాన్, డిసెంబర్ 22 నుంచి 25 వరకు విశాఖ ఉత్సవ్, అక్టోబర్ 7, 8 తేదీల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి కళాకారులతో ఫ్రింజ్ ఫెస్టివల్, డిసెంబర్ మొదటి వారంలో యాచ్ పెంటాగోనల్, సెప్టెంబరు చివరి వారంలో అంతర్జాతీయ స్థాయి మ్యూజిక్ ఫెస్టివల్, దసరా ఉత్స వాలు, వచ్చే ఏడాది జనవరి 22 నుంచి 28 వరకు కుకింగ్ ఒలింపియాడ్ తదితర అంశాలపై ఈవెంట్స్ నిర్వహించనున్నట్టు కలెక్టర్ తెలిపారు.

ఏడాదిలో 35 శాతం పెరిగిన పర్యాటకులు

జిల్లాకు పర్యాటకుల రాక గణనీయంగా పెరగుతున్నది. 2015-2016లో జిల్లాకు 6.93 లక్షల మంది పర్యాటకులు రాగా, 2016-17లో 9.09 లక్షల మంది వచ్చారని కలెక్టర్ వివరించారు. కొత్త టూరిజం ప్రాజెక్టుల ద్వారా స్థానిక యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్టు తెలిపారు.స్థానిక సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇస్తూ పర్యాటక ప్రాజెక్టులు అమలు చేస్తామన్నారు. జిల్లా ప్రతిష్ఠను పెంపొందించేందుకు టీయూ-142 ఎయిర్ క్రాఫ్ట్ మ్యూజియంను ఏర్పాటు చేస్తున్నామని, త్వరలో సీఎం చేతులమీదుగా దీనిని ప్రారంభిస్తామన్నారు.

వుడా వీసీ బసంత్‌కుమార్ మాట్లాడుతూ, హెలీ టూరిజం ప్రాజెక్టు ప్రారంభానికి ఏర్పాట్లు జరగుతున్నాయని తెలిపారు. తొలుత నగరంలో ఈ ప్రాజెక్టు అమలు చేసి, తరువాత అరకు వరకు విస్తరిస్తామని తెలిపారు. వుడా పార్కు, జూ పార్కు అభివృద్ధి పనులను ప్రపంచబ్యాంకు నిధులతో చేపడతామన్నారు. సమావేశంలో టూరిజం ఈడీ శ్రీరాములనాయుడు పాల్గొన్నారు.


కంచరపాలెంలో ప్రధాని మోదీ, ముఖ్యమంత్రులు చంద్రబాబు, కేసీఆర్ భేటీ సెట్‌లో వినాయకుడు


సత్యం జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పోలీస్ వినాయకుని సెట్


బురుజుపేట వద్ద వెంకటేశ్వరుని అవతారంలో...

జై..జై గణేశా..

పలు రూపాల్లో కొలువుదీరిన ఉత్సవ మూర్తి

ఆకట్టుకుంటున్న విగ్రహాలు

ఆది దేవుడి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి...వాడవాడలా ఏర్పాటుచేసిన మండపాల్లో వివిధ రూపాల్లో కొలువుదీరిన వినాయకుడు భక్తుల పూజలు అందుకుంటున్నాడు. వినాయకుని ప్రాథమిక నమూనాకు ఆధునిక సొబగులతో రూపొందించిన పలు రూపాల్లోని వినాయకులు విశేషంగా ఆకట్టుకుంటున్నారు. కొన్ని చోట్ల రాజకీయ కోణం, మరికొన్ని చోట్ల ట్రాఫిక్‌పై అవగాహన, ఇంకొన్ని చోట్ల పర్యావరణ హితం కోరుతూ ఏర్పాటుచేసిన గణపతులు ఈ ఏడాది ప్రత్యేకం.



పెయిందొరపేట వద్ద ఏర్పాటు చేసిన ఇండో-పాక్ బోర్డర్ సెట్‌లో వినాయకుడు


రెల్లివీధిలో ఏర్పాటు చేసిన సంగీత వినాయకుడు


బుక్కా వీధిలో క్రికెట్ వినాయకుడు




పూర్ణామార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన విగ్రహం


రెల్లివీధిలో హంసవాహనంపై....


అఫీషియల్ కాలనీలో బాహుబలి వినాయకుడు



జగదాంబ సీఎంఆర్ షాపింగ్ మాల్ వద్ద ఏర్పాటు చేసిన విగ్రహం



రెల్లివీధిలో ఏర్పాటు చేసిన బాహుబలి వినాయకుడు


అస్సాం గార్డెన్స్‌లో పూరీజగన్నాథ్‌స్వామి అవతారంలో...



చెంగల్రావుపేట వద్ద బాహుబలి వినాయకుడు


ఫిషింగ్ హార్బర్ వద్ద నరసింహావతారంలో...


ఎంవీపీ కాలనీలో...





జాలరిపేటలో...


అక్కిరెడ్డిపాలెంలో 35 అడుగుల వినాయకుడు



రెల్లివీధిలో ఏర్పాటు చేసిన బిగ్‌బాస్ వినాయకుడు



గాజువాక సీఎంఆర్ వద్ద కొబ్బరికాయలతో ఏర్పాటు చేసిన విగ్రహం


మల్కాపురం ప్రకాశనగర్‌లో లడ్డూ వినాయకుడు


పెయిందొరపేటలో సినిమా షూటింగ్ సెట్


సీతంపేటలో దుర్గాగణపతి ఆలయంలో వెండి అలంకరణలో వినాయకుడు



రెల్లివీధిలో ఏర్పాటు చేసిన డీజే వినాయకుడు


పెయిందొరపేటలో గిటార్ వినాయకుడు



పెదజాలారిపేట వద్ద ఆకట్టుకుంటున్న ఇస్రో సెట్




బుక్కా వీధిలో కొరియర్ వినాయకుడు






పెదజాలరిపేటలో ఏర్పాటు చేసిన వివిధ రూపాల వినాయకులు

సినిమా గైడ్



- **విఐపి-2 :** శ్రీ వెంకటేశ్వర, గోకుల్, పరమేశ్వరి (కంచరపాలెం)
- **అరున్‌రెడ్డి :** మెలోడి, కిన్నెర, శంకర (గోపాలపట్నం)
- **వివేకం :** శ్రీలీలామహల్, సంగం, కామేశ్వరి, విమ్యాక్స్-3, లక్ష్మీనరసింహ స్క్రీన్-2 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం)
- **ఆనందోబ్రహ్మ :** విమ్యాక్స్-2, శారద, శ్రీకన్య, సత్యం (గోపాలపట్నం)
- **అనబెల్ :** రమాదేవి (మ్యాట్నీ)
- **లై :** వెంకటేశ్వర
- **నేనే రాజు నేనే మంత్రి :** జోతి, శ్రీరామ, ఊర్వశి (కంచరపాలెం), సుకన్య (గోపాలపట్నం)
- **జయ జానకి నాయక :** విమ్యాక్స్-1, శరత్, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-1 (104 ఏరియా)
- **ఫిదా :** జగదాంబ, సౌజన్య (గోపాలపట్నం)

రైతు బజార్‌లో ధరలు

ధరలు		(కిలో/ రూ.ల్లో)	
అల్లం	38	గోరుచిక్కుడు	22
ఆగాకర	70	చేమదుంపలు	28
ఆగాకర(హైబ్రీడ్)	32	కంద	22
చిలకడదుంప	24	కాకరకాయలు	22
ఆనప	18	పచ్చి బఠాణి	100
అరటికాయ (పె)	8	పొటల్స్	32
అరటికాయ (చి)	6	పొట్లకాయ	12
బీరకాయలు	22	బంగాళాదుంపలు	11
బెండకాయలు	18	ఉల్లిపాయలు	25
బరబాటి	26	ఉల్లిపాయలు (దేశీవాళి)	25
బీన్స్	44	టమాటా	44
బీన్స్ పిక్కలు	52	టమాటా(హైబ్రీడ్)	44
బీట్‌రూట్	26	మునగకాయలు (కిలో)	38
వంకాయలు (తెలుపు)	27	కర్రపెండలం	20
వంకాయలు (నలుపు)	27	పెండలం	24
వంకాయలు (వెల్లంకి)	30	చిక్కుడు	40
క్యారట్	28	దేవుడు చిక్కుడు	48
క్యాబేజీ	18	పచ్చబఠాని	95
క్యాబేజీ (అరకు)	20	వెల్లుల్లి	55
కాప్సికమ్	34	కాలీఫ్లవర్	32
దొండకాయలు	18	మిర్చి (నలుపు)	40
దోసకాయలు	14	మిర్చి (తెలుపు)	20
కీరదోస	22	మిర్చి (బజ్జీ)	28
		ముల్లంగి	18

చికెన్ ధరలు

	వెంకాబ్	బ్యాగ్
లైవ్ ధర	93.00	90.00
విత్ స్కిన్	130.00	150.00
స్కిన్ లెస్	153.00	160.00

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)

విశాఖపట్నం	362
విజయనగరం	366
శ్రీకాకుళం	366

రైల్వే సమాచారం

రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం... 139

ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు 182

విశాఖ రైల్వే పోలీసు స్టేషన్... 0891-2746211

కత్తులతో యువకుల వీరంగం.. ఒకరి హత్య

- మద్యం మత్తులో యువకుల కొట్లాట
- అడ్డుకోబోయిన కారుడ్రైవర్‌ను హతమార్చిన దుండగులు
- మరో ఇద్దరికి స్వల్ప గాయాలు
- మర్రిపాలెం ప్రధాన రహదారి వద్ద ఘటన
- పోలీసుల అదుపులో ఇద్దరు నిందితులు



ఘటన స్థలంలో మృతదేహం , (ఇన్‌సెట్‌లో) రాజు, రోదిస్తున్న బంధువులు (ఇన్‌సెట్



భార్య, పిల్లలతో రాజు (ఫైల్‌ఫొటో)

తాటిచెట్లపాలెం, ఆగస్టు 26 : మద్యం మత్తుతో అర్ధరాత్రి కత్తులతో వీరంగం సృష్టించిన యువకులు వారించిన కారు డ్రైవర్‌ను దారుణంగా హతమార్చారు. మరో ఇద్దరిని గాయపరిచారు. మర్రిపాలెం ప్రధాన రహదారిలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన ఈ ఘటనకుసంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

జ్ఞానాపురం, అల్లిపురం, కంచరపాలెం ప్రాంతాలకు చెందిన ఆటోడ్రైవర్ వినయ్ (30), ఎలక (32), శ్రీకాంత్ (35)తో మరో ఐదుగురు కలిసి నాలుగు ద్విచక్రవాహనాలతో శుక్రవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో మర్రిపాలెం వద్ద బార్ దగ్గరికి చేరుకొన్నారు. బార్‌లో మద్యం తాగారు. లోపల వారిలో వారే గొడవ పడ్డారు. అనంతరం.. బయటకు వచ్చి కత్తులు ఝుళిపిస్తూ వీరంగం సృష్టించారు. ఈ క్రమంలో మర్రిపాలెంలోని మహారాణి వీధికి చెందిన కారు డ్రైవర్ కోశెట్టి రాజు (29) వీరిని అడ్డుకోవడానికి యత్నించాడు. దీంతో వినయ్, ఎలక, శ్రీకాంత్ కత్తులతో దాడి చేసి శరీరంపై పలు చోట్ల పొడడంతో కారుడ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమీపంలో ఉన్న నగేష్‌తో పాటు మరో యువకుడికి స్వల్పంగా గాయాలయ్యాయి.

యువకులు మద్యం మత్తు ఉండడం, కత్తులతో వీరంగం సృష్టించడంతో ఆ సమయంలో దారిన పోయే వ్యక్తులు భయభ్రాంతులకు గురై పరుగులు తీశారు.

ఘటనా స్థలానికి ఏసీపీ లంకా అర్జున్, ఎయిర్‌పోర్టు సీఐప్రభాకర్ సిబ్బంది చేరుకొన్నారు. పోలీసులు చేరుకొనే సరికి వీరంగం సృష్టించిన వ్యక్తులుద్విచక్ర వాహనాలతో సహా పరారయ్యారు. ఘటనా స్థలానికి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ చేరుకొని ఆధారాలు సేకరించాయి.

కుటుంబ సభ్యులు రోదన

మర్రిపాలెం మహారాణివీధికి చెందిన కోశెట్టి రాజు శుక్రవారం రాత్రి ఖైనీ ప్యాకెట్ కొనేందుకు ఆ సమయంలో బయటకు వెళ్లారని అతడి భార్య స్వర్ణకుమారి తెలిపారు. తమది ప్రేమ వివాహం అని, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారని రోదిస్తూ తెలిపారు. ఇప్పుడు భర్త మృతి చెందడంతో తమ కుటుంబానికి దిక్కెవరు అంటూ ఆమె రోదిస్తున్న తీరు అక్కడి వారినికలచి వేసింది. తమకు న్యాయం చేయాల్సిందిగా స్వర్ణకుమారితో పాటు మృతుడి బంధువులు, సన్నిహితులు కంచరపాలెం పోలీస్‌స్టేషన్‌కు తరలివచ్చారు.

మిగతా నిందితులను పట్టుకుంటాం..

ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నామని ఎయిర్‌పోర్టు సీఐ ప్రభాకర్ తెలిపారు. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని, మిగతా వారి కోసం గాలిస్తున్నామని చెప్పారు. ఘటనా స్థలం సమీపంలో ఉన్న సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలిస్తున్నామన్నారు.

చెరువులో పడి వృద్ధుడి మృతి

పెందుర్తి : ఇంటి నుంచి అదృశ్యమైన వృద్ధుడు మృతదేహమై ప్రత్యక్షమయ్యాడ. నగర పరిధి 70వ వార్డు గొల్లవిల్లిపాలెంలో నివాసముంటున్న సూరిబాబు (82) నాలుగు రోజుల కిందట బహిర్భూమికి వెళ్లి ఇంటికి చేరుకోలేదు. అతడి అదృశ్యంపై కుటుంబ సభ్యులు, బంధువులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో శనివారం ఇక్కడ గల చెరువులో మృతదేహాన్ని స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. సీఐజె.మురళి ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీయించారు. కుళ్లిపోయి ఉండడంతో తొలుత గుర్తుతెలియని వ్యక్తి మృతదేహంగా భావించారు. వృద్ధుడు ఆనవాళ్లు తెలిసిన కొంతమంది పోలీసులకు తెలపడంతో సీఐ వృద్ధుడి బంధువులకు సమాచారం అందజేసి విచారణ చేశారు. దీంతో మృతుడు సూరిబాబుగా తేలింది. మృతుడికి పుట్టు మూగ, చెవుడు అని, వివాహితుడని బంధువులు పోలీసులకు తెలిపారు. బహుర్భూమికి అని చెరువు వద్దకు వచ్చిన ప్రమాదవశాత్తూ మునిగి మృతి చెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. సీఐ మురళి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సబ్బవరంలోనూ గణేశ్వరరావు అక్రమాలు

- మాజీ సైనికోద్యోగి భూమి అంటూ ఓ వ్యక్తికి రైతుల భూమి రిజిస్ట్రేషన్
- అదేమని అడిగితే... చంపుతానంటూ బెదిరింపు

సబ్బవరం రూరల్ : వివిధ భూ కుంభకోణాల్లో అరెస్టయి సెంట్రల్ జైలులో ఉన్న జిల్లా సర్వే ఇన్‌స్పెక్టర్ గేదెల లక్ష్మీగణేశ్వరరావు లీలలు సబ్బవరంలోనూ చోటుచేసుకున్నాయి. 2010లో సబ్బవరం పీఎస్‌లో గణేశ్వరరావుపై కేసు నమోదైంది. ఇందుకు సంబంధించి ఈ నెల 28న పీటీ వారెంటు కింద అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచేందుకు సబ్బవరం ఎస్‌ఐ టి.మల్లేశ్వరరావు చర్యలు తీసుకుంటున్నారు. ఎస్‌ఐ మల్లేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.

గుంటూరు జిల్లా పాత పొన్నూరుకు చెందిన పుట్లు అనిల్ కుమార్ 2002 నుంచి 2006 వరకూ గల్ఫ్‌లో ఉండి 2007లో ఇండియాకు తిరిగి వచ్చారు. సబ్బవరం మండలం పెదగొల్లల పాలెంలో ఎక్స్ సర్వీస్‌మెన్‌కు ఇచ్చిన భూమిని కొనుగోలు చేసేందుకు 2007లో ప్రవీణ్‌ప్రకాష్ జిల్లా కలెక్టర్‌గా పని చేసిన కాలంలో జిల్లా సర్వే ఇన్‌స్పెక్టర్‌గా పని చేసిన గేదెల లక్ష్మీగణేశ్వరరావు ద్వారా ఏర్పాట్లు చేసుకున్నారు. ఎక్స్ సర్వీస్‌మెన్ భూమికి సంబంధించిన భూమి రికార్డులు తన వద్ద ఉన్నాయని చెప్పి 2008, ఏప్రిల్ 25న హైదరాబాద్‌లోని ముసాపేట రిజిస్ట్రార్ ఆఫీస్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. రిజిస్ట్రేషన్ అనంతరం కొనుగోలు చేసిన భూమిలో పనులు నిర్వహిస్తుండగా కొందరు గ్రామస్తులు అడ్డుకొని తమ వద్ద ఉన్న ఒరిజినల్ సర్టిఫికెట్లు చూపించారు.

దీంతో మోసపోయిన విషయం గ్రహించిన అనిల్‌కుమార్ వెంటనే గణేశ్వరరావును నిలదీశారు. గణేశ్వరరావు ప్లేటు ఫిరాయిండమే కాకుండా చంపుతానంటూ అనిల్‌కుమార్‌ను బెదిరించడంతో చేసేది లేక 2010, జనవరి 13న అనిల్‌కుమార్ గేదెల లక్ష్మీగణేశ్వరరావుపై కేసు పెట్టారు.

అప్పటి నుంచి గణేశ్వరరావు అనకాపల్లి కోర్టుకు వాయిదాలుకు తిరుగుతున్నారు. సిట్ ఫిర్యాదుల నేపథ్యంలో అరెస్టయి సెంట్రల్ జైలులో ఉన్న గణేశ్వరరావును ఈ నెల 28న పీటీ వారెంటు కింది అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్టు ఎస్‌ఐ మల్లేశ్వరరావు తెలిపారు.

ట్రాఫిక్ కానిస్టేబుల్ సస్పెన్షన్

పెందుర్తి : విధి నిర్వహణలో అలసత్వం వహించిన పెందుర్తి ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై నగర పోలీస్ కమిషనర్ యోగానంద్ సస్పెన్షన్ వేటు వేశారు. ఈ మేరకు శనివారం ట్రాఫిక్ సీఐ కాంతారావు తెలిపిన వివారాలు ఇలా ఉన్నాయి. పెందుర్తి ట్రాఫిక్ ట్రాఫిక్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఎన్.ఈశ్వరరావు రెండు రోజుల క్రితం సుజాతగర్‌లో విధులు నిర్వర్తించాడు. ఆ సమయంలో స్నేహితుడు వచ్చి అగడంతో ఈశ్వరరావు ట్రాకోల్ట్ బైక్ (ట్రాఫిక్ విభాగానికి చెందినది) ఇచ్చాడు. సదరు వ్యక్తి బైక్ నడుపుతుండగా కొందరు ఫోటో తీసీ సీపీకి వాట్సప్ చేశారు. విధి నిర్వహణలో అలసత్వం చూపడంతో ట్రాఫిక్ కానిస్టేబును సీపీ సస్పెన్షన్ చేశారని ట్రాఫిక్ సీఐ తెలిపారు.

భూ కుంభకోణంలో తప్పు చేసినట్టు రుజువైతే చర్యలు తప్పవు

- రెవెన్యూ సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ.. వివరణ కోరుతున్నాం
- త్వరలోనే వివరాలు వెల్లడిస్తాం
- కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): విశాఖ భూ కుంభకోణంలో రెవెన్యూ సిబ్బంది తప్పుచేసినట్టు రుజువైతే చర్యలు తప్పవని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ స్పష్టం చేశారు. ఆయన శనివారం కలెక్టరేట్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు సిట్ విచారణలో రికార్డుల ట్యాంపరింగ్‌లో అభియోగాలు ఎదుర్కొంటున్న రెవెన్యూ ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు, కొందరికి వివరణ కోరామని తెలిపారు. తప్పుచేసినట్టు రుజువైతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సిట్ విచారణకు సుమారు 95 శాతం ఫిర్యాదులు ఇద్దరు వ్యక్తులు, రెండు వర్గాల మధ్య భూ తగాదాలకు సంబంధించినవే ఎక్కువగా వచ్చాయన్నారు. ప్రతి ఫిర్యాదుపై సిట్ విచారణ పూర్తయ్యాక, సంబంధిత రెవెన్యూ సిబ్బంది వివరణ తీసుకొని వారి వివరణ ఆధారంగా చర్యలు తీసుకొంటామన్నారు. ప్రభుత్వ భూములకు సబంధించి రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్‌లో రెవెన్యూ సిబ్బంది పాత్రపై శాఖాపరమైన విచారణ జరుగుతున్నదన్నారు. ఈ ప్రక్రియకు మరికొన్ని రోజులు పట్టే అవకాశం ఉందన్నారు. సిట్ నుంచి కలెక్టరేట్‌కు ఎన్ని రికార్డులు వచ్చాయి? ఎంతమందికి షోకాజ్ నోటీసులు జారీ చేశాం? శాఖాపరమైన చర్యలేంటి? అనే వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని కలెక్టర్ తెలిపారు.

ఉరి వేసుకుని ఆత్మహత్య

తాటిచెట్లపాలెం : మతిస్థిమితం చలించిన వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మురళీనగర్ ఎన్జీజీవోస్ కాలనీకి చెందిన తమ్మినేని రవికుమార్(40) ఇంట్లో ఎవరూ లేని సమయంలో శుక్రవారం ఫ్యాన్‌కు తాడు బిగించి ఉరి ఆత్మహత్య చేసుకున్నాడు. పెళ్లయిన దగ్గరి నుంచి గొడవలు జరగడంతో అతడి భార్య వేరుగా వుంటుంది. అనంతరం రవికుమార్‌కు మతిస్థిమితం చలించింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కంచరపాలెం పోలీసులు కేజీహెచ్‌కు తరలించారు. ఎస్‌ఐ శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయ ఉత్సవాలకు హాజరైన వారినుద్దేశించి మాట్లాడుతున్న ఏయూ వీసీ నాగేశ్వరరావు. చిత్రంలో 'ఆంధ్రజ్యోతి' ఎడిటర్ కె.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

మన సంస్కృతిలో భాగం కన్యాశుల్కం

మహాకవి గురజాడను స్మరించిన సాహితీలోకం

విశాఖలో ఘనంగా ప్రారంభమైన 'కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయ ఉత్సవాలు'

విశాఖపట్నం, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): నూటపాతికేళ్లు గడిచినా తరగని ఆదరణ ఆ నాటకం సొంతం. తెలుగువారి నరనరాల్లో జీర్ణించుకున్న 'కన్యాశుల్కం' తెలుగు సంస్కృతిలో ఓ భాగం అయిపోయింది. దీనికి ఓ చారిత్రక గౌరవాన్ని కల్పిస్తూ ఏపీ భాషా, సాంస్కృతిక శాఖ, మొజాయిక్ సాహిత్య సంస్థ సంయుక్తంగా 'కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయ ఉత్సవాలను' శనివారం విశాఖలోని ఏయూ ప్లాటినమ్ జూబ్లీ హాల్‌లో ఘనంగా ప్రారంభించారు. పలు రాష్ట్రాల నుంచి వచ్చిన సాహితీవేత్తలు గురజాడ గొప్పతనాన్ని.. ఆయన సాహిత్య విలువలను ప్రస్తావిస్తుంటే.. తెలుగువాడిగా పుట్టినందుకు గర్వపడుతున్నాననే భావం అనేకమంది సభికుల్లో ప్రస్ఫుటించింది. భావితరాలను, నేటి సమాజాన్ని 125 ఏళ్ల కిందటే ఆవిష్కరించిన ఆయన మేధస్సును ప్రతిఒక్కరూ కొనియాడారు. మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా పలు సదస్సులు నిర్వహించారు.

తొలిరోజు ప్రారంభ సభను ఏయూ ఉపకులపతి ఆచార్య జి.నాగేశ్వరరావు గురజాడకు పూలమాల వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి 'ఆంధ్రజ్యోతి' ఎడిటర్ కె.శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వాస్తవికత కంటే లోతైన భావం కన్యాశుల్కంలో ఉందన్నారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సులో పలువురు రచయితలు కన్యాశుల్కం గురించి తమ స్పందనలు తెలియజేశారు.

తులనాత్మక పరిశోధన పత్రాలు



ఆచార్య మృణాళిని

ఈ సదస్సులో భాగంగా తులనాత్మక పరిశోధన పత్రాలను పలువురు ప్రవేశపెట్టారు. ఆచార్య మృణాళిని 'పలుకులు పోకడలు' అనే అంశంపై ప్రసంగించారు. గురజాడ రచనలు జాతీయస్థాయి గుర్తింపు తెచ్చుకునేలా ఇప్పటికే కేంద్ర సాహిత్య అకాడమీ దృష్టికి తీసుకువెళ్లినట్టు పేర్కొన్నారు. ఆయన రచనలతో కూడిన 400 పేజీల పుస్తకానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఒక పాత్ర మాట్లాడుతుంటే ఏం వుంటాయో.. వాటి గురించి ఆమె అందరినీ ఆకట్టుకునేలా వివరించారు. అదేవిధంగా కొయిలాడ బాబు గురజాడ గొప్పతనాన్ని సభకు వివరించారు. ఒరియా-తెలుగు తులనాత్మక పత్రాన్ని అనిమేశ్ మహాపాత్ర ప్రవేశపెట్టి సభలో వినిపించారు. మరో రచయిత పేరి రవికుమార్ సంస్కృతాంధ్ర సూక్తి మూలాలపై చేసిన ప్రసంగం ఆకట్టుకుంది. నాటకంలోని సూక్తుల మూలాలను వివరించిన తీరు సభికుల మన్ననలు అందుకుంది. వీటిన్నింటినీ తప్పకుండా అచ్చు వేయించాలని రచయితలు కోరారు.

దూరదర్శన్‌లో ప్రసారం కావాలి

-చాగంటి తులసి, సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత



ప్రజల బతుకుని... ప్రజల కోసం రాసిన నాటకం అది. ఆ పాత్రలు మనవే కాబట్టి 'నిన్ను నువ్వు చూసుకో..' అంటుంటాయి. ప్రజాస్వామికంగా అప్పటినుంచి మనం మారకపోవడం వల్లే నేటికీ అంతటి ప్రభావం చూపగలుగుతోంది ఈ నాటకం. గురజాడ వంటి మహానుభావుడిని జాతీయ రచయితగా నిలబెట్టలేకపోవడం దురదృష్టకరం. ఈ నాటకాన్ని హిందీలో విస్తృతం చేయాలి. ఆ బాధ్యత ఇక్కడకు వచ్చిన రచయితలపై వుంది. అక్కడి సాధారణ ప్రజలకు చేరువ చేయడం లక్ష్యం కావాలి. ప్రేమ్‌చంద్ పరిశోధన కేంద్రాన్ని ఆయన ఊళ్లోనే పెట్టారు. ఇక్కడా పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. దూరదర్శన్‌లో కన్యాశుల్కం నాటకాన్ని హిందీలో ప్రసారం చేయగలిగితే నాకంటే.. ఆనందించే వ్యక్తి మరొకరు వుండరు. అప్పుడు ఆయన కోసం మనం చేస్తున్న కృషికి ఫలితం దక్కినట్టు అవుతుంది. అధ్యయన కేంద్రానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలి.

ఊటబావిలాంటిది..



ఈ కార్యక్రమం ఓ చారిత్రక అవసరం. కన్యాశుల్కం చరిత్రలో... తెలుగు సంస్కృతిలో ఓ భాగమైపోయింది. ఆయన భాష నేటికీ పలుకుతున్నారు. ఇన్నేళ్లైనా గురజాడ రచించిన నాటకం సజీవంగా వుం దంటే.. ఆయన రచనలోని గొప్పతనాన్ని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆయన సృష్టించిన పాత్రలు, డైలాగులు నేటికీ సమాజాన్ని ప్రభావితం చేస్తూనే వున్నాయి. కథ అడ్డం తిరిగింది, తాంబూలాలు ఇచ్చేశాం.. తన్నుక చావండి.. వంటివి నిరంతరం వినిపిస్తూనే వున్నాయి. అగ్రహార జీవితాకు ప్రతీకగా కన్యాశుల్కం వుంటుంది. అదొక ఊటబావి లాంటిది. ఎంత వెతికినా ఇంకా కొత్త అర్థాలు, భావాలు స్ఫురిస్తూనే వుంటాయి.

-ఎల్‌ఆర్ స్వామి, సాహితీవేత్త

వందశాతం లక్ష్యాన్ని సాధించారు



తన రచనల ద్వారా అనుకున్న లక్ష్యాన్ని నూరు శాతం పొందగలిగిన మహా రచయిత గురజాడ అప్పారావు. అందరిలాగే ఆయన రచనలు నన్నెంతగానో ప్రభావితం చేశాయి. ఒకముక్కలో చెప్పాలంటే ఆయన రచనలకు ప్రభావితం కానివారుండరు. కన్యాశుల్కం ఎందుకు రాయాల్సి వచ్చిందనే ప్రశ్న వెదుక్కుంటూ వెళ్లిన నాకు ముందుమాటలో దాని అర్థం దొరికింది.

ఐదేళ్ల లోపు, పుట్టని పిల్లలకు సైతం కన్యాశుల్కం కింద లెక్కకట్టిన వైనం వల్ల ఆ దురాచారాన్ని పారద్రోలేందుకు నడుం బిగించారనిపించింది. అలాగే వ్యవహారిక భాష ఆయన నుంచే విస్తృతంగా వాడుకలోకి వచ్చింది. ఏం ఉద్దేశించి రాశారో వాటిని నూరు శాతం సాధించిన కవి ప్రపంచంలో ఆయన తప్ప మరొకరు లేరు.

-ఆకెళ్ల రవిప్రకాశ్, జీసీసీ ఎండీ, రచయిత

శబ్దశక్తి వున్న కవి గురజాడ



చిన్నతనంలో కన్యాశుల్కం చదివా. కానీ ఇరవై ఏళ్లు ఎవరూ ఆయన గొప్పతనాన్ని పట్టించుకోలేదు. చాలా తొందరగా కన్యాశుల్కం కనుమరుగైందని చెప్పాలి. చెడును అంతమొందించేవాడు కవి. జీవితంలో అన్ని సందర్భాలకు సరిపోయే రచన కన్యాశుల్కం ద్వారా గురజాడ చేశారు. అందులోని పాత్రలు సృష్టించినవి కావు. శబ్దశక్తి వున్నవి. అందుకే ఇన్నేళ్లైనా చెక్కుచెదరలేదు. నేటి తరానికి ప్రభుత్వం వాటిని అచ్చువేసి నామమాత్రపు ధరకు అందివ్వాలి. అన్ని భాషల్లోకి అనువదించాలి. ఏయూలో ఓ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. సాహిత్య ప్రపంచంలో కన్యాశుల్కం, మహాప్రస్థానం ఈ రెండే గొప్పవి. మంచి చేసేవాడిని చూసి వాడికి వెర్రి అంటారు. కానీ పట్టించుకోకూడదు. ఇప్పటికైనా గురజాడ కోసం విశేష కృషి చేస్తుండడం అభినందనీయం.

-రచయిత, కడియాల రామమోహన్‌రాయ్

రచనల్లో వివక్ష తగదు



ఏ రచయితైనా తనకు తెలిసిన తన ప్రాంతానికి చెందిన దాన్ని బలంగా రాయగలడు. అలాంటి రచనల పట్ల వివక్ష చూపడం ఎంతవరకు సమంజసం? అది సరైన తీరు కాదు. సమాజ హితం కోసం చేసే రచనలను ఓన్ చేసుకుంటేనే జాతీయ, అంతర్జాతీయ స్థాయికి చేరుతాయి. కన్యాశుల్కం ప్రభావం నేటికీ ముస్లిం సమాజంలో వుంది. మెహర్ రూపంలో అరబ్ షేక్‌లకు చిన్నపిల్లలనిచ్చి పెళ్లి చేస్తున్నారు. దానిని సంస్కరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

-సలీం, సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత

నాటి సమస్యలకు ప్రతిరూపమే కన్యాశుల్కం

రెండో సదస్సులో డాక్టర్ తూమాటి సంజీవరావు

భాషను సుసంపన్నం చేసుకోవాలి : అబ్దుల్ వాహెద్

విశాఖపట్నం, ఆగస్టు 26, (ఆంధ్రజ్యోతి): నాటి సమాజంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలకు ప్రతిరూపమే 'కన్యాశుల్కం' అని ప్రముఖ రచయిత డాక్టర్ తూమాటి సంజీవరావు అన్నారు. గురజాడ కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయ ఉత్సవాలను విశాఖలోని ఏయూ ప్లాటినమ్ జూబ్లీ గెస్ట్ హౌస్‌లో నిర్వహించారు. మొదటి రోజు రెండో సదస్సుకు అధ్యక్షత వహించిన సంజీవరావు మాట్లాడుతూ అప్పటి సమాజంలో ప్రధానంగా ఉన్న సమస్యలను, నాటి పరిస్థితులను, భవిష్యత్ పరిణామాలను ఊహిస్తూ అద్భుతంగా కన్యాశుల్కం నాటకాన్ని గురజాడ అప్పారావు తీర్చిదిద్దారన్నారు. అదే సమయంలో వ్యవహారికి భాషను సృష్టించాలన్న ఉద్దేశంతోనే ఈ నాటకంలో జొప్పించారన్నారు. సాహిత్య, స్వరూప, స్వభావాలను తెలుసుకోవడానికి నాటకమే కీలకమన్న విషయాన్ని ఈ నాటకం ద్వారా తెలుసుకోవచ్చన్నారు. వ్యవహారిక భాషతోనే సాధారణ ప్రజల్లోకి తీసుకెళ్లగలమన్న విషయాన్ని ఆయన ముందే గ్రహించారన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న తూమాటి సంజీవరావు

ప్రముఖ రచయిత అబ్దుల్ వాహెద్ కన్యాశుల్కంలో ఉర్దూ పదాలపై పత్ర సమర్పణ చేసి మాట్లాడారు. సంతలో సామాన్లు అన్న పదం నుంచే కన్యాశుల్కంలో ఉర్దూ పదాలు మొదలయ్యాయన్నారు. కిరస్థానం వంటి అనేక పదాలు ఉర్దూ నుంచి తీసుకున్నవేనన్నారు. భాషను భాషగానే భావించి వినియోగించుకోవాలన్న విధానానికి గురజాడ ఆజ్యం పోశారన్నారు. ఎన్ని పదాలనైనా చేర్చుకోగలిగే అన్నింటినీ చేర్చుకుని భాషను సుసంపన్నం చేసుకోవాలన్నారు. వివిధ సముదాయాల మధ్య సత్సంబంధాలకు భాష ఎంతగానో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ఆ రోజుల్లోనే గురజాడ ఇటువంటి విధానానికి ఆజ్యం పోశారన్నారు. గుజరాత్-తెలుగు తులనాత్మకపత్రం సమర్పించిన మహేశ్ చంపక్‌లాల్ మాట్లాడుతూ 1888లో కన్యావిక్రయ పేరుతో ఆనాటి రోజుల్లో ప్రధానంగా ఉన్న చిన్నారుల వివాహాలపై కేశవలాల్ హరి విఠల్‌దాస్ రాశారన్నారు. వృద్ధులకు చిన్నారులను విక్రయించి వివాహం జరిపించడంపై ఆయన అందులో తన వాగ్బాణాలను ఎక్కుపెట్టారన్నారు. కన్యాశుల్కం నాటకాన్ని ఇతర భాషాల్లోకి అనువదించేటప్పుడు అదే రిథమ్ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రముఖ రచయిత అట్టాడ అప్పలనాయుడు మాట్లాడుతూ ఆధునిక సాంస్కృతిక, సాహిత్య భావజాలం పరిచయమయ్యాక గురజాడ అందుకున్నారన్నారు. అధునికత వేయబోయే వెర్రితలలను కూడా ఆయన ముందుగానే గ్రహించి వాటిని కూడా కన్యాశుల్కంలో సవివరంగా ప్రస్తావించారన్నారు. గురజాడ ఆధునికతను అర్థం చేసుకోకపోవడం వల్ల కొంతమంది ఆయనపై విమర్శలు చేశారన్నారు. వ్యవస్థలో మార్పు రానంత వరకు ఎంతకాలమైనా కన్యాశుల్కం బతికే ఉంటుందన్నారు. గుండాన జోగారావు మాట్లాడుతూ కొత్తతరం రచయితలపై గురజాడ ప్రభావం ఎంతగానో ఉందన్నారు. రచయిత మంచి పాఠకుడిగా ఉండాలన్నది ఆయన కథల్లో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. వీఎస్‌ఆర్‌ఎస్ సోమయాజులు మాట్లాడుతూ వ్యవహారిక భాషా వికాసానికి గిడుగు, గురజాడ, కందుకూరి వంటివారు ఎంతగానో ప్రయత్నించారన్నారు. నవయుగ వైతాళికుడు అన్న గౌరవాన్ని పొందడం సాధారణ విషయం కాదన్నారు. వ్యవహారిక భాషను తల్లితో పోల్చిన ఏకైక వ్యక్తి గురజాడ అని కొనియాడారు. అభివృద్ధికి, సామాజిక చైతన్యానికి వేగుచుక్కగా గురజాడ చరిత్రలో నిలిచిపోతారన్నారు. డాక్టర్ శిరీషకుమార్ మాట్లాడుతూ సామాజిక సమస్యలను కన్యాశుల్కం నాటకంలో ఎత్తిచూపడమే కాకుండా, భవిష్యత్ మార్పులను కూడా అందులో చూపించారన్నారు. మానాపురం రాజా చంద్రశేఖర్ మాట్లాడుతూ అభ్యుదయవాదిగా, ఆదర్శవాదిగా, స్త్రీవాదిగా బహుముఖాల్లో గురజాడ తన రచనల్లో దర్శనమిచ్చాడన్నారు. అభ్యుదయ, ఆదర్శభావాలకు ప్రతీకగా తీసుకుని పలు పాత్రలను కన్యాశుల్కంలో విశ్లేషణాత్మకంగా పెట్టారనన్నారు. గురజాడ కలం బలమైనదని, ఆయన బాట ప్రపంచస్థాయి రచయితలపై కూడా ఎంతగానో ప్రభావం చూపిందన్నారు. 125 ఏళ్లైనా కన్యాశుల్కం నాటకం బతికే ఉందంటే ఆయన వేసిన బాటే కారణమన్నారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తలను మొజాయిక్ సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో సన్మానించారు.

పరిశుభ్రత పనుల్లో నేను సైతం..

ప్లాట్‌ఫాం శుభ్రం పనుల్లో డీఆర్‌ఎం

కార్మికులు, ఉద్యోగులతో కలిసి నిర్వహణ



ప్లాట్‌ఫాం శుభ్రం చేస్తున్న డీఆర్‌ఎం

విశాఖపట్నం: తూర్పుకోస్తారైల్వే వాల్తేరు డివిజన్ నిర్వహిస్తున్న స్వచ్ఛ పక్వాడా పక్షోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా శనివారం జరిగిన పరిశుభ్రత, పారిశుధ్య పనుల్లో వాల్తేరు డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ ముకుల్ శరణ్ మథుర్ పాల్గొన్నారు. స్టేషన్‌లోని పారిశుధ్య కార్మికులు, ఉద్యోగులతో కలిసి ఒకటో నంబరు ప్లాట్‌ఫాంలో పరిశుభ్రత పనులతోపాటు స్టేషన్ పరిసర ప్రాంతాల్లో చెత్త చెదారం ఎత్తివేసే పనుల్లో భాగస్వాములయ్యారు. అనంతరం స్టేషన్‌లోని దాబా, ఫుడ్ ప్లాజాల లో ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. స్టేషన్‌తో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రయాణికులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు.

వచ్చే నెల ఒకటి నుంచి రైళ్ల పునరుద్ధరణ

విశాఖపట్నం: ఇటీవల ఒడిశాలో కురిసిన భారీ వర్షాల కారణంగా తూర్పుకోస్తారైల్వే పరిధిలోని టిట్లాగర్, రాయగడ సెక్షన్‌లో కూలిన రైల్వే వంతెన పునర్నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో ఆగస్టు నెలాఖరు వరకు పలు రైళ్లు రద్దు చేసిన సంగతి తెలిసిందే. అయితే వీటిలో కొన్ని రైళ్లను పునరుద్ధరించనున్నారు. సెప్టెంబర్ ఒకటి నుంచి ఒక్కొక్కటిగా ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు చేపట్టారు. వీటిలో సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి టాటా-యశ్వంత్‌పూర్ (12889), రెండో తేదీ నుంచి హటియా-బెంగళూరు కంటోన్మెంట్ (18637), మూడో తేదీ నుంచి హటియా-యశ్వంత్‌పూర్ (12835), నాలుగో తేదీ నుంచి యశ్వంత్‌పూర్-టాటా (12890), హటియా-ఎర్నాకులం (22837), ఐదు నుంచి బెంగళూరు క్యాంట్-హటియా (18638), ఆరు నుంచి యశ్వంత్‌పూర్-హటియా (12836), అసన్సోల్-చెన్నై (12376), ఏడు నుంచి ఎర్నాకులం-హటియా (22838), టాటానగర్-యశ్వంత్‌పూర్ (18111), తొమ్మిది నుంచి చెన్నై-అసన్సోల్ (12375), పదో తేదీ నుంచి యశ్వంత్‌పూర్-టాటానగర్ (18112) ఎక్స్‌ప్రెస్ రైళ్లు తిరిగి అందుబాటులోకి రానున్నాయి.

సెప్టెంబరు నెలాఖరు వరకు రద్దైన రైళ్లు

దుర్గ్-విశాఖ-దుర్గ్ (58529/58530), సంబల్‌పూర్-కోరాపుట్-సంబల్‌పూర్ ((58301/58302), రూర్కెలా-కోరాపుట్-రూర్కెలా (18107/18108), దుర్గ్-జగదల్‌పూర్-దుర్గ్ (18211/18212) పాసింజర్ రైళ్లను సెప్టెంబరు 30వ తేదీ వరకు రద్దు చేశారు.

కాగా బిలాస్‌పూర్-తిరుపతి-బిలాస్‌పూర్ (17481/17482) ఎక్స్‌ప్రెస్‌ను వయా రాయపూర్, గోండియా, బల్లార్ష, విజయవాడ మీదగా మళ్లింపు మార్గంలో రాకపోకలు సాగిస్తాయి.

క్రాంతికుమార్ అజేయ సెంచరీ..గాజువాక గ్రీన్స్ విజయం

విశాఖపట్నం (స్పోర్ట్సు): వీడీసీఏ నిర్వహిస్తున్న తొలి డివిజన్ లీగ్ టోర్నీలో భాగంగా శనివారం జింక్ గ్రౌండ్‌లో జరిగిన మ్యాచ్‌లో గాజువాక గ్రీన్స్ తొమ్మిది వికెట్ల తేడాతో వైజాగ్ వెటరన్స్‌పై ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన వైజాగ్ వెటరన్స్ 31.2 ఓవర్లలో 149 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన గాజువాక గ్రీన్స్ కేవలం 15.1 ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యాని ఛేదించింది. ఎస్.క్రాంతికుమార్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో అజేయ సెంచరీ (106) సాధించాడు.

అక్షిత హోటల్‌ను సీజ్ చేసిన రెవెన్యూ సిబ్బంది

కూర్మన్నపాలెం: జీవీఎంసీ 58వ వార్డు కూర్మన్నపాలెం ప్రధాన రహదారిలో అనధికారికంగా నిర్మించిన అక్షిత హోటల్‌ను రెవెన్యూ సిబ్బంది, పోలీసులు కలిసి సీజ్ చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఈ హోటల్‌ను సీజ్ చేసినట్టు సిబ్బంది తెలిపారు. గతంలో ఈ హోటల్ నిర్మాణానికి సంబంధించిన ఉదంతాన్ని 'ఆంధ్రజ్యోతి' వెల్లడించింది. స్పందించిన అధికారులు ముందుగా హోటల్ చుట్టూ ఉన్న ప్రహరీ నిర్మాణాన్ని తొలగించారు. అయినప్పటికీ అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ



హోటల్ యజమానులు వ్యాపారం కొనసాగిస్తుండడంతో అధికారులు శనివారం ఈ హోటల్‌ను సీజ్ చేశారు.

అప్పన్న సేవలో హైకోర్టు న్యాయమూర్తి

సింహాచలం: వరాహలక్ష్మీనృసింహస్వామిని శనివారం ఉమ్మడి తెలుగు రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తి సీవీ నాగార్జునరెడ్డి దర్శించుకున్నారు. న్యాయమూర్తికి ఆలయ కార్యనిర్వాహణాధికారి కోడూరి రామచంద్రమోహన్ ఆహ్వానం పలికారు. ఆలయ కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకున్న న్యాయమూర్తి గోత్రనామాలతో అంతరాలయంలో అర్చకులు పూజలు చేసి శేషవస్త్రాన్ని పర్యవేట్టంగా చుట్టారు. గోదాదేవి అమ్మవారి దర్శనం అనంతరం పండితులు వేదాశీర్వచనాలీయగా అధికారులు స్వామివారి ప్రసాదాలను అందజేశారు.



కప్పస్తంభం వద్ద నాగార్జునరెడ్డి

జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు ప్రారంభం

సీతంపేట: రామాటాకీస్ రోడ్డు డాక్టర్ అంబేద్కర్ భవన్ ఎదురుగా గల ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆస్పత్రిలో 32వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు జిల్లా ఆంధత్వ నివారణ సంస్థ, ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. సూపరింటెండెంట్ డాక్టర్ వీవీఎల్ నరసింహారావు పర్యవేక్షణలో నిర్వహిస్తున్న పక్షోత్సవాల్లో భాగంగా శనివారం ఆస్పత్రి వైద్యులచే నేత్రదానంపై అవగాహన సమావేశం నిర్వహించారు.ా ఈ సందర్భంగా ఆసుపత్రిలో గల హాలు వైద్యులతో నేత్రదానంపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు కెవీవీ సత్యనారాయణ, జీవీ ప్రసాద్, టి.వాణిశ్రీ నేత్రదానం ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.











తెలుగు తేజానికి ఘన స్వాగతం




ఉపరాష్ట్రపతిగా తొలిసారిగా విజయవాడ గడ్డపై అడుగుపెట్టిన వెంకయ్య బెజవాడలో అపూర్వ స్వాగతం లభించింది. గన్నవరం విమానాశ్రయం నుంచి పౌరసన్మానం నిర్వహించిన వెలగపూడి వరకూ 23 కిలోమీటర్ల మేర రోడ్లకిరువైపులా విద్యార్థులు, ప్రజలు బారులుతీరారు. వెంకయ్యనాయుడు ఉదయం 8.40గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు సీఎం చంద్రబాబు నాయుడు, గవర్నర్ ఈఎల్ నరసింహన్‌తో పాటు మంత్రులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఓపెన్ టాప్ జీప్‌పై సీతమ్మ పాదాల వరకు ర్యాలీగా వెళ్లారు. దారి పొడవునా విద్యార్థులు స్వాగతం పలికారు. అక్కడ నుంచి ప్రత్యేక వాహనంలో వెంకయ్యనాయుడు, చంద్రబాబు, గవర్నర్ నరసింహన్‌లు సచివాలయానికి వెళ్లారు. ఘన స్వాగతంలో భాగంగా ప్రత్యేక కళాప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాదాపు మూడు గంటల సేపు వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. నగరంలో ఎక్కడ చూసిన ట్రాఫిక్ స్తంభించింది.


వెంకయ్య నాయుడుని ఆశీర్వదిస్తున్న టీటీడీ వేదపండితులు


మెమెంటో అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ


డప్పుమేళాలతో స్వాగతం


థింసా నృత్యాలతో స్వాగతం


భారీ జెండాలతో అట్టహాసంగా...


ర్యాలీలో హైలెట్ వినాయక వేషధారణ

భూగర్భ కేబుల్‌కు గ్రీన్ సిగ్నల్

... మొదటి పేజీ తరువాయి

విద్యుద్దీపాలను ఏర్పాటు చేసింది. తుఫాన్‌లకు, గాలులకు విద్యుత్ తీగలు తెగిపోయి, సరఫరా నిలిచిపోతున్నందున...ఆ కేబుళ్లను భూగర్భంలో వేయాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. రాష్ట్రంలో ఇదే మొదటి ప్రాజెక్ట్. వీటికి నిధులు ఇవ్వడానికి ప్రపంచ బ్యాంకు ముందుకు వచ్చింది. ఆ ప్రతిపాదనలు ఇప్పుడు కార్యరూపం దాల్చాయి. విశాఖపట్నంలోని తీర ప్రాంతంలో భూగర్భ విద్యుత్ కేబుళ్లు వేయడానికి రూ.720 కోట్ల వ్యయం అవుతుందని ప్రపంచ బ్యాంకుకు ఏపీఈపీడీసీఎల్ ప్రతిపాదించింది. వీటిని నాలుగు దశల్లో పనులు చేపడతామని ప్రణాళిక సమర్పించింది. టెండర్లు పిలవగా రెండు రోజుల క్రితమే కొన్నింటిని ఖరారు చేశారు. విశాఖపట్నంలో మొత్తం 80 విద్యుత్ సబ్ స్టేషన్లు వుండగా వాటిలో 23 కవర్ చేస్తున్నారు. మొదట రెండు ప్యాకేజీలకు టెండర్లు పిలవగా మొదటి ప్యాకేజీని రూ.223.18 కోట్లతో విజయ కంపెనీకి, రెండో ప్యాకేజీని రూ.229.4 కోట్లతో ఎల్‌అండ్‌టీ కంపెనీకి ఖరారు చేశారు. ఇంకా మూడు,, నాలుగు ప్యాకేజీలను ఖరారు చేయాల్సి వుంది. టెండర్లు దక్కించుకున్న సంస్థ పనులు ప్రారంభించిన తరువాత 18 నెలల్లో వాటిని పూర్తి చేయాల్సి వుంటుంది.

ఎలా వేస్తారంటే...?

భూ గర్భంలో 1.2. మీటర్ల లోతున, మీటరు వెడల్పున గొయ్యి తవ్వి మూడు రకాల కేబుళ్లు వేస్తారు. అందులో 33 కేవీ, 11 కేవీ, ఎల్‌టీ కేబుళ్లు వుంటాయి. రహదారులకు రెండు వైపుల వుండే ఫుట్‌పాత్‌లను తవ్వి ఈ కేబుళ్లు వేస్తారు. ఫుట్‌పాత్‌లు లేనిచోట రోడ్డుపై గొయ్యి తవ్వి అందులో కేబుల్ వేస్తారు. కేబుల్ పనులు పూర్తయిన తరువాత ఇక ఆ ప్రాంతంలో విద్యుత్ స్తంభాలు వుండవు. తీసేస్తారు. అంటే పైన వేలాడే విద్యుత్ తీగలు కనిపించవు.

ప్రయోజనం ఏమిటంటే..?

స్తంభాలకు తీగలు వేలాడదీయడం వల్ల గాలులకు అవి తెగిపోయి విద్యుత్ సరఫరా నిలిచిపోతోంది. ప్రమాదాలు జరుగుతున్నాయి. పునురుద్ధరణకు సమయం పడుతోంది. వ్యయం అవుతోంది. భూగర్భ కేబుల్ వల్ల ఎటువంటి గాలులు వీచినా, తుఫాన్లు వచ్చినా ఇబ్బంది వుండదు. విద్యుత్ సరఫరాను నిలిపేయాల్సిన అవసరం వుండదు. అంటే వర్షం పడితే కరెంట్ పోయే పరిస్థితులు భవిష్యత్తులో వుండవు.

ఆర్‌ఎంయూలతో నిరంతర సరఫరా

రోడ్డుకు ఇరువైపులా భూగర్భ కేబుళ్లు వేస్తారు. వీటికి కొన్నిచోట్ల 'రింగ్ మెయిన్ యూనిట్స్'(ఆర్‌ఎంయూ)లు ఏర్పాటు చేస్తారు. వీటితో ఆస్పత్రులు, ప్రముఖ కార్యాలయాలను అనుసంధానం చేస్తారు. ఏదైనా పొరపాటు జరిగి ఒకవైపు విద్యుత్ సరఫరా నిలిచిపోతే, రెండో వైపు లైను ద్వారా ఆర్‌ఎంయూల సాయంతో ఆస్పత్రులకు విద్యుత్‌ను సరఫరా చేస్తారు. వీటిని 500 కె.వి., 1000 కె.వి. ట్రాన్స్‌ఫార్మర్లకు అనుసంధానం చేయడం వల్ల నిరంతర సరఫరాకు వీలవుతుంది. వీటిని మినీ సబ్‌స్టేషన్లగాను వ్యవహరిస్తారు.

గృహాలకు ఎలా కనెక్షన్..?

ఇకపై నగరంలో గృహాలకు విద్యుత్ కనెక్షన్ కావాలంటే... స్తంభం నుంచి తీగలు లాగాల్సిన అవసరం వుండు. రోడ్డు పక్కన 'పిల్లర్ బాక్సులు' ఏర్పాటు చేసకుంటూ వెళతారు. వాటిలో కొన్నింటిని అపార్ట్‌మెంట్ల దగ్గర కూడా పెడతారు. ఎవరికైనా కనెక్షన్ ఇవ్వాలంటే అక్కడి నుంచి ఇస్తారు.

ప్యాకేజీలు.. ప్రాంతాలు

వివరాలు	1వ ప్యాకేజీ	2వ ప్యాకేజీ	3వ ప్యాకేజీ	4వ ప్యాకేజీ
విలువ	రూ.223.18 కోట్లు	రూ.229.4 కోట్లు	రూ.150 కోట్లు	రూ.114 కోట్లు
సబ్ స్టేషన్లు	ఎంవీపీ కాలనీ, శివాజీపాలెం, పెదవాల్తేరు, ఆర్‌సీడీ ఆస్పత్రి, కింగ్‌జార్జి ఆస్పత్రి, సిరిపురం	పాండురంగాపురం, రామకృష్ణా బీచ్, రామ్‌నగర్, విద్యుత్ శాఖ, టీఎస్‌ఆర్‌కాంప్లెక్స్, దొండపర్తి ఇండోర్, సీఎంఆర్ సెంట్రల్	కొత్త రోడ్డు, పోర్టు సబ్‌స్టేషన్, పోలీస్ బ్యారెక్స్, అవుటర్ హార్బర్, వెంకటేశ్వరమెట్ట, చిత్రాలయ, సరస్వతి పార్కు	రుషికొండ, ఎండాడ, ఆదిభట్లనగర్
33 కె.వి.	33.06 కి.మీ.	36 కి.మీ.	30 కి.మీ.	10 కి.మీ.
11 కె.వి.	82.87 కి.మీ.	76 కి.మీ.	40 కి.మీ.	72 కి.మీ.
ఎల్‌టీ	160 కి.మీ.	130 కి.మీ.	80 కి.మీ.	85 కి.మీ.

సిట్ గడువు రెండు నెలలు పెంపు?

రేపటితో ముగియనున్న కాలపరిమితి

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

విశాఖ భూ కుంభకోణం దర్యాప్తునకు ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)కు విచారణ గడువు సోమవారంతో ముగియనుంది. మరో రెండు నెలలు గడువు అవసరమని సిట్ ముఖ్య అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ పదిహేను రోజుల కిందటే ప్రభుత్వానికి లేఖ రాశారు. కానీ శనివారం సాయంత్రం వరకు ప్రభుత్వం నుంచి ఎటువంటి ఉత్తర్వులు వెలువడలేదు. వాస్తవానికి విశాఖ గ్రామీణ, భీమిలి మండలాల్లో రెవెన్యూ రికార్డుల్లో కొందరు ఉద్యోగులు ట్యాంపరింగ్‌కు పాల్పడినట్టు గుర్తించిన జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జేసీ సృజన ఆయా మండలాల్లో జరిగిన భూ రికార్డుల ట్యాంపరింగ్‌పై విచారణకు ఆదేశించారు. విశాఖ గ్రామీణ మండల తహసీల్దార్ మజ్జి శంకరరావును సిట్ వేయకముందే కొమ్మాది, మధురవాడ వన్‌బీ రికార్డుల ట్యాంపరింగ్ ఆరోపణలపై సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే.. కాగా ఇది ఒక్క రెండు మండలాల్లోనే కాదు, నగర పరిధిలోని మరో 8 తహసీల్దార్ల కార్యాలయాల పరిధిలో అక్రమాలు జరిగినట్టు అధికారులకు ఫిర్యాదులు అందాయి. దీనిపై అన్ని వర్గాలు విచారణకు డిమాండ్ చేయడంతో ప్రభుత్వం జూన్ నెలలో విశాఖ భూ కుంభకోణం ఆరోపణలపై సిట్‌ను నియమిస్తూ జూన్ 28 వరకు విశాఖ కలెక్టరేట్‌లో జిల్లాలో 43 మండలాలకు చెందిన భూ సమస్యలపై సుమారు 3,456 ఫిర్యాదులు స్వీకరించారు. సుమారు 15 రోజుల పాటు పిర్యాదుల స్వీకరణకే సరిపోయింది. 357 ఫిర్యాదులను రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్, ప్రభుత్వ భూముల కబ్జాపై సిట్ విచారణ ప్రారంభించింది.

రాజీ లేని విచారణ...

వినీత్ బ్రిజ్‌లాల్, నవీన్‌గులాటి, జేసీ సృజన, నగర సీపీ యోగానంద్ పర్యవేక్షణలో సిట్ ఏ చిన్న విషయంలో కూడా రాజీ లేకుండా విచారణ కొనసాగిస్తున్నారు. దీంతో గడువు సమీపిస్తున్నా కేవలం పది శాతం కేసులు మాత్రమే విచారణ పూర్తిచేయగలిగారు. తొలుత ఆరుగురు డీఎస్‌పీలతో కూడిన బృందాలతో ఫిర్యాదులపై క్షేత్రస్థాయి విచారణ జరిపిన సిట్ విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుంచి మరో ముగ్గురు డీఎస్‌పీలను, 18 మంది సీఐలను విచారణ బృందంలోకి తీసుకున్నా ఫలితం లేకపోయింది. సిట్ ముఖ్య అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించడమే కాకుండా పూర్తి వివరాలు రాబట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో ప్రభుత్వం సిట్‌కు ఇచ్చిన రెండు నెలల గడువు దగ్గర పడినా కేవలం 120 వరకు ఫిర్యాదులను మాత్రమే పరిశీలించి, విచారణ పూర్తి చేయగలిగారు. వాస్తవానికి గడువు సమీపిస్తున్నా ఫిర్యాదులు కొండలా కనిపిస్తుండడంతో ఎక్కడా రాజీ పడకుండా విచారణ సాగించాలంటే మరో రెండు నెలల గడువు సిట్‌కు అవసరమని ముఖ్య అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ ఇప్పటికే ప్రభుత్వానికి లేఖ రాశారు. సోమవారంతో 60 రోజుల విచారణ గడువు పూర్తవుతుండడంతో గడువు పొడిగింపు ఉత్తర్వులు ఎప్పడు వెలువడుతాయా..? అని సర్వత్రా ఆసక్తి నెలకొంది. మరోవైపు ప్రభుత్వం ఇచ్చిన విచారణ గడువు ఆఖరి రోజు వరకు సాధ్యమైనంతవరకు ఎక్కువ ఫిర్యాదులు విచారణ పూర్తిచేస్తామని సిట్ అధికారులు అంటున్నారు.

సెలవులు తీసుకోకుండా...

వినాయకచవితి రోజు మినహా ఏలేరు అతిథి గృహంలో సిట్ కార్యాలయం ప్రారంభించిన నాటి నుంచి ఆదివారం కూడా సిట్ అధికారుల బృందం విచారణ కొనసాగించారు. అయితే కనీసం పదిశాతం కూడా విచారణ పూర్తికాలేదు. ఈ పరిస్థితుల నేపథ్యంలో భూ సంబంధిత ఫిర్యాదులపై తమకు న్యాయం జరగుతుందని భావించి సిట్‌కు ఫిర్యాదు చేసిన ప్రతిఒక్కరూ విచారణ గడువు పొడిగింపుపై ఆశతో ఎదురు చూపులు చూస్తున్నారు. మరోవైపు అధికారులు కూడా విచారణ గడువు మరికొద్దిరోజులపాటు పొడిగిస్తూ సోమవారం సాయంత్రానికి ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడుతాయని భావిస్తున్నారు.

సిటీ డైరీ

- ఉదయం 9:30 గంటలకు ఏయూ ప్లాటినమ్ జూబ్లీ అతిథి గృహంలో గురజాడ కన్యాశుల్కం నాటకంపై జాతీయ చర్చాగోష్ఠి ప్రారంభం
- ఉదయం 9:45 నిమిషాలకు అక్కయ్యపాలెం ఎన్‌టీ స్కూలులో టంగుటూరి ప్రకాశం పంతులు 146వ జయంతి సభ
- సాయంత్రం నాలుగు గంటలకు విశ్వప్రియ ఫంక్షన్ హాలు ఎదురుగా బీచ్‌రోడ్డులో రహదారి భద్రతపై అవగాహన
- సాయంత్రం ఐదున్నర గంటలకు ఏయూ అసెంబ్లీ హాలులో కన్యాశుల్కం సంక్షిప్త నాటక ప్రదర్శన
- సాయంత్రం ఆరు గంటలకు సాగర్‌నగర్ ఇస్కాన్ టెంపుల్‌లో శ్రీకృష్ణ లీలలపై ఆధ్యాత్మిక ప్రసంగం

టెక్‌హబ్‌లో రెండు భారీ కంపెనీలు

... మొదటి పేజీ తరువాయి

కల్పించవచ్చు. ఇక్కడ ప్లగ్ అండ్ ప్లేతో స్పేస్‌ను ఆశించామని, అయితే అనివార్య కారణాల వల్ల స్థలం మాత్రమే ఇచ్చారని, మిగిలిన మౌలిక వసతులన్నీ తామే సమకూర్చుకోవలసి వుందని పాత్ర సీఈఓ ముక్కవల్లి లక్ష్మి 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. ఇక్కడ ఈ ఏడాది చివరకు గాని, జనవరి 2018లో గానీ కార్యకలాపాలు ప్రారంభిస్తామని, దశల వారీగా రెండు వేల మందికి ఉపాధి కల్పించాలనే ప్రతిపాదన వుందన్నారు. అలాగే డబ్ల్యుఎన్‌ఎస్ కూడా తనకు కేటాయించిన రెండు అంతస్థుల్లో రెండు వేల మందికి ఉపాధి కల్పించనుంది. టెక్ హబ్ ఎదురుగా వున్న విప్రో తన ఆర్థిక మండలిలో ఐదు వేల మందికి ఉపాధి కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి భరోసా ఇచ్చింది. ఈ లెక్కన చూసుకుంటే ఒక్క సత్యం సెంటర్‌లోనే కొత్తగా తొమ్మిది వేల మందికి ఐటీ రంగంలో ఉపాధి కలగనుంది.

దినఫలాలు


అదృష్టసంఖ్యలు: 1, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. పెట్టుబడులు లాభిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



మిథునరాశి: (మే21-జూన్21): పరిశ్రమలు, వ్యవసాయం, రిటైల్ రంగాల వారికి ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. వృత్తి, వ్యాపారాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి శుభప్రదం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంకల్పం నెరవేరుతుంది. స్టేషనరీ, ఏజెన్సీలు, రవాణా, విద్యా సంస్థలకు చెందిన వారు సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల కోసం విలువైన కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రయాణాలు, చర్చలకు సంబంధించి ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విద్యార్థులు ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పొదుపు పథకాలు, పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సినీ, రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సినీ, రాజకీయ రంగాల వారు గౌరవ మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో సత్ఫలితాలు సాదిస్తారు. ప్రముఖును కలుసుకుంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది. సహకార సంఘాలు, యూనియన్‌లకు చెందిన పనుల్లో లక్ష్యాలు సాధిస్తారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఇంక్రిమెంట్లు అందుకుంటారు. వ్యాపార రంగంలోని వారికి ఆర్థికంగా లాభిస్తుంది. పింఛన్, బీమా, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. రుణ ప్రయత్నాల్లో పెద్దల సహకారం లభిస్తుంది.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వేడుకలు, శుభకార్యాల్లో కీలక పాత్ర పోషిస్తారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. న్యాయం, బోధన, కమ్యూనికేషన్ రంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

రంగులు అద్దండి



టంగ్ ట్విస్టర్స్

1. She saw Sherif's shoes on the sofa. But was she so sure she saw Sherif's shoes on the sofa?
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3. Rhys watched Ross switch his Irish wristwatch for a Swiss wristwatch.

సూక్తి

ఆయుధాలతో
గెలవలేని దాన్ని,
చిరునవ్వుతో
గెలవగలం.
- ఎమర్సన్


జంబ్లింగ్ వర్డ్స్

1. VFIE ▸ ....
2. BSTE ▸ ....
3. TYCI ▸ ....
4. KTEI ▸ ....

జంతర్‌మంతర్

1. స్వవంభా ▸ ....
2. నంపీడ ▸ ....
3. విర్ణంస్తీ ▸ ....
4. ర్లనిక్ష్యం ▸ ....

బొమ్మ గీయండి



పదకొండేళ్లకే నవలా రచన



చిన్నారుల ఆలోచనలన్నీ.. పుస్తకాలు, స్కూలు, స్నేహితులు, ఆటలు వీటి చుట్టూనే తిరుగుతుంటాయి. పదకొండేళ్ల అమ్మాయి ఆ పరిధి దాటి ఓ పుస్తకం రాయాలని ఆలోచిస్తే? నిత్య జీవితంలో తారసపడిన మనుషులనే 'పాత్రలు' (క్యారెక్టర్లు)గా మలుచుకుంటే? వీడియోగేమ్‌లోని ఓ రాక్షస రూపమే 'విలన్'గా ఊహించుకుంటే?

'నేను పుస్తకాలు ఎక్కువగా చదువుతుంటాను. పుస్తకాలు నా ఆలోచనలను విస్తృతం చేశాయి. ఎన్నో కొత్త కొత్త విషయాలు తెలిశాయి. ఇక కాల్పనిక నవలలు నాకో మరో కొత్త లోకాన్ని పరిచయం చేశాయి. అవన్నీ నాపైన ప్రభావం చూపాయి. ఒకానొక సమయంలో నేను ఓ కథ రాయాలని నిశ్చయించుకున్నాను. నా ఆలోచనలను ఎప్పటికప్పుడు డైరీలో రాసుకునేదాన్ని. నా స్నేహితులు, ఇంకా మా చుట్టుపక్కలవాళ్లు, బంధువులు ఇలా ఎంతోమందిని స్ఫూర్తిగా తీసుకుని క్యారెక్టర్లను డిజైన్ చేసుకుంటూ వచ్చాను. నా ఇష్టాన్ని గమనించిన నాన్న నాకో కంప్యూటర్ కొనిచ్చాడు. నా మైండ్‌లో ఏ ఆలోచన వచ్చినా.. వెంటనే దాన్ని టైప్ చేసేదాన్ని. దాన్నంతా ఓ కథ రూపానికి తీసుకు వచ్చాను. ఎడిటింగ్‌లో అమ్మ నాకు సాయం చేసింది. మొత్తానికి 185 పేజీల నవలగా అది రూపొందింది. అదే 'కైరోస్- ద పర్‌సెప్షన్'. 'ఎడ్యుక్రియేషన్స్' నా నవలను పబ్లిష్ చేసింది. పుస్తకంతో పాటు, 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్, ఆథర్' అనే బిజినెస్ కార్డు కూడా ప్రింట్ చేశారు. పుస్తకం అచ్చయిన ఆనందం కంటే ఆ బిజినెస్ట్ కార్డుపై నా పేరు చూసుకున్నప్పుడు మరెంతో ఆనందం కలిగింది. త్వరలోనే ఈ పుస్తకానికి సీక్వెల్ కూడా తీసుకు రావాలని అనుకుంటున్నాను'

- శ్రద్ధ

చిన్నారుల కోసం 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్' అనే పదకొండేళ్ల చిన్నారి ఒక నవల రాసింది. తన తోటి స్నేహితులు, తాను చూసిన మనుషులే ఈ నవలలో పాత్రలుగా ప్రాణం పోసుకున్నారు. తన తొలి పుస్తకానికి 'కైరోస్- ద పర్‌సెప్షన్' అని పేరు పెట్టింది. 'కైరోస్' అనేది గ్రీకు పదం. 'ఏదో ఒకటి చేయడానికి ఇదే మంచి సమయం' అని ఆ పదానికి అర్థం. కేవలం నాలుగున్నర నెలల్లోనే శ్రద్ధ ఈ నవల రాసింది. బెంగళూరులో నివాసముండే శ్రద్ధకు పుస్తకాలు చదవడమంటే ఎంతో ఇష్టం. అన్నం తినే సమయంలో కూడా జామ్, కెచప్, పికిల్ సీసాలపై ఉండే లేబుళ్లను చదువుతుంది. అందులో ఏమేం 'పదార్థాలు' వాడతారో తెలుసుకుంటుంది. భారతదేశపు అతి పిన్న వయస్కురాలైన నవలాకారిణిగా శ్రద్ధను అందరూ అభినందిస్తున్నారు.

పేరు : శ్రద్ధ ఎస్ ఆంగిరస్
స్వస్థలం : బెంగళూరు, కర్ణాటక
అలవాట్లు : పుస్తకాలు చదవడం, రాయడం, పియానో వాయించడం.
ఈ-మెయిల్ : shraddhaaangaras@outlook.com
వెబ్‌సైట్ : shraddhasaangiras.blogspot.in



నవ్వుల్ నవ్వుల్

మంత్రి : నేను మంత్రిని అయ్యాక ఊళ్లో పేదోళ్లు ఎంతో అభివృద్ధి చెందారు.
పీఏ : అవును సార్. ఇంతకుముందు లక్ష మంది పేదోళ్లు ఉండేవాళ్లు. ఇప్పుడు రెండు లక్షలయ్యారు.

ఔనా!



● జీబ్రాలు గంటకు 60 కిలోమీటర్ల వేగంతో పరుగెత్తగలవు.
● ఏ రెండు జీబ్రాల చారలూ ఒకేలా ఉండవు.

పదాలు కనుక్కోండి


i	z	p	p	x	c	k	y	b	h	i	r	o	x	k
w	c	o	l	x	m	l	g	o	k	k	c	m	o	p
w	y	r	g	n	u	h	o	k	u	r	j	o	c	s
g	o	a	e	t	s	d	r	a	j	f	r	o	w	d
r	t	o	m	e	r	x	r	t	k	b	t	y	o	o
a	t	e	d	j	o	x	n	l	e	t	r	m	l	o
n	z	t	k	s	s	n	q	r	a	t	h	f	f	w
d	p	z	v	s	m	n	i	g	h	t	g	o	w	n
m	y	l	s	f	a	a	e	j	v	b	v	w	t	d
a	c	n	l	j	u	b	n	l	u	n	c	h	w	o

basket, brook, cloak, cottage, grandma, hood, hungry, lunch, nightgown, wolf, woods, woodsman



మీకు తెలుసా?

ప్రపంచంలోని పార్లమెంట్ భవనాల్లో ఐస్‌లాండ్‌లోది అత్యంత ప్రాచీనమైంది. దీన్ని క్రీ.శ. 930లో నిర్మించారు.



చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ
వాలులో లేను
లతలో ఉన్నా కానీ
గీతలో లేను
నదిలో ఉన్నా కానీ
మదిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. FIVE 2. BEST 3. CITY 4. KITE

జంతర్‌మంతర్ : 1. స్వభావం 2. పీడనం 3. విస్తీర్ణం 4. నిర్లక్ష్యం

చెప్పగలరా? : పాలన

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16
విశాఖ సిటీ
ఆదివారం 27 ఆగస్ట్ 2017

తిరుమల సమాచారం



వసతి గదులు: రూ.500: అక్టోబర్ 23 నుంచి డిసెంబర్ 25 వరకు ఉన్నాయి.
రూ.100 : అక్టోబర్ 23 నుంచి డిసెంబర్ 25 వరకు ఉన్నాయి.
రూ.50: ఖాళీలు లేవు
శ్రీనివాసమ్: అక్టోబర్ 23 నుంచి డిసెంబర్ 25 వరకు ఉన్నాయి.
రూ.300 దర్శనం: సెప్టెంబర్ 6 నుంచి నవంబర్ 30 వరకు ఉన్నాయి. (మధ్యలో సెప్టెంబర్ 19, 23, 27, 28, 29, 30, అక్టోబర్ 1, 7, 14 తేదీల్లో తప్ప)
రూ.50 దర్శనం: ఖాళీలు లేవు.
ఆర్జిత సేవలు : అక్టోబర్ 27న ఉన్నాయి.
టీటీడీ కల్యాణ మండపం: ఆగస్టు 28, 30, 31, సెప్టెంబర్ 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 15, 16, 17, 19 తేదీల్లో ఖాళీ ఉంది. **-ఎంవీపీకాలనీ**

సిటీ వెదర్

ఉష్ణోగ్రత	గరిష్ఠం	కనిష్ఠం
వాల్తేర్	32.4	26.2
విమానాశ్రయం	34.0	27.0

ఆదివారం ఆకాశం మేఘావృతమై ఉంటుందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం తెలిపింది. వాల్తేర్‌లో గాలిలో తేమ శుక్రవారం ఉదయం 7.30 గంటలకు వాల్తేరులో 75, ఎయిర్ పోర్టులో 77, సాయంత్రం ఐదు గంటలకు వాల్తేర్‌లో 76, ఎయిర్‌పోర్టులో 76 శాతంగా నమోదైంది.

హాట్ కేకులా ఇన్‌స్టెంట్ ఫుడ్



అందుబాటులో రెడీమేడ్ ఫ్రోజెన్ ఫుడ్

సమయం ఆదా, శ్రమ ఉండదని పలువురి ఆసక్తి

వీకెండ్స్‌లో చాలా మంది మొగ్గు

వంట గదిలో గంటల తరబడి పని చేసే రోజులు పోయాయి. ఏ వంటకమైనా నిమిషాల్లో పూర్తయిపోవాలని చాలా మంది భావిస్తున్నారు. కొందరైతే ఇన్‌స్టెంట్ ఫుడ్‌కే మొగ్గు చూపుతున్నారు. అందుకే మార్కెట్‌లో ఇన్‌స్టెంట్ ఫుడ్‌కు డిమాండ్ పెరిగింది. ప్యాకింగ్ ఫుడ్‌ను నేరుగా ఇంటికి తీసుకెళ్లి రెండు నిమిషాల్లో వంట చేసుకునే వారి సంఖ్య పెరుగుతోంది. స్నాక్స్ మొదలు... వెజ్.. నాన్‌వెజ్ ఏదైనా.. రెడీమేడ్ ఫ్రోజెన్ ఫుడ్ అందుబాటులోకి వచ్చింది. క్షణాల్లో వంట సిద్ధమైనా.. ఆరోగ్యానికి దీర్ఘకాలికంగా నష్టం చేస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీకెండ్ అయినా.. చిన్న పార్టీ అయినా.. వంట చేసే ఓపిక లేకున్నా.. వెంటనే ఆశ్రయించే ఫ్రోజెన్ ఫుడ్ గురించి తెలుసుకుందాం. - ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం

హైపర్ మార్కెట్‌కె వెళితే ముందుగా మన దృష్టిని ఆకర్షించేది రంగురంగు ప్యాకింగ్‌లలో ఎక్కువ రోజులు నిల్వ వుండే ఈ ఆహార పదార్థాలే. ఉదయాన్నే ఇంట్లో టిఫిన్ సిద్ధం చేయాలంటే... ముందురోజు రాత్రి మినప్పప్పు నానబెట్టి ఉదయాన్నే గ్రైండ్ చేసి కావలసిన సరుకులు వేసి తయారు చేయాల్సి వుంటుంది. ఈ శ్రమను దూరం చేసేందుకు రెడీ టు కుక్ ప్రొడక్టులు మహిళలను ఇట్టే ఆకర్షిస్తున్నాయి. వారి బడలికను తీర్చే, పని ఒత్తిడి తగ్గించే సాధనాల్లా ఈ ఫ్రోజెన్ ఫుడ్ ఇట్టే ఆకట్టుకుంటున్నది. ఒక వంటకానికి గంట సమయం పడితే.. ఈ ప్యాక్ తెచ్చుకుంటే.. రెండు నిమిషాల్లో నోరూరించే వంటకాన్ని లాగించేయొచ్చు. అందుకే ఒక్కో వంటకం ఇప్పుడు మార్కెట్‌లో వరుసగా వచ్చి చేరుతున్నాయి. ఇడ్లీ రుబ్బు నుంచి ప్రాన్ కర్రీ వరకు మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. ఆయా ఉత్పత్తులు వండుకోవడం క్షణాల్లో పనికావడం, అవి కొనుగోలు చేసిన రోజే వండుకోలేకపోయినా.. సుమారు ఏడాది పాటు నిల్వ వుంచుకునే వెసులుబాటు వుండడంతో అందరి దృష్టిని ఈ ఉత్పత్తులు ఆకర్షిస్తున్నాయి.



ఆరోగ్యానికి దీర్ఘకాలికంగా నష్టమని వైద్య నిపుణుల హెచ్చరిక

ఆదివారం ప్రత్యేకం

నార్త్ నుంచి సౌత్‌కు..



షాపింగ్‌మాల్స్ నిర్వాహకుల మాటలను బట్టి చూస్తే.. ఒకప్పుడు ఈ ప్యాకేజ్డ్ ఫుడ్‌ను నార్త్ ఇండియన్స్ నగరంలో ఎక్కువగా కొనుగోలు చేసేవారని చెబుతున్నారు. కానీ ఇటీవల కాలంలో స్థానికులు ఈ ఆహార ఉత్పత్తులను అధికంగా ఆశ్రయిస్తున్నారని వెల్లడిస్తున్నారు. వీకెండ్‌లో ఇంట్లో వంటలకు ఇష్టపడని అనేక కుటుంబాలు హోటళ్లలో డిన్నర్‌కు ప్రాధాన్యమిస్తున్నాయి. అక్కడ వంటల తయారీ, నాణ్యతపై అనేక వాస్తవాలు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం అవుతుండడంతో.. దానికన్నా.. కాస్త మెరుగని ఇన్‌స్టెంట్ ఫుడ్‌వైపు చూస్తున్నారు. ఏడాది కాలంగా ఇడ్లీ, దోస రుబ్బు వంటి ఉత్పత్తులకు అలవాటుపడ్డ నగరవాసులు ఇటీవల స్నాక్స్ పట్ల విపరీతమైన ఆసక్తి చూపుతున్నట్టు విక్రయాలను బట్టి తెలుస్తోంది.

రూ.80.. రూ.140 మధ్య ధరల్లో..

సమోసా, చీజ్‌కార్న్, వెజిటబుల్ సమోసా, ఫ్రెంచ్‌ఫ్రైస్, స్ప్రింగ్‌రోల్స్, ఆటా పరోటా, ప్లెయిన్ పరోటా, వాము, మల్బార్ పరోటా, చపాతి, చీజ్ షాట్స్, స్వీట్ కార్న్ వంటి స్నాక్ ఐటమ్స్‌కు మంచి గిరాకీ కనిపిస్తోంది. వాటి ధరలు రూ.80 నుంచి రూ.120 మధ్య వుంటున్నాయి. అదేవిధంగా ఎల్లోదాల్ తడ్కా, రాజ్‌మా మసాలా, పాలక్ పన్నీర్, పొంగల్, మట్టర్ పన్నీర్, పన్నీర్ మఖ్‌నా, మిక్స్‌డ్ వెజిటబుల్ కర్రీ, పావ్‌భాజీ వంటి వాటికి గిరాకీ వుంటున్నది. వాటి ధరలు ప్రజలకు అందుబాటులో వుంటుండడంతో కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. హోటల్‌లో పార్సిల్‌కయ్యే ఖర్చుకు దీనికి చాలా వ్యత్యాసం వుండడం, చేసుకోవడంలో శ్రమ లేకపోవడం వల్ల వీటి పట్ల ఆకర్షితులవుతున్నారు. అలాగే నాన్‌వెజ్ ఉత్పత్తులకు విపరీతమైన మార్కెట్ పెరిగింది. చికెన్, ప్రాన్, మటన్, ఫిష్ వస్తువులు కూడా లభ్యమవుతున్నాయి. వాటి ధర మార్కెట్‌లో లభించే ముడి సరుకు ధరకు అటుఇటుగా వుండడంతో కొనుగోళ్లు ఊపందుకుంటున్నాయి. బిర్యానీ కూడా అన్ని రెసిపీలతో క్షణాల్లో సిద్ధం చేసుకునేలా ప్యాకేజ్డ్ ఫుడ్ లభిస్తోంది. వివిధ రకాల ఫ్లేవర్లలో అన్ని వస్తువులు లభిస్తుండడంతో రుచి చూడాలన్న కోరిక ప్రజల్లో పెరుగుతోంది. వీటిలో ఆరోగ్య పరమైన వస్తువులు మార్కెట్‌లో ఎప్పటి నుంచో వున్నాయి. చాకోస్, ప్రొటీన్, ఫైబర్, ఐరన్ అధికంగా వుండే ఓట్స్, కార్న్‌ఫ్లేక్స్ వంటివి ప్రధానంగా చెప్పుకోవచ్చు.

నూరు శాతం మంచివి కావు



నిల్వ వుండే వస్తువులు నూటికి నూరు శాతం మంచివి కావు. అందులో వుండే ప్రిజర్వేటివ్స్, కలర్స్, ప్యాకింగ్‌కు ఉపయోగించే గమ్ వల్ల అనేక అనారోగ్యాలు దరిచేరుతాయి. కెమికల్స్ వుండడం వల్ల దీర్ఘకాలికంగా ప్రభావం చూపుతాయి. యాంటీ క్యాలరీస్ మాత్రమే వీటిలో వుంటాయి. న్యూట్రియంట్స్ వుండకపోవడం వల్ల ఆరోగ్యానికి ఏమాత్రం అనువైనవి కావు. ఒబెసిటీ, కిడ్నీ సమస్యలు, గుండె జబ్బులు, పిల్లల్లో ఆటిజం వంటి సమస్యలు ఎదురవుతాయి. ఎక్రిలమైడ్ వల్ల క్యాన్సర్‌కు దారి తీస్తుంది. రిఫైన్డ్ ఫుడ్ వల్ల ఇటీవల పిల్లల్లో మలబద్ధకం సమస్యలు అధికంగా కనిపిస్తున్నాయి. **- రేఖ, న్యూట్రిషనిస్ట్, ఏయూ**

డిమాండ్ అధికంగా వుంది



గతంతో పోలిస్తే.. ఆయా ఉత్పత్తులకు డిమాండ్ అధికంగా వుంది. క్షణాల్లో సిద్ధం కావడం వల్ల కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. స్నాక్స్ మొదలు.. కర్రీస్, బిర్యానీ వరకు ప్యాకేజ్డ్ ఫుడ్‌ను ఇష్టపడుతున్నారు. కొత్త కొత్త ఉత్పత్తులు వస్తున్నాయి. ఇంట్లో చేసుకోలేని ఫ్లేవర్లు లభిస్తుండడం వల్ల కొనుగోలుకు ముందుకువస్తున్నారు.
- చంద్రశేఖర్, మేనేజర్, విజేత సూపర్ మార్కెట్

దూరంగా వుండడమే మేలు



ఆ ఆహారానికి దూరంగా వుండడమే మేలు. జీరో ఉష్ణోగ్రత నిర్వహణలో ఈ ఉత్పత్తులు వున్నా.. శ్రేయస్కరం కాదు. అందులో చేరే బాక్టీరియా వల్ల వెంటనే వాంతులు, విరేచనాలు, కళ్లు తిరగడం వంటి సమస్యలు వస్తుంటాయి. కలరా, టైఫాయిడ్‌కు ఆస్కారం వుంది. కొన్ని రకాల టాక్సిన్ల వల్ల ప్రాణాల మీదకు వచ్చే ప్రమాదం వుంది. ప్రిజర్వేటివ్స్ వల్ల దీర్ఘకాలికంగా క్యాన్సర్లకు కారణం అవుతుంది. లివర్ దెబ్బతింటుంది.
- డాక్టర్ ఎస్.శ్రీధర్, సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్

బాల గణపతిగా సంపత్ వినాయకుడు



వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా సంపత్ వినాయక దేవస్థానంలో గణేశుడు శనివారం బాల గణపతిగా భక్తులకు దర్శనమిచ్చాడు. వేకువజాము నుంచే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. గణపతి హోమం నిర్వహించారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీ విష్ణుసహస్రనామ పారాయణంతో పాటు గోవింద నామ సంకీర్తనలు చేశారు.
- ఆశీల్‌మెట్ట

బీచ్ రోడ్డులో శునకరాజుల హంగామా

కుక్కల దినోత్సవం సందర్భంగా డాగ్ వాక్

ఆకట్టుకున్న పెంపుడు జంతువులు

బీచ్ రోడ్డు: తమకంటూ ఓ రోజుందనగానే శునకరాజుల హడావుడి అంతా ఇంతా కాదు. విశ్వాసానికి పేటెంట్‌గా చెప్పుకునే కుక్కల గుంపు శనివారం డాగ్ డే సందర్భంగా హడావుడి చేశాయి. బీచ్ రోడ్డులో కురుసురా మ్యూజియం నుంచి వైఎంసీఏ వరకు వాక్ నిర్వహించాయి అరవింద్ అనే డాగ్ ట్రైనర్ జాతి కుక్కలు పెంచుతున్న యజమానులతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి కుక్కల పెంపకంపై పలువురు ఆసక్తి కనబరుస్తున్నారని, కానీ వాటికి సరైన శిక్షణ అందజేయడం లేదన్నారు. కుక్కలకు సరైన శిక్షణ అందజేస్తే యజమానికి నిత్య జీవితంలో మనిషికంటే ఎక్కువ సేవ చేస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా జాతి సునకాల యజమానులు తమ తమ సునకాలతో ఎదురైన అనుభవాలను, వాటి అల్లరిని ఈ సందర్భంగా ముచ్చటించుకున్నారు. లాబ్, డాబర్ మేన్ , గోల్డన్ రిట్రీవర్, కాకేర్ స్పన్, గ్రేట్ డిన్, బీగల్ తదితర జాతి కుక్కలు పాల్గొన్నాయి.


ట్రైనర్ సూచనలు గమనిస్తున్న డాబర్


డాగ్ వాక్‌కు యజమానులు తీసుకువచ్చిన శునకాలు



డాగ్ వాక్ సందర్భంగా శునకరాజాల హావభావాలు

విద్యుదాఘాతంతో మృతిచెందిన

కార్మికుని కుటుంబం ఆందోళన


కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న బాధిత కుటుంబం

విశాలాక్షినగర్: ముడసర్లోవ వద్ద పెయింటింగ్ పనులు చేస్తూ విద్యుదాఘాతంతో మృతి చెందిన సూర్యనారాయణ కుటుంబం ఆర్థిక సాయం అర్థిస్తూ శనివారం విశాలాక్షినగర్‌లోని ఏపీ అర్బన్ గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ లిమిటెడ్ కార్యాలయం ముందు బైఠాయించారు. తొలుత జీవీఎంసీ కమిషనర్ ఎం.హరినారాయణన్‌ను కలిసిన బాధిత కుటుంబ సభ్యులు తమ గోడు వెల్లబోసుకోగా ఆయన స్పందిస్తూ ఇది తమ పరిధిలోది కాదని, ఇందుకు సంబంధించిన కార్యాలయం విశాలాక్షినగర్‌లో ఉందని చెప్పడంతో వారంతా అక్కడికి చేరుకున్నారు. ఈ కార్యాలయం ద్వారా వచ్చిన కాంట్రాక్టర్ వద్ద పనిచేస్తూనే శ్రీకృష్ణాపురానికి చెందిన సూర్యనారాయణ మృతి చెందాడు. అయితే కార్యాలయానికి వచ్చిన వారి గోడు వినేవారు ఎవరూ లేకపోవడంతో కార్యాలయం ముందు బైఠాయించారు. సూర్యనారాయణ మృతితో తమ కుటుంబం రోడ్డున పడిందని, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవడమేకాక, తమకు నష్టపరిహారం వసూలుచేసి తమకు అందించాలని డిమాండ్ చేశారు. మృతునికి నలుగురు పిల్లలున్నారు.

విద్యుదాఘాతంతో కార్మికునికి గాయాలు

ఆరిలోవ: తోటగరువు సమీపంలోని బీ.ఎన్.నగర్‌లో విద్యుత్ దాఘాతంలో శనివారం ఓ భవన నిర్మాణ కార్మికుడు గాయపడ్డాడు. అప్పుఘర్ ప్రాంతానికి చెందిన వాసుపల్లి ఢిల్లీశ్వరరావు రెండో అంతస్తులో సెంట్రింగ్ పనులు చేపడుతున్నాడు. పనుల్లో భాగంగా సెంట్రింగ్ వైర్ తీస్తున్నాడు. ఈ బైండింగ్ వైరు మొదటి అంతస్తులో విద్యుత్ లైన్‌తో కలిసిపోవడంతో విద్యుదాఘాతం బారిన పడి తుళ్లిపోయాడు. దీంతో అతని తలకు తీవ్రగాయమైంది. వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఢిల్లీశ్వరరావుకు ప్రాణాపాయం లేదని తెలిపారు.

విపత్తుల నిర్వహణపై శిక్షణ

ఎంవీపీ కాలనీ: ఆంధ్రవిశ్వవిద్యాలయం డిఫెన్స్ జాయింట్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లో భాగంగా కోస్ట్‌గార్డులకు డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో శిక్షణ తరగతులు నిర్వహించారు. ప్రకృతి వైపరీత్యాలు, విపత్తులు సమయంలో కోస్ట్‌గార్డులు నిర్వహించవలసిన పాత్రపై వారికి శిక్షణ ఇచ్చారు. ఏయూ డిఫెన్స్ జాయింట్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ అకడమిక్ సలహాదారు ఉజ్వల్‌కుమార్ ఘటక్ తరగతులను సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో 60 మంది పాల్గొన్నారు.

క్యాన్సర్‌చికిత్సలో రేడియో థెరపీది ముఖ్యపాత్ర

బీచ్ రోడ్డు: క్యాన్సర్ చికిత్సలో రేడియేషన్ థెరిపీది ముఖ్యపాత్రని పలువురు అంకాలజిస్టులు తెలిపారు. మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రి, రీసెర్చిసెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో 'పెరిల్స్ అండ్ ప్రాక్టీస్ ఆఫ్ రిఇర్రేడియేషన్ థెరిపి' అనే అంశంపై ఓ ప్రైవేటు హోటల్‌లో శనివారం ఉదయం సదస్సు జరిగింది. జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆసుపత్రుల నుంచి అనుభవజ్ఞులైన వైద్యులు ఈ సదస్సుకు హాజరై తమ అభిప్రాయాలను, అనుభవాలను తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు అంకాలజిస్టులు మాట్లాడుతూ క్యాన్సర్ బారినపడి చికిత్స పొందిన రోగులు మళ్లీ రోగం బారిన పడితే రెండు లేదా మూడోసారి రేడియేషన్ చికిత్స అవసరం అవుతుందన్నారు. ఇలా మళ్లీ రేడియేషన్ చికిత్స చేయడం (రిఇర్రేడియేషన్) ఆంకాలజీస్టుకు ఒక సవాలు వంటిదని అన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ మురళీకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో 100 మందికి పైగా జాతీయస్థాయి వైద్యనిపుణులు , డా. రఘునాథ రావు సీనియర్ మెడికల్ ఆంకాలజిస్ట్ పాల్గోన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభిస్తున్న అంకాలజిస్టులు

ఆంధ్రులకు

తల్లి వంటిది తెలుగు భాష

మద్దిపాలెం: ఆంధ్రులకు తల్లి వంటిది తెలుగుభాష అని ఏయూ తెలుగుశాఖ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం.జయదేవ్ చెప్పారు. మద్దిలపాలెంలోని డాక్టర్ వీఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన అతిథి ఉపన్యాసం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ స్థాయిలో తెలుగు భాషకు, తెలుగు సంప్రదాయాలకు ప్రత్యేకమైన గుర్తింపు ఉందన్నారు. అనంతరం మహాభారతంలోని పాండవుల జననం, జరాసంధుడు, కృష్ణుడు జననం, సూర్యచంద్రగ్రహణాలకు కారణాలను వివరించారు. చంద్రుని కృష్ణ పక్షం, శుక్లపక్షం, అంశాలకు సంబంధించిన జానపదకథలను సవివరణాత్మకంగా కళాశాల ప్రిన్సిపాల్ వి.చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలుగు భాషా ప్రావీణ్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ కళాశాల తెలుగు విభాగాధిపతి ప్రవీణ, అధ్యాపకులు కన్నమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతతోనే కాలనీల అభివృద్ధి సాధ్యం


జ్యోతిప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎస్ఈ

వెంకోజీపాలెం: ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యమని, ఏపీఎస్ఈబీ కాలనీ అసోసియేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని ఈపీడీసీఎల్ సూపరింటెండ్ ఇంజనీర్(ఆపరేషన్స్) టి.వి.సూర్యప్రకాశరావు అన్నారు. సంఘం వార్షికోత్సవం శనివారం సాయంత్రం కాలనీ ఈస్ట్ పార్కులో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన సూర్యప్రకాశరావు మాట్లాడుతూ కాలనీ వాసులంతా కుటుంబంలా కార్యక్రమాలు నిర్వహించడం చూడముచ్చటగా ఉంటుందన్నారు. సీనియర్ సిటిజన్లు, మహిళలు కాలనీ అభివృద్ధికి చేస్తున్న కృషి అమోఘమన్నారు. అదే విధంగా నేటి యువత కూడా ముందుకు సాగాలని కోరారు. ఉత్తమ మార్కులు సాధించిన కాలనీ విద్యార్థులకు బహుమతులను అందజేశారు. సంఘం గౌరవ అధ్యక్షుడు ఎం.సింహాద్రిరాజు, ఛైర్మన్ కె.వెంకటేశ్వరరావు, ప్రతినిధులు జి.ఎస్.ఆర్.ప్రసాద్, కె.సత్తిరాజు, కె.రామారావు, సి.సుజని పాల్గొన్నారు.

బిహార్‌లో భారీ వర్షాలు : పలు రైళ్లు రద్దు

విశాఖపట్నం, ఆగస్టు 26: బిహార్‌లో భారీ వర్షాలు కురుస్తుండడంతో ఉత్తర సరిహద్దు రైల్వే జోన్‌లోని కతిహార్ డివిజన్‌లో రైల్వే ట్రాక్ పూర్తిగా దెబ్బతిన్నది. దీంతో తూర్పుకోస్తా రైల్వే పరిధి మీదుగా రాకపోకలు సాగించే పలు రైళ్లను రద్దు చేశారు.

రద్దయిన రైళ్లు

ఈనెల 27న త్రివేండ్రం-గౌహతి ఎక్స్‌ప్రెస్(12515); 28న గౌహతి-బెంగళూరు ఎక్స్‌ప్రెస్(12510), గౌహతి-సికింద్రాబాద్ ప్రత్యేక రైలు(07150), తాంబరం/చెన్నై ఎగ్మోర్-గౌహతి ఎక్స్‌ప్రెస్(15629); 29న కామాఖ్యా-బెంగళూరు కంటోన్మెంట్ ఎక్స్‌ప్రెస్(12504), గౌహతి-బెంగళూరు ఎక్స్‌ప్రెస్(12510), త్రివేండ్రం-గౌహతి ఎక్స్‌ప్రెస్(12507); 30న గౌహతి-త్రివేండ్రం ఎక్స్‌ప్రెస్(12516), కామాఖ్య-యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(12552); 31న గౌహతి- సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్(12514), కామాఖ్య-పూరి ఎక్స్‌ప్రెస్(15644), కన్యాకుమారి-డిబ్రూఘర్ ఎక్స్‌ప్రెస్(15905), తాంబరం-డిబ్రూఘర్ ఎక్స్‌ప్రెస్(15929); సెప్టెంబర్ మూడో తేదీన త్రివేండ్రం-గౌహతి ఎక్స్‌ప్రెస్(12515)లను రద్దు చేశారు. అయితే ఆయా ప్రాంతాలకు చేరే ప్రయాణికుల సౌకర్యార్థం ఈనెల 27న హౌరా-సికింద్రాబాద్ (07183), త్రివేండ్రం-హౌరా (06515), హౌరా-బెంగళూరు(02502); 31న హౌరా-త్రివేండ్రం ఎక్స్‌ప్రెస్(06516) ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్టు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సమతా కళాశాలలో నేత్ర వైద్య శిబిరం



శిబిరంలో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ఎంవీపీ కాలనీ: ఎంవీపీ కాలనీలోని సమతా కళాశాలలో శనివారం విద్యార్థులకు ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించారు. సమతా కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో 250 మందికి పరీక్షలు నిర్వహించారు. వాసన్ ఐకేర్ హాస్పటల్ సౌజన్యంతో నిర్వహించిన శిబిరంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.విజయారవీంద్ర, డైరెక్టర్ బి.మురళీకృష్ణ, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ జి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కనక మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం 24 గంటలు తెరిచే వుంటుంది. ఫోన్ నంబర్లు: 0891- 2731250, 2711725



వక్రతుండ మహాకాయ..

డాబాగార్డెన్స్: జీవీఎంసీ 27వ వార్డు కృష్ణా గార్డెన్స్‌లో శ్రీరామసాయి కాశీవిశ్వేశ్వర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 10 కేజీల ఐస్‌తో ఏర్పాటు చేసిన శివలింగం అందర్నీ ఆకట్టుకుంటోంది. చవితి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్టు కమిటీ అధ్యక్షుడు చందాక సునీల్ తెలిపారు.

కాన్వెంట్ జంక్షన్‌లో...

జ్ఞానాపురం: కాన్వెంట్ జంక్షన్ హోల్‌సేల్ వర్తక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంఘం ప్రతినిధులు కోరుబిల్లి రామచంద్రరావు, కొణతాల వీర్రాజు, ఆళ్ల కూర్మారావు, కోరుబిల్లి ప్రసాద్, ఆళ్ల రాజా, బుజ్జి, విల్లూరి పరమేశ్వరరావు తదితరులు పూజల్లో పాల్గొన్నారు.

మనోరమ థియేటర్ వద్ద..

మనోరమ థియేటర్ వద్ద శ్రీవిఘ్నేశ్వర వాడబలిజ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏడు అవతారాల్లో వినాయకుడి ప్రతిమలను ఏర్పాటు చేశారు. సంఘం అధ్యక్షుడు బొడ్డు తాతారావు, ఉపాధ్యక్షుడు గంటా శ్రీను, ప్రధాన కార్యదర్శి మారుబిల్లి అప్పన్న తదితరులు పూజలు నిర్వహించారు.


హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌లో..

పూర్ణామార్కెట్‌లో..

పూర్ణామార్కెట్: పూర్ణామార్కెట్ వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. టీడీపీ 26వ వార్డు అధ్యక్షుడు బుచ్చారాము, టీడీపీ నాయకుడు బుచ్చా శ్రీను, పూర్ణామార్కెట్ వర్తక సంఘం అధ్యక్షుడు కొండ రామకృష్ణ, కార్యదర్శి సాహు, ప్రతినిధులు ఎ.రెడ్డి, పైడిరాజు, కొండబాబు, బి.రాము, గోపాల్ తదితరులు పూజల్లో పాల్గొన్నారు.


అఫిషియల్ ఎలెవెన్స్ యువత ఏర్పాటు చేసిన మయూరిపై గణపతి

రామకృష్ణా జంక్షన్‌లో..

రామకృష్ణా జంక్షన్ రైతుబజార్‌లో శ్రీలక్ష్మీ గణపతి చిల్లర వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి 26వ వార్డు టీడీపీ అధ్యక్షుడు బుచ్చా రాముురెడ్డి, నాయకుడు బుచ్చా శ్రీను, సంఘం అధ్యక్షుడు నిమ్మ సూర్యనారాయణ, ఉపాధ్యక్షుడు పట్నాన అసిరినాయుడు పూజలు చేశారు.


రామకృష్ణా జంక్షన్ రైతుబజార్‌లో..


పూర్ణామార్కెట్‌లో..


కృష్ణాగార్డెన్స్‌లో హిమలింగం


మాట్లాడుతున్న సీఐ బంగారు పాప, వెనుక వరుసలో నిందితులు

మత్తు ఇంజక్షన్లతో ముగ్గురి అరెస్టు

మహారాణిపేట: మత్తు ఇంజక్షన్లు తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను హార్బర్ పోలీసులు అరెస్టు చేశారు. హార్బర్ పోలీస్ స్టేషన్ సీఐ బంగారు పాప శనివారం విలేఖరుల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. ఒడిశా రాష్ట్రం రాయగఢ్‌కు చెందిన దేబాషిస్ అలియాస్ అశోక్ సాహు(35) తో పాటు అల్లిపురానికి చెందిన బొండా శ్రీను, గంగిరెడ్డి గణేష్‌లను శనివారం మధ్యాహ్నం కాన్వెంట్ జంక్షన్ వద్ద 174 నిషేధిత ఫోర్టువిన్ మత్తు ఇంజక్షన్ల తో వారిని అదుపులోకి తీసుకున్నారు. వారు కొన్ని రోజులుగా ఈ ఇంజక్షన్లను ఒడిశా నుంచి విశాఖకు తరలిస్తున్నారు. వాటిని అక్కడ 110 రూపాయలకు కొనుగోలు చేసి ఇక్కడ 250 రూపాయలకు పైగా విక్రయిస్తున్నారు. విశాఖలో ఏజెంట్లను ఏర్పాటు చేసి వారితో వ్యాపారం కొనసాగిస్తున్నారు. పక్కా సమాచారంతో వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి నుంచి ఇంజక్షన్లతో పాటు రూ.53,500 నగదు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని సీఐ తెలిపారు. విలేఖరుల సమావేశంలో ఎస్ఐలు చిరంజీవి, వెంకట రమణలు పాల్గొన్నారు.


హాస్య వల్లరిలో ఓ సన్నివేశం

నవ్వులు పూయించిన హాస్య వల్లరి

డాబాగార్డెన్స్, ఆగస్టు 26 : విశాఖ హ్యూమర్ క్లబ్ 17వ వార్షికోత్సవంలో భాగంగా వాన్ని వ వేడుకలను ప్రేమ సమాజం ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సినీ నటుడు గొల్లపూడి మారుతీరావు హాజరై జ్యోతిప్రజల్వనగావించి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాకారులు ప్రదర్శించిన హాస్యవల్లరి చాలా రసవత్తరంగా హాస్యాన్ని ఒలికించేలా సాగిందన్నారు. అనంతరం విశాఖ హ్యూమర్‌క్లబ్ కళాకారులు ప్రదర్శించిన హాస్యప్రవసనాలు ప్రేక్షకులను ఆద్యంతం కడుపుబ్బా నవ్వులుపుయించాయి. ఈ కార్యక్రమంలో విజయ్ నిర్మాణ్ సంస్థ అధినేత ఎస్.విజయకుమార్, ప్రముఖ వైద్యులు చిట్టిపంతులు , డా.సయ్యద్ రహమతుల్లా తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు రావిగోపికృష్ణ, కార్యదర్శి ఎస్.ఎస్.రామానుజం అతిథులకు ధన్యవాదాలు తెలియజేశారు. అందరితో ఆశీస్సులు మరిన్ని కార్యక్రమాలు చేపడతామన్నారు.

పెరిగిన పచ్చిమిర్చి, తగ్గిన బీట్‌రూట్ ధర

ఈ వారం మార్కెట్ సమీక్ష

జ్ఞానాపురం: కాన్వెంట్ జంక్షన్‌లో హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌లో ఈ వారం విక్రయించిన కూరగాయల్లో పచ్చిమిర్చి ధర పెరిగింది. బీట్ రూట్ ధర తగ్గింది. ఇతర కూరగాయల ధరల్లో స్వల్ప తేడాలు చోటు చేసుకున్నాయి. అనంతపూర్ నుంచి నిత్యం పచ్చిమిర్చి కాన్వెంట్ జంక్షన్ మార్కెట్‌కు దిగుమతి అవుతుంది. గత వారం రోజులుగా అడపాదడపా వర్షాలు కురవడంతో రైతులు తరలించిన సరుకులో సగానికి సగం చెడి పోయింది. ఉన్న సరుకు డిమాండ్ పెరిగింది. శనివారం పది కిలోల పచ్చిమిర్చి ధర రూ.450గా పలికింది. అంతకు ముందు రూ.300 నుంచి రూ.350 ఉండేది.





బెంగళూరు పరిసర ప్రాంతాల నుంచి శనివారం అయిదారు టన్నుల బీట్‌రూట్ మార్కెట్‌కు చేరింది. వాస్తవానికి ఇతర కూరగాయలు యథావిధిగా దిగుమతి కావడంతో కేవలం రెండు టన్నులు మాత్రమే అవసరం పడుతున్నది. వేలం పాటల మధ్య పోటీ లేక ధర తగ్గింది. పది కిలోల ధర రూ.180 దాట లేదు.

ఇతర కూరగాయల ధరలిలా..

పది కిలోల ఉల్లి రూ.260, కాలీఫ్లవర్ రూ.200, క్యాబేజీ రూ.100, చేమ రూ.180, కంద రూ.220, క్యారెట్ రూ.250, బీట్‌రూట్ రూ.150, అల్లం రూ.400, దొండ రూ.220, బెండ రూ.160, బీన్స్ రూ.300, బరబాటీ రూ.250, వంకాయలు రూ.250, బీర రూ.250, కాకర రూ.299, ఆగాకర రూ.600, పొటల్స్ రూ.200, ఆనపకాయలు రూ.100లుగా పలికాయి. 25 కిలోల టమాటా రూ.1000, 50 కిలోల బంగాళదుంపల బస్తా 370 రూపాయలుగా పలికాయి.

బీచ్ రోడ్డులో శునకరాజుల హంగామా

బీచ్ రోడ్డు: తమకంటూ ఓ రోజుందనగానే శునకరాజుల హడావుడి అంతా ఇంతా కాదు. విశ్వాసానికి పేటెంట్‌గా చెప్పుకునే కుక్కల గుంపు శనివారం డాగ్ డే సందర్భంగా హడావుడి చేశాయి. బీచ్ రోడ్డులో కురుసురా మ్యూజియం నుంచి వైఎంసీఏ వరకు వాక్ నిర్వహించాయి అరవింద్ అనే డాగ్ ట్రైనర్ జాతి కుక్కలు పెంచుతున్న యజమానులతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి కుక్కల పెంపకంపై పలువురు ఆసక్తి కనబరుస్తున్నారని, కానీ వాటికి సరైన శిక్షణ ఇవ్వడం లేదన్నారు. కుక్కలకు సరైన శిక్షణ అందజేస్తే యజమానికి నిత్య జీవితంలో మనిషికంటే ఎక్కువ సేవ చేస్తుందని చెప్పారు. జాతి శునకాల యజమానులు తమ తమ శునకాలతో ఎదురైన అనుభవాలను, వాటి అల్లరిని ఈ సందర్భంగా ముచ్చటించుకున్నారు. లాబ్, డాబర్ మేన్ , గోల్డన్ రిట్రీవర్, కాకేర్ స్పన్, గ్రేట్ డిన్, బీగల్ తదితర జాతి కుక్కలు పాల్గొన్నాయి.


డాగ్ వాక్‌కు యజమానులు తీసుకువచ్చిన శునకాలు

దుర్గాగణపతి ఆలయంలో వైభవంగా

వినాయక నవరాత్రి ఉత్సవాలు



విష్ణుమూర్తి అలంకరణలో దర్శనమిచ్చిన దుర్గాగణపతి

సీతంపేట : స్థానిక ప్రధాన రహదారిలో గల దుర్గాగణపతి ఆలయంలో వినాయకచవితి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు నటరాజన్ ఆధ్వర్యంలో అర్చక బృందం వేదమంత్రాలతో పూజలను నిర్వహించారు. శుక్రవారం వినయకచవితి సందర్భంగా దుర్గాగణపతిని వెండి, బంగారు అభరణాలతో సుందరంగా అలంకరించి నిజరూపదర్శనంతో భక్తులకు దర్శన అవకాశం కల్పించారు. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులతో ఆలయం కిటకిటలాడింది. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి దుర్గాగణపతిని దర్శించుకొని పూజలు చేశారు. ఆలయాన్ని, సీతంపేట ప్రధాన రహదారి పొడవున విద్యుత్తు ధగధగలతో సుందరంగా అలంకరించారు. ఆలయ ఈవో శేఖర్‌బాబు పర్యవేక్షణలో పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ చేశారు. శుక్రవారం సాయంత్రం కురుక్షేత్రం నాటకం ప్రదర్శించారు.

విష్ణు అవతారంలో దుర్గాగణపతి

దుర్గాగణపతి ఆలయంలో శనివారం వినాయకుడిని విష్ణుగణపతి అలంకరణలో దర్శమిచ్చారు. శంకుచక్రాలతో విష్ణుమూర్తి అవతారంలో స్వామిని అలంకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ చైర్మన్ రాజగోపాల్, సేవ ప్రతినిధులు ఇమంది రమణ, రాందాస్, వెంకటరావు, పల్ల జగన్నాథం, గ్రంధి గణేష్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాన్ని పంపిణీచేశారు. సాయంత్రం భారతంలోని ఘట్టాలపై కళాకారులు ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఆదివారం వినాయకుడిని ఆదిత్య గణపతిగా అలంకరిస్తారు.

ఎస్ఎస్‌టీఎల్ సమీపంలో కారు బోల్తా



రహదారి మధ్యలో బోల్తా పడిన కారు

తాటిచెట్లపాలెం : ఏఎన్‌డీలోని ఎస్ఎన్‌టీఎల్ ఎదురుగా శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఓ కారు అదుపుతప్పి బోల్తా పడింది. బోల్తా పడినపుడు కారులో నుంచి పొగలు రావడంతో వెంటనే ఆపి వేశారు. కారులో వున్న ఇద్దరు వ్యక్తులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. రోడ్డు మధ్యలో ఉన్న కారును కంచరపాలెం ట్రాఫిక్ పోలీసులు క్రేన్ సహాయంతో తొలగించారు.

వారంలో మూడు రోజులు కోడిగుడ్లు తప్పనిసరి

మధ్యాహ్న భోజన నిర్వహణపై హెచ్‌ఎంలకు అర్బన్ డీఐ సువర్ణ ఆదేశం



సమావేశంలో మాట్లాడుతున్న సువర్ణ

కంచరపాలెం : ప్రభుత్వ నిబంధనల మేరకు వారంలో మూడు రోజులు విద్యార్థులకు ఉడక బెట్టిన కోడిగుడ్లను అందించాలని డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ (అర్బన్) కె.సువర్ణ జీవీఎంసీ పరిధిలో గల పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఆర్బీఎం యూపీ స్కూలులో శనివారం హెచ్‌ఎం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఐ మాట్లాడుతూ సోమ, బుధ, శుక్రవారం రోజుల్లో పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నం భోజనంతో ఉడికించిన గుడ్లను అందించాలన్నారు. ఈ విషయంలో పాఠశాలల హెచ్‌ఎంలు చురుగ్గా వ్యవహరించాలన్నారు. మధ్యాహ్నం భోజనం వివరాలను ప్రతి రోజు యాప్ ద్వారా సమాచారం అందించాలని ఆదేశించారు. ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను పాఠశాలల అభివృద్ధికి వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ స్కూల్స్ సూపర్‌వైజర్ రమణ కుమారి, అన్ని పాఠశాలల హెచ్‌ఎంలు, అర్బన్ సీఆర్పీలు పాల్గొన్నారు.

పుస్తక పఠన పోటీలో శ్రీప్రకాష్ విద్యార్థుల ప్రతిభ



బహుమతులు అందుకుంటున్న శ్రీప్రకాష్ విద్యార్థులు



సీతమ్మధార : నగరంలోని మానసి ఆడిటోరియంలో ఎన్ఎన్‌టీఎల్ సంస్థ నిర్వహించిన రస్కిన్ బాండ్ టైమ్ స్టాప్స్ ఎట్ షామిలీ అనే అహమహమిక పుస్తక పఠన పోటీల్లో శ్రీప్రకాష్ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలతో పాటు అత్యధిక స్థానాలను గెలుచుకున్నారు. ఈ పోటీల్లో 34 పాఠశాలల నుంచి 593 మంది విద్యార్థులు పాల్గొనగా, అందులో 10 స్థానాల్లో 12 మంది విజేతలు శ్రీ ప్రకాష్ విద్యార్థులే కావడం విశేషం. 9వ తరగతి విద్యార్థులైన వి.స్వామి అభిషేక్ మొదటి స్థానాన్ని, సీహెచ్ అభిజ్ఞ ద్వితీయ స్థానాన్ని, జి.సాయిమహాస్విన్, 5వ స్థానాన్ని పి.శ్రీరామ్, 6వ స్థానాన్ని సీహెచ్ ఆదిత్య, 7వ స్థానాన్ని హ్రితేష్, దేవ్ కార్తిక్, ధనుష్, ఐ.సాయితేజ్ వినయ్ వర్మలు, 9వ స్థానాన్ని ఎల్ఎన్‌పి వర్షిత్, సుషాంత్‌పాండే, 8వ తరగతి విద్యార్థిని లిసియ సైక్యాలు 10వ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. విజేతలకు ఎన్ఎస్‌టీఎల్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఓఆర్ నందగోపాలన్ చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను శ్రీప్రకాష్ విద్యానికేతన్ సంస్థల డైరెక్టర్ చిట్టూరి వాసుప్రకాష్ అభినందించారు.

బిహార్‌లో భారీ వర్షాలు : పలు రైళ్లు రద్దు

విశాఖపట్నం : బిహార్‌లో భారీ వర్షాలు కురుస్తుండడంతో ఉత్తర సరిహద్దు రైల్వే జోన్‌లోని కతిహార్ డివిజన్‌లో రైల్వే ట్రాక్ పూర్తిగా దెబ్బతిన్నది. దీంతో తూర్పుకోస్తా రైల్వే పరిధి మీదుగా రాకపోకలు సాగించే పలు రైళ్లను రద్దు చేశారు.

రద్దయిన రైళ్లు

ఈనెల 27న త్రివేండ్రం-గౌహతి ఎక్స్‌ప్రెస్(12515); 28న గౌహతి-బెంగళూరు ఎక్స్‌ప్రెస్(12510), గౌహతి-సికింద్రాబాద్ ప్రత్యేక రైలు(07150), తాంబరం/చెన్నై ఎగ్మోర్-గౌహతి ఎక్స్‌ప్రెస్(15629); 29న కామాఖ్య-బెంగళూరు కంటోన్మెంట్ ఎక్స్‌ప్రెస్(12504), గౌహతి-బెంగళూరు ఎక్స్‌ప్రెస్(12510), త్రివేండ్రం-గౌహతి ఎక్స్‌ప్రెస్(12507); 30న గౌహతి-త్రివేండ్రం ఎక్స్‌ప్రెస్(12516), కామాఖ్య-యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(12552); 31న గౌహతి-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్(12514), కామాఖ్య-పూరి ఎక్స్‌ప్రెస్(15644), కన్యాకుమారి-డిబ్రూఘర్ ఎక్స్‌ప్రెస్(15905), తాంబరం - డిబ్రూఘర్ ఎక్స్‌ప్రెస్(15929); సెప్టెంబర్ మూడో తేదీన త్రివేండ్రం-గౌహతి ఎక్స్‌ప్రెస్(12515)లను రద్దు చేశారు. అయితే ఆయా ప్రాంతాలకు చేరే ప్రయాణికుల సౌకర్యార్థం ఈనెల 27న హౌరా-సికింద్రాబాద్ ((07183), త్రివేండ్రం-హౌరా(06515), హౌరా-బెంగళూరు(02502); 31న హౌరా-త్రివేండ్రం ఎక్స్‌ప్రెస్(06516) ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్టు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

క్యాంపస్ సెలక్షన్స్‌లో ఎంపికై, డిగ్రీ ఫెయిల్ కావడంతో మనస్తాపం

పెందుర్తి : క్యాంపస్ ఇంటర్వ్యూలో ఎంపికైన విద్యార్థిని డిగ్రీ పరీక్షలో ఫెయిలైనట్టు తెలియడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ంది. స్థానిక పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి ఆమెను రక్షించారు. వివరాలిలా ఉన్నాయి. చినముషిడివాడలోని గణేశ్‌నగర్ ప్రాంతానికి చెందిన పి.పనివీన నగరంలోని బీవీకే కళాశాలలో డిగ్రీ చదివింది. ఓ ప్రముఖ సంస్థలో ఉద్యోగానికి ఎంపికైంది. కళాశాల నోటీసుబోర్డులో ఉంచిన డిగ్రీ పరీక్ష ఫలితాల్లో ఆమె పాసైనట్టుగా ఉంది. అయితే డిగ్రీ ప్రొవిజనల్ సర్టిఫికెట్ కోసం శనివారం ఆమె ఆంధ్ర విశ్వవిద్యాలయానికి వెళ్లగా, అక్కడి అధికారులు వివరాలను తీసుకుని ఆమె పరీక్షలో తప్పినట్టు చెప్పారు. దీంతో మనస్తాపాని గురైన ఆమె పెందుర్తి నల్ల క్వారీలో దూకి ఆత్మహత్య చేసుకుంటానంటూ తన తల్లి అజితారాణి మొబైల్‌కు మెసేజ్ పెట్టింది. దీనిపై అజితారాణి పోలీసులకు సమాచారం ఇచ్చింది. పెందుర్తి సీఐ మురళీ ఆధ్వర్యంలో సిబ్బంది గాలింపు చేపట్టారు. శనివారం రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో నల్లక్వారీలోని నీళ్లలో కొట్టుమిట్టాడుతున్న నవీనను పోలీసులు గుర్తించారు. ఈతగాళ్లను రప్పించి నవీనను రక్షించి తల్లికి అప్పగించారు.

కనకమ్మకు స్వర్ణకిరీటం బహూకరణ



విశాఖపట్నం : శ్రీకనక మహాలక్ష్మి అమ్మవారికి ఒక భక్తుడు స్వర్ణ కిరీటాన్ని బహూకరించారు. ముంబైలో స్థిరపడిన వన్‌టౌన్ బురుజుపేట వాస్తవ్యుడైన భక్తుడు 281 గ్రాములతో ఈ స్వర్ణ కిరీటాన్ని తయారు చేయించి శనివారం ఆలయ ఈవో ఎస్.జ్యోతిమాధవికి అందజేశారు. ఈ సందర్భంగా సదరు భక్తునితో అమ్మవారికి పంచామృతాభిషేకాలు జరిపించారు. ఈ కిరీటం విలువ రూ.ఎనిమిది లక్షలు ఉంటుందని ఆలయ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ డబ్ల్యు.భాస్కరరావు, ధర్మకర్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మోసకారి ప్రియుడు అరెస్టు

సీతంపేట : ప్రేమిస్తున్నానడంటూ మాయ మాటలు చెప్పి మోసానికి పాల్పడిన యువకుడిని ద్వారకా పోలీసులు శనివారం అరెస్టు చేశారు. వివరాలిలా ఉన్నాయి.

సీతంపేటకు చెందిన సీహెచ్ మాధవికి కొద్ది కాలం క్రితం అశోక్‌నగర్‌లో ఉంటున్న దుబాకులా హరీష్ తో పరిచయం ఏర్పడింది. వీరి స్నేహ్నం ప్రేమగా మారింది. ఈ క్రమంలో మాధవికి హరీష్ మాయమాటలు చెప్పి లోబర్చుకున్నాడు. ఈ నేపథ్యంలోనే ఆరిలోవ ప్రాంతానికి మకాం మార్చాడు. పెళ్లి చేసుకోమని మాధవి అడిగ్గా నిరాకరించాడు. అంతేగాకుండా పెళ్లి చేసుకోమని అడిగితే చంపుతానంటూ బెదిరించాడు. దీంతో మాధవి ద్వారకా పోలీసులకు ఫిర్యాదు చేసింది. సీఐ ఎం.రాంబాబు కేసు విచారణ చేపట్టి హరీష్‌ను శనివారం అరెస్టు చేశారు.

వివాహిత అదృశ్యం



సీతంపేట : ఓ వివాహిత అదృశ్యంపై నాలుగో పట్టణ పోలీసు సేష్టన్‌లో కేసు నమోదైంది. వివరాలు ఇలా ఉన్నాయి. రైల్వే న్యూ కాలనీ శ్రీకన్య థియేటర్ వెనుక నివాసం ఉంటున్న మళ్ల లక్ష్మిసంధ్యాదేవి (28), జగన్‌కు రెండేళ్ల క్రితం వివాహమైంది. వీరితో పాటు లక్ష్మిసంధ్యాదేవి తండ్రి కాళిదాస్ కూడా కలిసి ఉంటున్నాడు. ఈ నెల 23న ఇంటి నుంచి బయటకు వెళ్లిన లక్ష్మిసంధ్యాదేవి తిరిగి ఇంటికి రాలేదు. వెతికినా ఫలితం లేకపోవడంతో కాళిదాస్ నాలుగో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన కుమార్తెకు మూర్ఛ వ్యాధి ఉందని, మందులు వాడుతున్నట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఏఎస్ఐ బాషా కేసు నమోదు చేస్తున్నారు.

మెగా రక్తదాన శిబిరం రేపు

కంచరపాలెం : జీవీఎంసీ 37వ వార్డు పరిధి జైభారత్ నగర్‌లో ఈనెల 28న మెగారక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్టు గ్రామాధ్యక్షుడు బొగ్గు శ్రీను పేర్కొన్నారు. సామాజిక సేవలో భాగంగా రెండో విడత రక్తదాని శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. సేకరించిన రక్తాన్ని ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంకును అందిస్తామన్నారు.మెగారక్తదాన శిబిరం కోసం ఇప్పటికే అధిక సంఖ్యలో ధాతలు పేర్లును నమోదు చేసుకున్నారని, ఔత్సాహికులు జైభాతర్ నగర్ గ్రామ కమిటీని సంప్రదించాలని బొగ్గు శ్రీను కోరారు.

'ప్రజలే ముందు'తో సమస్యల పరిష్కారం

● పల్లె నిద్ర చేసిన అధికారులు



పల్లె నిద్ర కార్యక్రమంలో పెందుర్తి ఎంపీపీ రెడ్డి వరలక్ష్మీ



వంగలిలో నిద్రకు ఉపక్రమించిన అధికారులు



పరవాడ మండలం భరణికంలో సమావేశం

పెందుర్తి : మండలంలోని ఎస్ఆర్ పురంలో శనివారం రాత్రి పల్లె నిద్ర - ప్రజలే మందు కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ రెడ్డి వరలక్ష్మీ అధ్యక్షతన వివిధ శాఖల అధికారులు స్థానికులతో సమావేశం నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్య, విద్యుత్, వ్యవసాయం, ఇళ్ళ,రహదారులు, రేషన్‌కార్డులు, పింఛన్లు తదితర సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తెచ్చారు. ప్రాధాన్యక్రమం ప్రకారం సమస్యలను పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు. అనంతరం అధికారులు గ్రామంలో పర్యటించారు. పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో అధికారులు పల్లెనిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దూది సుందరమ్మ, ఎంపీటీసీ గొల్లవిల్లి సంతోషకుమారి, ప్రత్యేకాధికారి ప్రసన్నవాణి, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ లాలం సుధాకర్‌నాయుడు, ఈవోఆర్డీ షేక్ రఫీ, ఎంఈవో సాంబశివరావు హౌసింగ్ ఏఈ భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

పరవాడ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన 'ప్రజలే ముందు' కార్యక్రమాన్ని భరణికం గ్రామంలో శనివారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించడం కోసం ప్రజలే ముందు కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతోందన్నారు. మండల ప్రత్యేకాధికారి బి.విజయప్రసాద్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందన్నారు. అంతకముందు గ్రామంలో దోమలపై దండయాత్ర ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొండా తాతారావు, ఎంపీడీవో కె.కరుణకుమారి, పంచాయతీ పంచాయతీ విస్తరణాధికారి హేమసుందరరావు, తహసీల్దార్ మల్లేశ్వరరావు, మండల ఇంజనీర్ కె.సుధాకర్, మండల వ్యవసాయాధికారి పోతల సత్యానారాయణ, స్థానిక నాయకులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రజలే ముందు కార్యక్రమంలో భాగంగా అధికారులు ప్రజలతో పలు సమస్యల గూర్చి చర్చించారు. వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అందరూ అక్కడే భోజనాలు ముగించారు. అనంతరం స్థానిక పంచాయతీ కార్యాలయంలోనే రాత్రి బస చేశారు.

సబ్బవరం మండలం వంగలిలో..

సబ్బవరం రూరల్ : మండలంలోని వంగలి గ్రామంలో శనివారం రాత్రి 'పల్లెనిద్ర' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా వివిధ శాఖల అధికారులు గ్రామ పర్యటన చేసి స్థానిక పాఠశాలలో ప్రజలతో సమావేశమయ్యారు. ప్రత్యేకాధికారి శాస్త్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామ ప్రజలు పలు సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. గ్రామంలోని సీహెచ్‌సీని సబ్బవరం పరిధిలోకి తేవాలని, సీహెచ్‌సీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. హైస్కూల్ భవనానికి స్థలం కేటాయించాలని సర్పంచ్ స్వామినాయుడు కోరారు. తమ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని అధికారులు చెప్పారు. అనంతరం పాఠశాలలో నిద్రించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సూర్యనారాయణ, వెలుగు ఏపీఎం రమణ, ఎంఈవో నర్సింగరావు, ఆర్ఐ శివకుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆత్మహత్యకు యత్నించిన యువతిని రక్షించిన పోలీసులు



పెందుర్తి : చినముషిడివాడలోని గణేశ్‌నగర్ ప్రాంతానికి చెందిన పీ నవీన అనే యువతి నగరంలోని బీవీకే కళాశాలలో డిగ్రీ చదివింది. ఒరాకిల్ సంస్థలో ఉద్యోగానికి ఎంపికయ్యింది. కళాశాలలో నోటీసుబోర్డులో ఉంచిన డిగ్రీ పరీక్షా ఫలితాల్లో ఆమె పాసైనట్లుగా ఉంది. అయితే డిగ్రీ ప్రొవిజనల్ సర్టిఫికేట్ కోసం శనివారం ఆమె ఆంధ్ర విశ్వవిద్యాలయానికి వెళ్లింది. అక్కడి అధికారులు వివరాలను తీసుకుని ఆమె పరీక్షలో తప్పినట్లు చెప్పారు. దీంతో మనస్థాపం చెందిన నవీన, తాను పరీక్షలు ఫెయిల్ అయ్యానని, జీవితం నాశనమైందని, పెందుర్తి నల్ల క్వారీలో దూకి ఆత్మహత్య చేసుకుంటానని తన తల్లి అజితారాణి మొబైల్‌కు మెసేజ్ పెట్టింది. కంగారు పడిన అజితారాణి ఫోన్ చేసేందుకు ప్రయత్నించిన నవీన కాల్‌ను స్వీకరించలేదు. దీంతో ఆమె పోలీసులను ఆశ్రయించింది. పెందుర్తి సీఐ మురళీ ఆధ్వర్యంలో సిబ్బంది గాలింపు చేపట్టారు. శనివారం రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో నల్లక్వారీలోని నీళ్లలో కొట్టుమిట్టాడుతున్న నవీనను పోలీసులు గుర్తించారు. ఈత గాళ్లను రప్పించి నవీనను రక్షించి తల్లికి అప్పగించారు.

పెందుర్తి బాలాజీనగర్‌లో పిడుగుపాటు

పెందుర్తి : పెందుర్తి పరిధి ప్రశాంతినగర్ సమీపంలోని బాలాజీనగర్‌లో శుక్రవారం మధ్యాహ్నం పిడుగు పడింది. దీంతో పలు ఇళ్లలోని ఎలక్ట్రానిక్ గృహోపకరణాలు దగ్ధమయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో స్థానికంగా ఉన్న ఓ అపార్ట్‌మెంట్ టెర్రస్‌పై పిడుగుపడింది. పిడుగు దెబ్బకు అపార్ట్‌మెంట్ వాసులతో పాటు పరిసరాల్లో నివాసముంటున్న వారు హడలిపోయారు. పిడుగుపాటుకు అపార్ట్‌మెంట్‌లోని ఇళ్లలో ఉన్న పది టీవీలు, ఐదు ఫ్రిజ్‌లు, రెండు ఇన్వర్టర్లు, 25 సెటప్‌బాక్సులు పనిచేయకుండా పోయాయి. అపార్ట్‌మెంట్‌లోని లిఫ్ట్ కూడా పని చేయడం లేదని నివాసితులు తెలిపారు.

కోళ్ల ఫారం ఎదుట ప్రజల ఆందోళన



ఆందోళన చేస్తున్న వీఎల్ఎన్ పురం ప్రజలు

పరవాడ: పి.భోనంగి పంచాయతీ పరిధి వీఎల్ఎన్‌పురం గ్రామస్థులు కోళ్ల ఫారాలపై దండెత్తారు. కోళ్ల ఫారాల వల్ల ఈగలు వృద్ధి చెంది ఇబ్బంది పడుతున్నామని శనివారం ఆందోళన చేపట్టారు. కోళ్ల ఫారం యజమానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 15 రోజులుగా ఈగలు ఇబ్బంది పెడుతున్నాయని, గుంపులుగా వచ్చి ఇళ్లల్లోకి చొరబడుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈగల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని సంబంధిత యజమానికి తెలియజేసినా పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పటికే చిన్నపిల్లలు వాంతులు, విరేచనాలతో బాధపడుతున్నారని, పట్టించుకునే నాథుడే లేడని మండిపడ్డారు. ఇదిలా వుంటే ఈగలు నిర్మూలనకు తక్షణమే చర్యలు చేపడతామని యజమాని హామీ ఇవ్వడంతో గ్రామస్థులు ఆందోళన విరమించారు.

భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దళితులు

సబ్బవరం : మండలంలోని నల్లరేగులపాలెం గ్రామంలోని ప్రభుత్వ భూముల్లో జరిగిన ఆక్రమణలపై అదే గ్రామానికి చెందిన పలువురు దళితులు శనివారం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామంలోని సర్వే నంబర్ 9/4 సుమారు 2ఎకరాల చెరువు, సర్వే నంబర్ 10లో 2ఎకరాల శ్మశానవాటిక, సర్వే నంబర్ 10/5, 11/1, 11/2లో సుమారు 10 ఎకరాల ప్రభుత్వ మెట్టు భూమిని గ్రామంలో అధికార పార్టీకి చెందిన వ్యక్తులు తప్పుడు దృవపత్రాలు సృష్టించి ఆక్రమించారని సుమారు 20 మంది దళిత కుటుంబీకులు ఆరోపించారు. ఈ మేరకు వారు తహసీల్దార్‌కు ఓ లేఖను అందజేశారు. తమ పూర్వీకుల నుంచి ఆయా భూములు తమ ఆధీనంలో ఉన్నాయని, ఇటీవల కొందరు భూమిని ఆక్రమించడమే కాకుండా, అడుగుపెడితే చంపేస్తామని బెదిరిస్తున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. ఇదే విషయాన్ని 21వ తేదీన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని, సర్వేయర్ వచ్చి ఆక్రమణ విషయాన్ని చూసి వెళ్లాడని చెప్పారు. ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, తమకు న్యాయం చేయాలని వారు తహసీల్దార్‌ను కోరారు. దీంతో స్పందించిన తహసీల్దార్ మాట్లాడుతూ పూర్తిస్థాయిలో విచారణ చేపడతామని, ఆక్రమణలు జరిగినట్లు తేలితే వెంటనే చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.

మంచు కురిసే వేళలో...

పరవాడ: పరవాడ పరిసర ప్రాంతాల్లో శనివారం వేకువ జామున దట్టమైన పొగ మంచు కురిసింది. సుమారు గంట పాటు పొగ మంచు కమ్మేసింది. గొర్లెవానిపాలెం పంచాయతీ పరిధి జేఎన్ఎన్‌యుఆర్‌ఎం గృహ సముదాయం, గౌతులచ్చన్ననగర్ ఫార్మా పునరావాస కాలనీ పరిసర ప్రాంతాల్లో పొగ మంచు దట్టంగా కురిసింది. స్థానికులు మంచును చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు.



జేఎన్ఎన్‌యుఆర్‌ఎం కాలనీ సమీపంలోని కొండపై పొగ మంచు

విద్యుత్ లైన్‌మన్‌కు గాయాలు

పరవాడ: విద్యుత్ స్తంభంపై నుంచి కిందికి పడి ఓ లైన్‌మన్ గాయాలపాలయ్యాడు. వాడచీపురపల్లిలో శుక్రవారం ఈ ఘటన జరిగింది. ఆర్ఈసీఎస్‌లో లైన్‌మన్‌గా పని చేస్తున్న కాండ్రేగుల సూర్యానారాయణ వాడచీపురపల్లి సంతబయలు సమీపంలో మరమ్మతుకు గురైన ఓ విద్యుత్ స్తంభంపైకి ఎక్కాడు. పని పూర్తి చేసుకుని కిందకు దిగుతున్న సమయంలో కాలు జారి కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో అతడికి గాయాలయ్యాయి. స్థానికులు అతనిని గాజువాకలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. ప్రస్తుతం అతని పరిస్థితి మెరుగ్గా ఉందని వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ట్యాంకర్ బోల్తా

పరవాడ: మండల పరిషత్ జంక్షన్ నుంచి లంకెలపాలెం వెళ్లే ప్రధాన రహదారిలోని ఇండస్ట్రియల్ పార్కు సమీపంలో శుక్రవారం ఫ్లైయాష్ లోడ్‌తో వెళ్తున్న ఓ ట్యాంకర్ బోల్తా పడింది. గాజువాక ప్రాంతానికి చెందిన ట్యాంకర్ సింహాద్రి ఎన్టీపీసీలోని ఫ్లైయాష్ సైలో పాయింట్‌కు శుక్రవారం వెళ్లింది. అక్కడ లోడ్ నింపుకుని తిరిగి వస్తుండగా ఇండస్ట్రియల్ పార్కు సమీపంలో ట్యాంకర్ ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనం ఒక్కసారిగా కుడి వైపుకు తిప్పడంతో కంగారు పడిన ట్యాంకర్ డ్రైవర్ వాహనాన్ని డివైడర్‌పైకి ఎక్కించాడు. దీంతో అదుపు తప్పి ట్యాంకర్ తిరగబడింది. అదృష్టవశాత్తు ఎవరికి ప్రమాదం జరగలేదు. ట్రాఫిక్ పోలీసులు అక్కడకు చేరుకొని రోడ్డు అడ్డంగా ఉన్న ట్యాంకర్‌ను తీయించారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.

9848212243 ikm.krishnamurty@gmail.com

క్లిక్.. పోస్ట్

Click.. Post

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.

వాట్సాప్ నంబర్: 70136 42413

సింధియా ప్రాంతంలో గణపతి ఉత్సవాల చిత్రాలు



బాలగణపతి రూపంలో...




కాకరలోవలో..



సింహాసనంపై గణనాథుడు



విల్లు చేతబట్టిన గణాధిపతి



శంకరుని రూపంలో



క్రాంతినగర్‌లో 'ఫేస్‌బుక్ వాల్' రూపంలో ఏర్పాటు చేసిన మండపం

మదర్ థెరెసాకు ఘన నివాళి



మదర్ థెరెసా చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న విద్యార్థులు

ఎన్ఏడీ జంక్షన్ : స్థానిక భాష్యం పాఠశాలలో మదర్ థెరెసా జయంతి వేడుకలు నిర్వహించారు.పాఠశాల ప్రిన్సిపాల్ కే.వెంకట్ మదర్ థెరెసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సేవకు విలువనిచ్చే వారు ప్రజలు మనస్సులో నిలిచిపోతారని, దానికి మదర్ థెరెసా జీవితం ఉదాహరణ అని అన్నారు. విద్యార్థులు ఆమెను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కల్వర్టు తొలగింపుతో వివాదం



స్థానికులతో మాట్లాడుతున్న జడ్సీ

గోపాలపట్నం : నగర పరిధి 66వ యల్లపువానిపాలెం గ్రామంలోని మీద వీధిలో కాలువ నుంచి మురుగునీరు సక్రమంగా ప్రవహించడం లేదు. దీంతో స్థానికులు కాలువపై ఉన్న కల్వర్టును ధ్వంసం చేశారు. దీంతో వివాదం నెలకొంది. స్థానికుల ఫిర్యాదు మేరకు జడ్సీ నల్లి శివాజీ ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. పారిశుధ్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, కాలువలను శుభ్రం చేయడం లేదని స్థానికులు ఆయనకు ఫిర్యాదు చేశారు. అయితే సమస్య ఉంటే అధికారులకు చెప్పాలి కానీ, అనుమతి లేకుండా కల్వర్టును ధ్వంసం చేయడం సరికాదని ఆయన జడ్సీ స్థానికులతో అన్నారు. సమస్య పరిష్కరిస్తామని జడ్సీ వారికి చెప్పారు.

కనకమ్మకు స్వర్ణ కిరీటం బహూకరణ



వన్‌టౌన్: శ్రీ కనక మహాలక్ష్మీ అమ్మవారికి ఒక భక్తుడు స్వర్ణ కిరీటాన్ని బహూకరించారు. వన్‌టౌన్ బురుజుపేట వాస్తవ్యులై ఉద్యోగ రీత్యా ముంబైలో ఉంటున్న ఈ భక్తుడు 281 గ్రాములతో స్వర్ణ కిరీటాన్ని తయారు చేయించి శనివారం దేవస్థాన ఈవో ఎస్.జ్యోతిమాధవికి అందజేశారు. ఈ కిరీటం విలువ రూ.ఎనిమిది లక్షలు ఉంటుందని ఆలయ వర్గాలు తెలిపాయి. కార్యక్రమంలో దేవస్థాన ఉద్యోగులు పాల్గొన్నారు.

బిహార్‌లో భారీ వర్షాలు - పలు రైళ్లు రద్దు

విశాఖపట్నం, ఆగస్టు 26: బిహార్‌లో భారీ వర్షాలు కురుస్తుండడంతో ఉత్తర సరిహద్దు రైల్వే జోన్‌లోని కతిహార్ డివిజన్‌లో రైల్వే ట్రాక్ పూర్తిగా దెబ్బతిన్నది. దీంతో తూర్పుకోస్తా రైల్వే పరిధి మీదుగా రాకపోకలు సాగించే పలు రైళ్లను రద్దు చేశారు.

రద్దయిన రైళ్లు

ఈనెల 27న త్రివేండ్రం-గౌహతి ఎక్స్‌ప్రెస్(12515); 28న గౌహతి-బెంగళూరు ఎక్స్‌ప్రెస్(12510), గౌహతి-సికింద్రాబాద్ ప్రత్యేక రైలు(07150), తాంబరం/చెన్నై ఎగ్మోర్-గౌహతి ఎక్స్‌ప్రెస్(15629); 29న కామాఖ్య-బెంగళూరు కంటోన్మెంట్ ఎక్స్‌ప్రెస్(12504), గౌహతి-బెంగళూరు ఎక్స్‌ప్రెస్(12510), త్రివేండ్రం-గౌహతి ఎక్స్‌ప్రెస్(12507); 30న గౌహతి-త్రివేండ్రం ఎక్స్‌ప్రెస్(12516), కామాఖ్య-యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(12552); 31న గౌహతి-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్(12514), కామాఖ్య-పూరి ఎక్స్‌ప్రెస్(15644), కన్యాకుమారి-డిబ్రూఘర్ ఎక్స్‌ప్రెస్(15905), తాంబరం-డిబ్రూఘర్ ఎక్స్‌ప్రెస్(15929); సెప్టెంబర్ మూడో తేదీన త్రివేండ్రం-గౌహతి ఎక్స్‌ప్రెస్(12515)లను రద్దు చేశారు. అయితే ఆయా ప్రాంతాలకు చేరే ప్రయాణికుల సౌకర్యార్థం ఈనెల 27న హౌరా-సికింద్రాబాద్ ((07183), త్రివేండ్రం-హౌరా(06515), హౌరా-బెంగళూరు(02502); 31న హౌరా-త్రివేండ్రం ఎక్స్‌ప్రెస్(06516) ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్టు రైల్వే అధికారులు పేర్కొన్నారు.

ఘనంగా అమ్మనాన్న చారిటబుల్ ట్రస్ట్ వార్షికోత్సవం

శ్రీహరిపురం: అమ్మనాన్న చారిటబుల్ ట్రస్ట్ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం మాజీ సైనికుల కాలనీలోని సామాజిక భవనంలో శనివారం జరిగింది. జీవీఎంసీ జోన్ 4 కమిషనర్ రమణమూర్తి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న సేవలను విస్తృతం చేయాలని కోరారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు ఛైర్మన్ రేవల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైద్యసహాయ అధికారి మురళీమోహన్, శీరం పైడిరాజు, వంశీ కిషోర్ యాదవ్, కోరాడ శ్రీను, కొత్తపల్లి ప్రభావతి, కోలాట శంకర్, ఉరుకూటి మహేష్ యాదవ్, కుమారి, నక్కాలక్ష్మణరావు, స్వర్ణలతతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



మహిళలకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న జడ్సీ రమణమూర్తి

మత్తు ఇంజక్షన్లతో ముగ్గురి అరెస్టు

మహారాణిపేట: మత్తు ఇంజక్షన్లు తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను హార్బర్ పోలీసులు అరెస్టు చేశారు. హార్బర్ పోలీస్‌స్టేషన్ సీఐ బంగారు పాప శనివారం వివరాలు వెల్లడించారు. ఒడిశా రాష్ట్రం రాయగడ్‌కు చెందిన దేబాషిస్ అలియాస్ అశోక్ సాహు(35)తో పాటు అల్లిపురానికి చెందిన బొండా శ్రీను, గంగిరెడ్డి గణేష్‌ను శనివారం మధ్యాహ్నం కాన్వెంట్‌జంక్షన్ వద్ద 174 నిషేధిత ఫోర్టువిన్ మత్తు ఇంజక్షన్లతో అదుపులోకి తీసుకున్నారు. వారు కొన్ని రోజులుగా ఈ ఇంజక్షన్లను ఒడిశా నుంచి విశాఖకు తరలిస్తున్నారు. విశాఖలో ఏజెంట్లను ఏర్పాటు చేసి వారితో వ్యాపారం కొనసాగిస్తున్నారు. పక్కా సమాచారంతో వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి నుంచి ఇంజక్షన్లతో పాటు రూ.53,500 నగదు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు.

రహదారి పనులు పరిశీలన

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతంలో ఇటీవల నిర్మించిన రోడ్లను పబ్లిక్ వర్క్స్ ఏఈ రత్నాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఈ రత్నాకర్ మాట్లాడుతూ పని నాణ్యత విషయంలో రాజీపడేది లేదన్నారు. పారిశ్రామిక ప్రాంతంలో నిర్వహిస్తున్న ప్రతి పనిలో నాణ్యతకు ప్రాధాన్యమిస్తున్నామని ఆయన తెలిపారు.

ఆత్మహత్యకు యత్నించిన యువతిని రక్షించిన పోలీసులు

పెందుర్తి : చినముషిడివాడలోని గణేశ్‌నగర్ ప్రాంతానికి చెందిన పీ నవీన అనే యువతి నగరంలోని బీవీకే కళాశాలలో డిగ్రీ చదివింది. ఒరాకిల్ సంస్థలో ఉద్యోగానికి ఎంపికయ్యింది. కళాశాలలో నోటీసుబోర్డులో ఉంచిన డిగ్రీ పరీక్షా ఫలితాల్లో ఆమె పాసైనట్లుగా ఉంది. అయితే డిగ్రీ ప్రొవిజనల్ సర్టిఫికేట్ కోసం శనివారం ఆమె ఆంధ్ర విశ్వవిద్యాలయానికి వెళ్లింది. అక్కడి అధికారులు వివరాలను తీసుకుని ఆమె పరీక్షలో తప్పినట్లు చెప్పారు. దీంతో మనస్థాపం చెందిన నవీన, తాను పరీక్షలు ఫెయిల్ అయ్యానని, జీవితం నాశనమైందని, పెందుర్తి నల్లక్వారీలో దూకి ఆత్మహత్య చేసుకుంటానని తన తల్లి అజితారాణి మొబైల్‌కు మెసేజ్ పెట్టింది. కంగారు పడిన అజితారాణి ఫోన్ చేసేందుకు ప్రయత్నించిన నవీన కాల్‌ను స్వీకరించలేదు. దీంతో ఆమె పోలీసులను ఆశ్రయించింది. పెందుర్తి సీఐ మురళీ ఆధ్వర్యంలో సిబ్బంది గాలింపు చేపట్టారు. శనివారం రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో నల్లక్వారీలోని నీళ్లలో కొట్టుమిట్టాడుతున్న నవీనను పోలీసులు గుర్తించారు. ఈతగాళ్లను రప్పించి నవీనను రక్షించి తల్లికి అప్పగించారు.

బిహార్‌లో భారీ వర్షాలు

పలు రైళ్లు రద్దు

విశాఖపట్నం, ఆగస్టు 26: బిహార్‌లో భారీ వర్షాలు కురుస్తుండడంతో ఉత్తర సరిహద్దు రైల్వే జోన్‌లోని కతిహార్ డివిజన్‌లో రైల్వే ట్రాక్ పూర్తిగా దెబ్బతిన్నది. దీంతో తూర్పుకోస్తా రైల్వే పరిధి మీదుగా రాకపోకలు సాగించే పలు రైళ్లను రద్దు చేశారు.

రద్దయిన రైళ్లు

ఈనెల 27న త్రివేండ్రం-గౌహతి ఎక్స్‌ప్రెస్(12515); 28న గౌహతి-బెంగళూరు ఎక్స్‌ప్రెస్(12510), గౌహతి-సికింద్రాబాద్ ప్రత్యేక రైలు(07150), తాంబరం/చెన్నై ఎగ్మోర్-గౌహతి ఎక్స్‌ప్రెస్(15629); 29న కామాఖ్య-బెంగళూరు కంటోన్మెంట్ ఎక్స్‌ప్రెస్(12504), గౌహతి-బెంగళూరు ఎక్స్‌ప్రెస్(12510), త్రివేండ్రం-గౌహతి ఎక్స్‌ప్రెస్(12507); 30న గౌహతి-త్రివేండ్రం ఎక్స్‌ప్రెస్(12516), కామాఖ్య-యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(12552); 31న గౌహతి-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్(12514), కామాఖ్య-పూరి ఎక్స్‌ప్రెస్(15644), కన్యాకుమారి-డిబ్రూఘర్ ఎక్స్‌ప్రెస్(15905), తాంబరం-డిబ్రూఘర్ ఎక్స్‌ప్రెస్(15929); సెప్టెంబర్ మూడో తేదీన త్రివేండ్రం-గౌహతి ఎక్స్‌ప్రెస్(12515)లను రద్దు చేశారు. అయితే ఆయా ప్రాంతాలకు చేరే ప్రయాణికుల సౌకర్యార్థం ఈనెల 27న హౌరా-సికింద్రాబాద్ ((07183), త్రివేండ్రం-హౌరా(06515), హౌరా-బెంగళూరు(02502); 31న హౌరా-త్రివేండ్రం ఎక్స్‌ప్రెస్(06516) ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్టు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

'కార్మికల సంక్షేమమే ఎన్ఎమ్‌యూ ధ్యేయం'

కూర్మన్నపాలెం: కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ఎన్ఎమ్‌యూ విశేష కృషి చేస్తోందని యూనియన్ ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసరావు అన్నారు. స్టీల్ సిటీ డిపోలో శనివారం నిర్వహించిన ఎన్ఎమ్‌యూ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేయూతనిస్తే ఆర్టీసీని సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి గండి రామకృష్ణ ఎన్ఎమ్‌యూలో చేరడాన్నిఅభినందించారు. కార్యక్రమంలో శ్రీనివాసరాజు, పీఓఎం రాజు, పీవీ మోహన్, రావు, వాసు పాల్గొన్నారు.

'పట్టాల్లో షరతులు తొలగించాలి'

గాజువాక టౌన్: గాజువాక హౌస్ కమిటీ జీవో 301లో షరతులను ఎత్తివేయాలని, ఇళ్ల యజమానులకు సర్వహక్కులు కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎ.జె.స్టాలిన్ డిమాండ్ చేశారు. ఇళ్ల పట్టాలపై ఆంక్షలను తొలగించాలని డిమాండ్ చేస్తూ శనివారం సీపీఐ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షరతులు విధించడంతో ఎందుకూ పనికిరాకుండా పోయాయని ఆరోపించారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి మార్కొండేయులు, నాయకులు జి.రాంబాబు, బి.వెంకటరావు, టిఎస్.మూర్తి, యేల్లేటి శ్రీనివాసరావు, జి.వామనమూర్తి, పోలారావు, ఎంఎస్.మూర్తి, రామారావు, జి.గురునాథరావు పాల్గొన్నారు.

హౌసింగ్‌కు ప్రభుత్వం ప్రాధాన్యం: ఎస్ఈ

గాజువాకటౌన్: హౌసింగ్‌కు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హౌసింగ్ బోర్డు ఎస్ఈ కుమార్, ఈఈ నరసింహమూర్తి అన్నారు. గాజువాక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో కుమార్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం గురించి వివరించారు.

'సెల్ టవర్ ఏర్పాటుపై ఆందోళన'

అక్కిరెడ్డిపాలెం: మిందిలోని గుడివాడ అప్పన్న కళాప్రాంగణం సమీపంలో శుక్రవారం ప్రైవేటు సెల్ టవర్ ఏర్పాటు చేయడంపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. టవర్‌ను తొలగించాలని కోరుతూ శనివారం గాజువాక తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. తొలగించని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని మాజీ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, ఈటి శ్రీను స్పష్టం చేశారు.

'పరిసరాల పరిశుభ్రత అవసరం'

కూర్మన్నపాలెం: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచవలసిన బాధ్యత పారిశుధ్య సిబ్బందిపై ఉందని జీవీఎంసీ ఏఎంఓహెచ్ అధికారి జయరామ్ అన్నారు. 53వ వార్డు కల్యాణ మండపంలో శనివారం పారిశుధ్య సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శానిటరీ సిబ్బంది సలహాలను పాటిస్తూ పారిశుధ్యం సిబ్బంది రహదారులను, డ్రైనేజీలను, మురుగు కాలువలను శుభ్రం చెయ్యాలని తెలిపారు.

ఘనంగా మదర్ థెరెసా జయంత్యుత్సవం

అగనంపూడి: స్థానిక మహాత్మా గాంధీ సేవా సంఘం ఆధ్వర్యంలో మదర్ థెరెసా జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. థెరెసా చిత్రపటానికి టీడీపీ వార్డు అధ్యక్షుడు చిత్తా కనకరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రాజు, రామారావు, స్థానిక నాయకులు తాతారావు, తులసీ, సంఘం ప్రతినిధులు చిత్తా రామారావు, ఇందల ప్రసాద్, సత్తిబాబు, గణేశ్ తదితరులు. గొన్నవానిపాలెం ఏబీఎస్ పబ్లిక్ స్కూల్లో మదర్ థెరెసా జయంతి సందర్భంగా 50 మంది అనాథ బాలలకు మధ్యాహ్నం భోజనం సమకూర్చారు. ఈ కార్యక్రమంలో కొండయ్య, తిరుపతమ్మ, దీపక్, పద్మజ పాల్గొన్నారు.

కాగా.. స్థానిక సీహెచ్‌సీ ప్రాంగణంలోని థెరెసా విగ్రహానికి కనీసం ఓ పూలమాల వేసి నివాళులర్పించడంలో వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం వహించడంపై స్థానికులు విస్మయం వ్యక్తం చేశారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మాధవ్


రొట్టెలు అందజేస్తున్న కనకరాజు తదితరులు

పెదగంట్యాడ: రక్తదానం చేసేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని ఎమ్మెల్యే పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. మదర్ థెరెసా జయంతిని పురస్కరించుకుని నడుపూరులోని సంస్కార్ స్కూల్‌లో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసి మాధవ్ మాట్లాడుతూ రక్తదానంపై అపోహలు విడనాడాలన్నారు. సుమారు 60 మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నివాస్, సిరసపల్లి నూకరాజు, రమేష్ చంద్ర, నగేష్, చైతన్య, చేతన్ తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు తక్కువ వడ్డీకే రుణాలు

ది విశాఖ కో-ఆపరేటివ్ బ్యాంక్ చెర్మన్ ఎమెరిటస్ మానం ఆంజనేయులు


మాట్లాడుతున్న మానం ఆంజనేయులు

గాజువాక టౌన్: సాధారణ, మధ్య తరగతి ఖాతాదారులకు విశిష్ట సేవలందించడంలో ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్-గాజువాక బ్రాంచి ముందుందని బ్యాంక్ చెర్మన్ ఎమెరిటస్ మానం ఆంజనేయులు పేర్కొన్నారు. గాజువాక బీసీ రోడ్డులో శనివారం జరిగిన గాజువాక బ్రాంచి సభ్యుల మహాసభలో ఆయన మాట్లాడుతూ గాజువాక శాఖలో 5509 మంది ఖాతాదారులు ఉన్నారన్నారు. రూ.259.80 కోట్ల డిపాజిట్లు ఉన్నాయని, ఖాతాదారులకు రూ.148.41కోట్ల రుణాలు అందించామన్నారు. చిరు వ్యాపారులు, వ్యవసాయదారలకు తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తున్నామన్నారు. బ్యాంక్ చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు మాట్లాడుతూ గాజువాక పారిశ్రామిక ప్రాంతంలో బ్యాంక్ అందిస్తున్న సేవలను గుర్తించి ఖాతాదారుల సంఖ్య పెరుగుతోందన్నారు. ఈ సమావేశంలో బ్యాంక్ డైరెక్టర్ ఎ.జె.స్టాలిన్, బ్రాంచ్ మేనేజర్ బొట్టా పార్థసారథి, ఖాతాదారులు పాల్గొన్నారు.

ఆర్‌పీ శ్రీవాత్సవకు అభినందనలు


శ్రీవాత్సవను అభినందిస్తున్న దృశ్యం

ఉక్కుటౌన్‌షిప్: కోల్ ఇండియా లిమిటేడ్ (సీఐఎల్) డైరెక్టర్ (పర్సనల్ అండ్ ఐఆర్)గా విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న రామ్‌ప్రకాష్ శ్రీవాత్సవను ఎంపికవడంతో ఆయనకు పలువురు కార్మిక సంఘ నాయకులు అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో నాయకులు మంత్రి రాజశేఖర్, నీరుకొండ రామచంద్రరావు, ఎన్.రామారావు, జె.అయోధ్యరాం, గంగవరం గోపి, బి.వెంకటరావు, యేల్లేటి శ్రీనివాసరావు, డి.వి.రమణారెడ్డి తదితరులు ఉన్నారు.

'ఉక్కు ఉద్యోగుల సంక్షేమానికి కృషి'

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం శనివారం స్టీల్‌ప్లాంట్ సీడబ్ల్యూసీ-1లో జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.అన్వేష్ మాట్లాడుతూ ఉక్కు ఉద్యోగుల సంక్షేమానికి విశేష కృషి చేశామన్నారు. ఈ సందర్భంగా 2015-16, 16-17 రిపోర్టును ప్రధాన కార్యదర్శి సమర్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు ఎం.రాములు, ఎ.సురేష్‌బాబు, సిహెచ్.సుదర్శనం, ఆర్.అప్పారావు, దీవెన్‌రాజు, కృపానందం, రామ్మోహన్, సాంబశివ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న అన్వేష్

నేడు పూర్వవిద్యార్థుల సమావేశం

పెదగంట్యాడ: స్థానిక విశాఖ విమల విద్యాలయం 2002 బ్యాచ్ పదవ తరగతి పూర్వవిద్యార్థుల సమావేశం ఆదివారం పాఠశాలలో నిర్వహిస్తున్నట్టు పూర్వ విద్యార్థి మొల్లి పెంటిరాజు తెలిపారు. పాఠశాల అభివృద్ధిపై పలు అంశాలు చర్చించి, కమిటీని ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

డివైడర్‌పైకి దూసుకెళ్లిన ట్యాంకర్.. తప్పిన ప్రమాదం

అగనంపూడి: అగనంపూడి కూడలిలో శనివారం పెను ప్రమాదం తప్పింది. వివరాలిలా ఉన్నాయి. ఉదయం కొవ్వూరు నుంచి నగరానికి వస్తున్న ఆయిల్ ట్యాంకర్ అగనంపూడి కూడలికి వచ్చేసరికి అదుపు తప్పి డివైడర్‌పైకి దూసుకుపోయింది. లారీ వేగానికి ముందు టైర్లు పేలిపోయి పెద్ద శబ్దం రావడంతో ఏం జరిగిందోనని స్థానికులు ఆందోళన చెందారు. ఈ ఘటనలో ఏ ప్రమాదం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ట్రాఫిక్ ఎస్ఐ జగ్గారావు రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేశారు.


డివైడర్‌పైకి దూసుకెళ్లిన ఆయిల్ ట్యాంకర్

విద్యార్థులకు టీకాలు వేయించండి

అగనంపూడి: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం తట్టు, రుబెల్లా టీకాలు వేశారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన హెచ్ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ తొమ్మిది నెలల నుంచి పదిహేనేళ్ల వయసు కలిగిన చిన్నారులకు తప్పకుండా ఈ టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ బీవీ రామారావు, ఉపాధ్యాయులు పి.కృష్ణవేణి, స్వర్ణ, సత్యవేణి, పాపయ్యమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

సినిమా గైడ్

కన్య స్ర్కీన్ 1: ఫిదా
స్ర్కీన్-2: వివూరం
శ్రీకన్య స్ర్కీన్-3: ఆనందో బ్రహ్మ
విశేష్: ప్రతిక్షణం; **లక్ష్మి:** అర్జున్ రెడ్డి
లక్ష్మీకాంత్: నిన్ను కోరి
మోహిని(70ఎంఎం): జయ జానకీ నాయక
మోహిని (35 ఎంఎం): లై
మోహిని (మినీ): అర్జున్‌రెడ్డి
అరుణ(పెదగంట్యాడ): వివేకం
అన్నపూర్ణ(కూర్మన్నపాలెం): వివేకం
ఎస్‌వీసి లిఖిత (శ్రీహరిపురం): వివేకం
ఎస్‌టీబీఎల్ స్ర్కీన్1: నేనేరాజు.. నేనే మంత్రి (ఫస్ట్ షో, సెకెండ్ షో); **స్ర్కీన్2:** ఆనందోబ్రహ్మ (2 షోస్), అరున్‌రెడ్డి (2 షోస్) **స్ర్కీన్3:** వివేకం

కొలువుదీరిన ఉత్సవ గణపతులు

అంగరంగ వైభవంగా ప్రారంభమైన ఉత్సవాలు...వాడవాడలా వెలసిన మండపాలు


సుందర్‌నగర్‌లో విగ్రహం


ఎంవీపీ సెక్టార్-5 మండపం పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే


పెదవాల్తేరులో రాక్షససంహార వినాయకుడు


నార్త్‌షిర్డీసాయి ఆలయంలో పూజలు


ఏయూలో జరిగిన పూజల్లో పాల్గొన్న వీసీ నాగేశ్వరరావు


పెదజాలరిపేటలో భారీ విగ్రహం

ఎంవీపీ కాలనీ/ ఆరిలోవ/ వెంకోజిపాలెం/ పెదవాల్తేరు: వినాయకుని ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం చవితిని పురస్కరించుకుని పలు చోట్ల మండపాలపై వివిధ రకాల వినాయకులు కొలువు దీరారు. మండపాలకు భిన్నమైన సెట్లు వేసి నిర్వాహకులు ఆకట్టుకున్నారు. పలు మండపాల వద్ద వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరిస్తున్నాయి. ఎంవీపీ సెక్టార్-5లోని వినాయక మందిరంలో నిర్వహించిన పూజల్లో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రైతుబజార్, అప్పుఘర్ ప్రాంతాల్లో ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో గణపతి నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు, ఏయూ సెక్యూరిటీ కార్యాలయం వద్ద ఉద్యోగులు గణపతి మందిరాలను ఏర్పాటు చేశారు. శుక్రవారం జరిగిన పూజల్లో ఉపకులపతి జి.నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఆరిలోవ పరిధిలోని వీధివీధినా వినాయక ఉత్స వాలు జరుగుతున్నాయి.

పాతడెయిరీఫారం సమీపంలోని సుందర్‌నగర్ జంక్షన్‌లో గోల్డెన్ యూత్ ఏర్పాటుచేసిన 11 అడుగుల మట్టి వినాయకుడు ఆకట్టుకుంటున్నాడు. తొమ్మిది రోజులు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు తిరుపతిరావు తెలిపారు. చినగదిలి నార్త్‌షిర్డీసాయి ఆలయంలోని వినాయక మందిరంలో వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చీఫ్ వానపల్లి అప్పారావు ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. కొత్తవెంకోజిపాలెం గ్రామ సేవా సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఉత్సవాల్లో ఏర్పాటు చేసిన 26 అడుగుల భారీ విగ్రహం ఆకట్టుకుంటోంది. సంఘం అధ్యక్షుడు బోర వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాలు జరుగుతున్నాయి. కొత్తవెంకోజిపాలెం బస్టాప్, జేఆర్‌నగర్ అసోసియేషన్, హెచ్‌బీకాలనీలోని బాయ్స్ అండ్ బాయ్స్, రెల్లివీధి శబరి సేవా సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు సాగుతున్నాయి. కేఆర్ఎం కాలనీ శ్రీశివ సాయినగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన త్రిముఖ గణపతి ఆకట్టుకుంటోంది. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేసి నట్లు సంఘం ప్రతినిధి వి.సత్యనారాయణ చౌదరి తెలిపారు. కృష్ణా కళాశాల సమీపంలోని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక్కడికి సమీపంలో తోపుడు బండ్ల, దుకాణ వర్తకులు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

సంపత్ వినాయగర్ ఆలయంలో ప్రత్యేక పూజలు

తొలిరోజు దర్శించుకున్న కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు, రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు

ఆకట్టుకుంటున్న సాంస్కృతిక కార్యక్రమాలు



ఉత్సవాల సందర్భంగా సంపత్ వినాయకునికి అలంకరణ

ఆశీల్‌మెట్ట: ఆశీల్‌మెట్టలో కొలువుదీరిన సంపత్ వినాయగర్ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. చవితి సందర్భంగా శుక్రవారం తెల్లవారు జామున రెండు గంటల నుంచే స్వామికి ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. ప్రత్యేక అభిషేకం అనంతరం గణపతి హోమం నిర్వహించిన తరువాత భక్తులను దర్శనానికి అనుమతించారు. కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజుతో, రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావుతోపాటు పోలీస్ కమిషనర్ యోగానంద్, కమిషనర్ హరినారాయణన్, ఇతర అధికారులు స్వామిని దర్శించుకున్నారు. తొలిరోజు రాజశేఖర్ ఆధ్వర్యంలో అన్నమయ్య సంకీర్తనలహరి జరిగింది. శనివారం స్వామి బాలగణపతి అవతారంలో దర్శనం ఇచ్చారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీవిష్ణు సహస్రనామ పారాయణంతోపాటు గోవిందనామ సంకీర్తనలు చేశారు. మధ్యాహ్నం 12.30 నుంచి నారాయణసేవ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా గురు సహస్రావాని డాక్టర్ కదిమిళ్ల ఆధ్యాత్మిక ప్రవచనాలు జరిగాయి. ఆదివారం స్వామి ఆదిగణపతి అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు మోహన్‌గురుస్వామి ఆధ్వర్యంలో పూజలు, ఈఓ జ్యోతి మాధవి పర్యవేక్షణలో ఉత్సవాలు జరుగుతున్నాయి.


కొత్తవెంకోజిపాలెంలో విగ్రహానికి పూజలు చేస్తున్న భక్తులు


కేఆర్ఎం కాలనీలోని త్రిముఖ వినాయకుడు


ఎంవీపీ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడు


ఎంవీపీ కాలనీలోని ఓ మండపం సెట్

ఉద్యోగ మేళాలో 30 మంది ప్రాథమిక ఎంపిక

ఎంవీపీ కాలనీ: హైదరాబాద్‌కు చెందిన హాస్పిరా హెల్త్‌కేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఏయూ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో నిర్వహించిన ఉద్యోగ మేళాలో ప్రాథమికంగా 30 మంది ఎంపికయ్యారు. ఎమ్మెస్సీ ఫైనలియర్ ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఎనలైటికల్ కెమిస్ట్రీ, అప్లైడ్ కెమిస్ట్రీ, మైక్రోబయాలజీ చదువుతున్న 65 మంది విద్యార్థులు రాత పరీక్షకు హాజరుకాగా 30 మందిని ఎంపిక చేశారు. వీరికి గ్రూప్ డిస్కషన్స్, టెక్నికల్, హెచ్ఆర్ రౌండ్స్ నిర్వహించారు. వీరి నుంచి తుది జాబితా ఎంపిక చేస్తారు. సంస్థ ప్రతినిధులు ఎం.బాలసుబ్రమణియన్, సుబ్రమణ్యశర్మ, శివశంకరనారాయణ్ తదితరులు, ఏయూ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ వై.వెంకటేశ్వరారవు, డాక్టర్ బసవయ్య, తదితరులు పాల్గొన్నారు.

మొక్కల్ని మనం సంరక్షిస్తే అవి మనల్ని కాపాడుతాయి

ఆరిలోవ: మొక్కల్ని మనం కాపాడితే అవి మనల్ని కాపాడుతాయని అటవీ శాఖ చీఫ్ కన్సర్వేటర్ రాహుల్‌పాండే అన్నారు. 68వ వనమహోత్సవాన్ని పురస్కరించుకుని ఇందిరాగాంధీ జంతు ప్రదర్శన శాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని బాదం మొక్కను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫలాలను ఇచ్చే మొక్కలను నాటడం వల్ల నీడతోపాటు ఫలసాయం కూడా లభిస్తుందని చెప్పారు. ఉడుతల వంటి చిన్నచిన్న జీవులకు పండ్లు ఆహారంగా లభిస్తాయన్నారు. పచ్చదనం పెరిగితే కాలుష్య సమస్య తీరుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జూ క్యూరేటర్ విజయ్‌కుమార్, ఏసీ-2 రాజారావు, ఫారెస్టర్లు పాల్గొన్నారు.



జూలో మొక్కనాటి మట్టి పోస్తున్న రాహుల్‌పాండే, జ్యూ క్యూరేటర్

నిమజ్జనం వేళ అప్రమత్తంగా ఉండాలి


తీరపరిశీలనకు వచ్చిన సీఐ

ఆరిలోవ/విశాలాక్షినగర్: వినాయక నిమజ్జనం సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు అప్రమత్తంగా వ్యవహరించాలని, పోలీసులు సూచించిన నిబంధనలు పాటించాలని ఆరిలోవ సీఐ షణ్ముఖరావు తెలిపారు. శనివారం నిమజ్జన ప్రాంతాలను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ విగ్రహాల నిమజ్జనానికి తమ పరిధిలో మూడు తీరప్రాంతాలు ఏర్పాటు చేశామన్నారు. జోడుగుళ్లపాలెం, సాగర్‌నగర్, రుషికొండ ప్రాంతాల్లో వినాయకుని నిమజ్జనం చేసుకోవచ్చని చెప్పారు. నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 90 మంది గజ ఈతగాళ్లను నియమించినట్లు తెలిపారు.

అభాగ్యుల హృదయ నేస్తం



నిర్మల్ హృదయ్ భవన్

- అనాథలను అక్కున చేర్చుకున్న నిర్మల హృదయ్
- 1984లో మదర్ థెరిస్సా చేతుల మీదుగా ప్రారంభం
- మూడు దశాబ్దాలుగా సేవలు

మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా..



ఆశ్రమంలోని అనాథలు

జ్ఞానాపురం: ఎందరో అభాగ్యులకు ఆశ్రయమిచ్చింది. వారి ఆలనాపాలనా చూస్తోంది. వారికి తోడుగా నిలుస్తోంది. సేవల్లో ముందుంటోంది.. అదే జ్ఞానాపురంలోని నిర్మల హృదయ్ భవన్. ఈ భవన్‌ను స్వయంగా మదర్ థెరిస్సా 1984లో జ్ఞానాపురంలో ప్రారంభించారు. నిర్మల హృదయ్ భవన్‌కు ప్రపంచ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో 750 శాఖలు ఉన్నాయి. ప్రధాన కార్యాలయం కోల్‌కతాలో ఉంది. నగరంలోని ఈ శాఖ మూడు దశాబ్దాలుగా అనాథలకు చేయూతనిస్తోంది. ఫుట్‌పాత్‌లు, రైల్వే స్టేషన్, బస్టాండ్‌లపై ఉండే అనాథలను చేరదీసి వారికి మంచి ఆహారం, వస్త్రాలు, వైద్యం అందించి నీడ నిస్తున్నది. ఇక్కడ ఆశ్రయం పొందుతున్న వారిలో వృద్ధులు అధికం. కొంత మంది మతిస్థిమితం లేనివారు కూడా ఉన్నారు. వీరికి సేవలందించేందుకు ఆరుగురు సిస్టర్లు ఉన్నారు.

ఉచిత వైద్య సేవలు

ఈ ఆశ్రమంలోని అభాగ్యులకు సత్యసాయి ఆస్పత్రి తరపున వైద్యులు, మానసిక చికిత్సాలయం నుంచి డాక్టర్ రామిరెడ్డి ఉచితంగా వైద్య సేవలందిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు మినహా ఇతరత్రా పన్నుల నుంచి మినహాయింపు ఇస్తుంది. జీవీఎంసీ ఉచితంగా నీటి సరఫరా చేస్తున్నది. ప్రస్తుతం ఇందులో 84 మంది అభాగ్యులున్నారు.

కూరగాయల సాగు

ఆశ్రయం పొందుతున్న వారికి మంచి ఆహారం అందించాలనే ఉద్దేశంతో ఈ భవన్ ప్రాంగణంలోని కొంత భాగంలో పంటలు పండిస్తున్నారు. అరటి తోట ఏపుగా పెరుగుతున్నది. ఇక్కడ ఆశ్రయం పొందుతున్నవారిలో కొందరు కలుపు మొక్కలు తీయడం, మొక్కలకు నీరు పోయడం వంటి పనులు చేస్తుంటారు. ఈ పంటలతో ప్రాంగణం పచ్చదనంతో కళకళలాడుతోంది.



నిర్మల హృదయ్‌లో..



జగదాంబ వద్ద రొట్టెలు పంపిణీ చేస్తున్న దృశ్యం



చేయూత ఆధ్వర్యంలో ఆహార పొట్లాల పంపిణీ

ఘనంగా మదర్ థెరిస్సా జయంతి

జ్ఞానాపురం: మదర్ థెరిస్సా జయంతి వేడుకలను శనివారం నిర్మల్ హృదయ్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. జ్ఞానాపురం జూబ్లీ ఉన్నత పాఠశాల తరపున 200 మంది విద్యార్థులు ఈ భవన్‌లోని అనాథలను పరామర్శించారు. స్కూల్ తరపున ప్రధానోపాధ్యాయిని సిస్టర్ మంజుల రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. 44వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడు వేలంగిణిరావు అనాథలకు రొట్టెలు,పండ్లు పంపిణీ చేశారు. జోయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జోనల్ కమిషనర్ ఎస్.రమణమూర్తి, ఎస్ఐ సూర్యనారాయణ తదితరులు నిరుపేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. 28వ వార్డులో విద్యార్థులకు సామాజిక కార్యకర్త రాము పుస్తకాలు పంపిణీ చేశారు. నాగిరెడ్డి, శ్రీను పాల్గొన్నారు.





మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

ఉచిత నేత్ర వైద్య శిబిరం

పూర్ణామార్కెట్: మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా శనివారం 26వ వార్డు పండా వీధిలో లక్ష్మణ్ యూత్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 26వ వార్డు టీడీపీ అధ్యక్షుడు బుచ్చా రామిరెడ్డి, లక్ష్మణ్‌యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.లక్ష్మణ్, అమృత హృదయ్ ప్రతినిధి కోన ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఆహార పొట్లాల పంపిణీ

పూర్ణామార్కెట్: పూర్ణామార్కెట్ వద్ద ఉన్న చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలు, అభాగ్యులకు ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. ఫౌండేషన్ అధ్యక్షుడు పీరికట్ల రాము, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మందులు పంపిణీ

జగదాంబ సెంటర్: జోయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం జగదాంబ పరిధిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం రోగులకు కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ అర్జున్ మందులు, బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జోయ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు లక్ష్మణరావు, డాక్టర్లు రాజేశ్వరరావు, కృష్ణారావు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

'మదర్ థెరిస్సా సేవలు ప్రపంచానికే ఆదర్శం'

విశాఖపట్నం: మదర్ థెరిస్సా సేవలు ప్రపంచానికే ఆదర్శమని ఎమ్మెల్సీ డాక్టర్ ఎంవీవీఎస్ మూర్తి అన్నారు. థెరిస్సా జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ థెరిసాకు విశాఖతో ఉన్న అనుబంధం ప్రత్యేకమైనదని, ఆమె స్ఫూర్తితో ఎందరో సేవా మార్గాన్ని ఎంచుకున్నారని తెలిపారు.

కనకమ్మకు స్వర్ణ కిరీటం బహూకరణ



వన్‌టౌన్: శ్రీ కనక మహాలక్ష్మీ అమ్మవారికి ఒక భక్తుడు స్వర్ణ కిరీటాన్ని బహూకరించారు. ముంబైలో స్థిరపడిన వన్‌టౌన్ బురుజుపేట వాస్తవ్యుడైన భక్తుడు 281 గ్రాములతో ఈ స్వర్ణ కిరీటాన్ని తయారు చేయించి శనివారం ఆలయ ఈవో ఎస్.జ్యోతిమాధవికి అందజేశారు. ఈ సందర్భంగా సదరు భక్తునితో అమ్మవారికి పంచామృతాభిషేకాలు జరిపించారు. ఈ కిరీటం విలువ రూ.ఎనిమిది లక్షలు ఉంటుందని ఆలయ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ డబ్ల్యు.భాస్కరరావు, ధర్మకర్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు.



కళాకారులకు గుర్తింపు కార్డు ఇస్తున్న దృశ్యం

'రంగ స్థల కళాకారులను ఆదుకోవాలి'

మహారాణిపేట: రంగ స్థల కళాకారులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని బీజేపీ మెడికల్ సెల్ కన్వీనర్ ఆర్.రవికుమార్ అన్నారు. శనివారం మహారాణిపేటలో ఉత్తరాంధ్ర రంగ స్థల కళాకారుల ఐక్య సేవా సంఘం ఉపాధ్యక్షుడు ఉప్పాడ అప్పారావుకు ప్రభుత్వ గుర్తింపు కార్డును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కళాకారులకు అందించే సంక్షేమ పథకాలను ఈ కార్డు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కె.సత్యనారాయణ, వి.మారుతీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అవసాన దశలో అందించే వైద్యంపై అవగాహన

మహారాణిపేట: అవసాన దశలో ఉన్నవారికి ఉపశమనం కలిగించే వైద్యాన్ని అందించాలని ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.సుధాకర్ సూచించారు. శనివారం ఆంధ్ర వైద్య కళాశాలలో ఇంటిగ్రేషన్ ఆఫ్ పెలేటివ్ కేర్ అనే అంశంపై కమ్యూనిటీ మెడిసిన్ వైద్యులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్ ఎం.ఆర్.రాజగోపాల్, డాక్టర్ బి.దేవి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

బిహార్‌లో భారీ వర్షాలు

పలు రైళ్లు రద్దు

విశాఖపట్నం, ఆగస్టు 26: బిహార్‌లో భారీ వర్షాలు కురుస్తుండడంతో ఉత్తర సరిహద్దు రైల్వే జోన్‌లోని కతిహార్ డివిజన్‌లో రైల్వే ట్రాక్ పూర్తిగా దెబ్బతిన్నది. దీంతో తూర్పుకోస్తా రైల్వే పరిధి మీదుగా రాకపోకలు సాగించే పలు రైళ్లను రద్దు చేశారు.

రద్దయిన రైళ్లు

ఈనెల 27న త్రివేండ్రం-గౌహతి ఎక్స్‌ప్రెస్(12515); 28న గౌహతి-బెంగళూరు ఎక్స్‌ప్రెస్(12510), గౌహతి-సికింద్రాబాద్ ప్రత్యేక రైలు(07150), తాంబరం/చెన్నై ఎగ్మోర్-గౌహతి ఎక్స్‌ప్రెస్(15629); 29న కామాఖ్యా-బెంగళూరు కంటోన్మెంట్ ఎక్స్‌ప్రెస్(12504), గౌహతి-బెంగళూరు ఎక్స్‌ప్రెస్(12510), త్రివేండ్రం-గౌహతి ఎక్స్‌ప్రెస్(12507); 30న గౌహతి-త్రివేండ్రం ఎక్స్‌ప్రెస్(12516), కామాఖ్యా-యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(12552); 31న గౌహతి-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్(12514), కామాఖ్యా-పూరి ఎక్స్‌ప్రెస్(15644), కన్యాకుమారి-డిబ్రూఘర్ ఎక్స్‌ప్రెస్(15905), తాంబరం-డిబ్రూఘర్ ఎక్స్‌ప్రెస్(15929); సెప్టెంబర్ మూడో తేదీన త్రివేండ్రం-గౌహతి ఎక్స్‌ప్రెస్(12515)లను రద్దు చేశారు. అయితే ఆయా ప్రాంతాలకు చేరే ప్రయాణికుల సౌకర్యార్థం ఈనెల 27న హౌరా-సికింద్రాబాద్ ((07183), త్రివేండ్రం-హౌరా(06515), హౌరా-బెంగళూరు(02502); 31న హౌరా-త్రివేండ్రం ఎక్స్‌ప్రెస్(06516) ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్టు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.


తాటిచెట్లపాలెం : జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ ఆధ్వర్యంలో వరసిద్ధి వినాయకుడు


మర్రిపాలెం : మహారాణివీధిలో ప్రతిష్టించిన విఘ్నేశ్వరుడు



తాటిచెట్లపాలెం : నరసింహనగర్ యూత్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో వేణుగోపాల వినాయకుడి విగ్రహం


సీతంపేట : కేరళ స్వామి అవతారంలో వినాయకుడు

భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలు

- వీధివీధినా మండపాల ఏర్పాట్లు
- భిన్న రూపాల్లో దర్శనమిస్తున్న గణనాథుడు
- ఆలయాలు, వీధుల్లో విద్యుద్దీపాల ధగధగలు
- వెల్లివిరుస్తున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక శోభ


లక్ష్మీవినాయక ఆలయంలో నవనీత గణపతి


మురళీనగర్ : వర్మ కాంప్లెక్స్, సత్యనగర్‌లో వినాయకులు

వినాయకచవితి మహోత్సవాన్ని శుక్రవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ప్రతి వీధిలో అనేక చోట్ల మండపాలు ఏర్పాటు చేసి లంబోధరుడి విగ్రహాలను ఏర్పాటు చేశారు. యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేటు సంస్థలు.. తదితరాల ఆధ్వర్యంలో వేడుకలను కన్నులపండువగా నిర్వహిస్తున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పలుచోట్ల ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. దీంతో బయట ఎక్కడ చూసినా కోలాహలం కనిపిస్తున్నది. సాయంత్రం వేళ గణపతి మండపాలను వీక్షించేందుకు ప్రజలు వెల్లువెత్తుతుండడంతో రహదారులు, వీధులు రద్దీగా మారుతున్నాయి. ముఖ్యంగా.. చిన్నారులు, యువత ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

మర్రిపాలెంలో..

మర్రిపాలెం : ఈ ప్రాంతంలోని పలు కాలనీల్లో భారీ మండపాలను ఏర్పాటు చేసి వినాయక మండపాలను ఏర్పాటు చేశారు. మర్రిపాలెం రైల్వే క్వార్టర్స్‌లో శ్రీగణేష్ పూజామహోత్సవ యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో 25 అడుగుల బారీ వినాయకుడిని ప్రతిష్టించారు. పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నగర టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు మోహన్, రాంబాబు, శివకృష్ట తదితరులు పాల్గొన్నారు.

మహారాణీవీధిలోని నెహ్రూ మెమోరియల్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో టీడీపీ 40వ వార్డు అధ్యక్షుడు ఎండీ జాకీరుద్దీన్ పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కోసెట్టి రమణజీ, కొలుసు ప్రసాద్, రత్నం నాగరాజు, కొలుసు సత్యారావు, కనకరాజు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

మురళీనగర్‌లో..

మురళీనగర్ : మురళీనగర్, పట్టాభి రెడ్డి గార్డెన్స్, వర్మా కాంప్లెక్స్, ఎన్జీజీవోస్ కాలనీ ప్రాంతాల్లో మండపాలను ఏర్పాటు చేసి సుందరంగా అలకంరించారు. వర్మా కాంప్లెక్స్ వద్ద క్రియేటివ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 50 అడుగుల మృణ్మయ గణపతి విగ్రహాన్ని భక్తులు పెద్దఎత్తున దర్శించుకున్నారు. అలాగే సత్యనగర్-2లో పద్మంపై ఆశీనుడైన వినాయకుడు ఆకర్షిస్తున్నాడు.


సీతమ్మధార : ఆర్ అండ్ బీ క్వార్టర్స్ పార్కులో 18 అడుగుల వేంకటేశ్వర స్వామి రూపంలో

సీతంపేటలో..

సీతంపేట : నరసింహనగర్ యూత్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో మయూరంపై వేణుగోపాల్ స్వామి రూపంలో వినాయకుడిని ఏర్పాటు చేశారు. దీన్ని న్యాయవాది పి.శ్రీనివాస్,నాని ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు.

స్థానిక శ్రీకృష్ణ విద్యామందిర్ పాఠశాల ఎదురుగా శ్రీచైతన్య అసోసియేషన్ ఆధ్వర్యంలో కేరళలో ప్రసిద్ధిగాంచిన ఓ ఊరిలోని గల వినాయకుడి రూపంలో విగ్రహాన్ని ప్రతిష్టించారు. మతాలకు అతీతంగా వినాయకుడిని పూజిస్తున్నామని సభ్యులు ఇబ్రహీం, మహేంద్ర, వెంకటేష్ తెలిపారు.

సీతమ్మధారలో..

సీతమ్మధార : స్థానిక ఆర్ అండ్ బీ క్వార్టర్స్‌లో గల పార్క్‌లో యంగ్‌బాయ్స్‌యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 18 అడుగుల వెంకటేశ్వరస్వామి రూపంలో వినాయకుడు చూపరులను ఆకట్టుకుంటున్నాడు. పూజా కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు సీహెచ్ త్రినాథ్, సురేష్, రవి, రాజేంద్ర, లక్ష్మణ్, కిషోర్, శివ, హేమంత్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

తాటిచెట్లపాలెంలో..

తాటిచెట్లపాలెం : ఆశవానిపాలెం జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ ఆధ్వర్యంలో వరసిద్ధి వినాయకుడిని ఏర్పాడు చేసి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. రైల్వే న్యూ కాలనీలోని లక్ష్మీగణేష్ ఆలయంలో నవనీత్ గణపతిగా అలంకరణలో ఉన్న వినాయకుడిని భక్తులు దర్శించుకొన్నారు. లక్ష్మీనారాయణపురంలో యువసేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాట్సప్ గణపతి పలువురిని ఆకర్షిస్తున్నది. మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్, వైసీపీ 34వ వార్డు నేత పైడి రమణ దర్శించుకున్నారు. విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఫౌండేషన్ ప్రతినిది పీలా హరి ప్రసాద్‌ను అభినందించారు. ఎంఈఎస్ గేట్ వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే తైనాల తదితరులు పాల్గొన్నారు. తాటిచెట్లపాలెం 80 ఫీట్‌రోడ్డులో బాహుబలి రూపంలో వినాయకుడుని గణేష్ యూత్ పవర్‌స్టార్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. తాటిచెట్ల పాలెం సాక్షిగణపతి ఆలయంలో శనివారం మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. తాటిచెట్లపాలెం 80 ఫీట్ రోడ్డులో సంతోషిమాత ఆలయం వద్ద లిటిల్ యూత్ బాయ్స్ ఏర్పాటు చేసిన వినాయక ఉత్సవాల్లో వైసీపీ నాయకులు సత్తి రామకృష్ణారెడ్డి, బొడ్డేటి గంగామహేష్, అడారి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.


సీతంపేట : గాంధీనగర్‌లో యువకులు ఏర్పాటు చేసిన పదకొండు తలల వినాయకుడు

బీసీ సంక్షేమ సంఘం సమావేశానికి తరలిరండి

సీతమ్మధార : బీసీల సమస్యలు, పరిష్కారంపై చర్చించేందుకు ఈ నెల 27న గుంటూరులో విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జి.కిశోర్‌కుమార్ తెలిపారు. సీతమ్మధారలో గల బీసీ సంక్షేమ సంఘం నగర అధ్యక్షుడు బుగత నరసింగరావు అధ్యక్షతన శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీసీ కిశోర్‌బాబు మాట్లాడుతూ బీసీలంతా ఐక్యంగా ఉండాలని, 13 జిల్లాల్లోని సుమారు 54 శాతం మంది బీసీలు తమ స్థాయికి తగిన విధంగా గ్రామ, వార్డు స్థాయిలో బీసీలు అందరినీ గుంటూరులో జరిగే సమావేనంలో పాల్గొనేలా చేయాలన్నారు. ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరవ రాంబాబు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.శేషగిరిరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇన్ని శ్రీనివాసరావు, నగర అధ్యక్షుడు బుగత నరసింగరావు, సంఘం నేతలు పాల్గొన్నారు.

అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు

మురళీనగర్ : నగర పరిధి 38వ వార్డు కప్పరాడ వైభవ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం ఆర్జీత సుప్రభాతసేవ నిర్వహించారు. ఆలయ అర్చకులు శేషుస్వామి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శన ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు బాలచిన్నయ్య, కార్యదర్శి ఐ.అప్పారావు, సభ్యులు పాల్గొన్నారు.

అలరించిన నృత్యరూపకం

వైభవుడి ఆలయంలో వినాయక ఉత్సవాల్లో బాగంగా శనివారం సాయంత్రం నృత్యకారిణీ మాధవి చిన్నారులతో కలిసి చేసిన మహిషాసుమర్ధని నృత్యరూపకం, చిన్నారుల శివతాండవం, కృష్ణలీలలు నృత్య రూపకాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.


నృత్య ప్రదర్శన ఇస్తున్న మాధవి, చిన్నారుల బృందం

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

పెందుర్తి	7396660208	లంకెలపాలెం	9160903339
సబ్బవరం	9885969119	నరవ	7396557667
పరవాడ	9866787641	సబ్బవరం రూరల్	9885323135
వేపగుంట	9963949649		



లంకెలపాలెం కూడలిలో వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విగ్రహం



పెందుర్తి : వుడా కాలనీలోని 18 అడుగుల వినాయక విగ్రహం



వెన్నెలపాలెంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బండారు దంపతులు



ప్రహ్లాదపురంలో ఏర్పాటు చేసిన 21 అడుగుల విగ్రహం

గణనాథా నమోస్తుతే

●ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు ● వాడవాడలా మండపాలు

పెందుర్తి : మండల వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పెందుర్తి కళాశాల వద్ద ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎంపీపీ రెడ్డి వరలక్ష్మి, టీడీపీ నగర ఉపాధ్యక్షుడు శరగడం చినఅప్పలనాయుడు పాల్గొన్నారు. చినముషిడివాడ వుడా కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 18 అడుగుల మట్టి వినాయక విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాలనీలో శనివారం లక్ష దీపోత్సవం నిర్వహించారు. శేనాతి వానిపాలెంలో మురళీగానం చేస్తున్న వేణుగోపాల వినాయక విగ్రహం ఏర్పాటు చేశారు. గుర్రమ్మపాలెం పంచాయతీ పరిధి అక్కిరెడ్డిపాలెం రామాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద సర్పంచ్ అక్కిరెడ్డి అర్జునమ్మ పూజలు చేశారు. పెందుర్తి బాలజీ నగర్, ప్రశాంతినగర్, సూర్యానగర్ కాలనీల యూత్ ఆధ్వర్యంలో వినాయకని మండపాలు ఏర్పాటు చేశారు. చీమలాపల్లిలో పర్యావరణ పరిక్షణ వినాయకుడు విగ్రహం ఆకట్టుకుంది. రాంపురంలో జరిగిన ఉత్సవాల్లో నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి అన్నంరెడ్డి అదీప్‌రాజ్, ఎంపీపీ రెడ్డి వరలక్ష్మి, సర్పంచ్ రెడ్డి నారాయణరావు పాల్గొన్నారు.

సబ్బవరం రూరల్ : సబ్బవరం మండలంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గ్రామాల్లో వినాయక చవితి మండపాలు విరివిగా ఏర్పాటు చేశారు. మండల కేంద్రం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో, జోడుగుళ్ల సమీపంలో ప్రతిష్ఠించిన వినాయకులను సాయంత్రం నిమజ్జనం చేశారు. మలునాయుడుపాలెంలో జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ, మాజీ ఎంపీపీ గండి దేముడు దంపతులు, జడ్పీటీసీ సభ్యుడు గేదెల సత్యనారాయణ పాల్గొన్నారు.

మండలంలోని దేవీపురంలో ఉన్న శ్రీ రాజరాజేశ్వరీదేవి ఆలయంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. శ్రీ యంత్ర మహామేరులో ముగ్గురమ్మల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతి ప్రతిమలకు భక్తులు పూజలు నిర్వహించారు. గురుపత్ని అన్నపూర్ణమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఆయా కార్యక్రమాల్లో భక్తులు ప్రేమలతారెడ్డి (యూఎస్ఏ), మోనికా(జర్మని)తో పాటు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

లంకెలపాలెం : లంకెలపాలెం, పరిసర గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వర్తక సంఘం వారు స్థానిక కూడలిలో మండపాన్ని ఏర్పాటు చేసి వినాయకుని ప్రతిష్ఠించారు. లక్ష్మీగణపతి హోమం చేశారు. కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు కొట్ని శ్రీనివాసరావు, మడక రమేశ్‌నాయుడు, సాలాపు వెంకటఅప్పారావు, యలమర్తి నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు. పెదముషివాడలో ఏర్పాటు చేసిన వినాయక చవితి ఉత్సవాల్లో స్థానిక టీడీపీ నాయుకులుయ యలమర్తి అచ్యుతరావు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మడకపాలెంలో జరిగిన ఉత్సవాల్లో సర్పంచ్ మడక రాజునాయుడు గణనాథునికి పూజలు చేశారు. మంత్రిపాలెం, శ్రీరామ్‌నగర్, శ్రీరంగనగర్‌తో పాటు పరిసర గ్రామాల్లో ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.

పరవాడ: వినాయకచవితి సందర్భంగా వాడవాడలా గణనాథుడికి పూజలు జరిగాయి. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి దంపతులు చేతుల మీదుగా వెన్నెలపాలెంలో పూజలు జరిగాయి. పరవాడ బొంకులదిబ్బ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడికి వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ నాయకుడు పైలా శ్రీనివాసరావు పూజలు చేశారు. తాణాంలో ప్రతిష్ఠించిన గణనాథుడిని జడ్పీటీసీ సభ్యుడు పైలా జగన్నాథరావు దర్శించుకున్నారు. వాడచీపురపల్లిలో ఏర్పాటుచేసిన మండపంలో ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు దంపతులు పూజలు చేశారు. ఈ భోనంగి పంచాయతీ పరిధి బొద్దపువానిపాలెంలో సర్పంచ్ బొద్దపు నూకరత్నం పూజలు చేశారు. రావాడ పంచాయతీ పరిధి శృంగారపాడులో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాన్ని మండల తెలుగుయువత మాజీ అధ్యక్షుడు వియ్యపు చిన్న దర్శించుకొని పూజలు చేశారు. ఫార్మాసిటీ పునరావాస కాలనీలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహానికి ఈ భోనంగి ఉపసర్పంచ్ బుగిడి రామగోవిందరావు దంపతులు తొలి పూజ చేశారు. పరవాడ సినిమాహాల్ జంక్షన్‌లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించగా పెందుర్తి నియోజకవర్గం ఇన్‌చార్జి బండారు అప్పలనాయుడు దర్శించుకొని పూజలు చేశారు.



సబ్బవరం రూరల్ : మలునాయుడుపాలెంలో వినాయకునికి నమస్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ



సబ్బవరం రూరల్ : వినాయక పూజలో గండి దేముడు



లంకెలపాలెంలో గణపతికి పూజలు చేస్తున్న చిన్నారులు



పెందుర్తి కళాశాల వద్ద ఏర్పాటు చేసిన మండపంలో శరగడం చినఅప్పలనాయుడు, ఎంపీపీ రెడ్డి వరలక్ష్మి



వేపగుంట లక్ష్మీనరసింహనగర్ పార్క్‌లో కాలనీవాసులు ఏర్పాటు చేసుకున్న గణనాథుడు



వాడచీపురపల్లిలో వినాయకుడికి పూజలు చేస్తున్న ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు




వేపగుంట లక్ష్మీనరసింహనగర్ పార్క్‌లో లింగాకృతితో వెలిగించిన దీపాలు



పరవాడ బొంకులదిబ్బ వీధిలో..



వేపగుంట : శేషపాన్పుపై పవళించిన గణపతి



వేపగుంట : బాలకృష్ణునిగా..

ఆంధ్రజ్యోతి
5
విశాఖ పశ్చిమ
విశాఖ సిటీ । ఆదివారం 27 ఆగస్టు 2017
గోపాలపట్నం । ఎన్ఏడీ జంక్షన్ । మర్రిపాలెం । మల్కాపురం । సింధియా । శ్రీహరిపురం

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

గోపాలపట్నం	7396557667
ఎన్ఏడీ జంక్షన్	9985403297
మల్కాపురం/శ్రీహరిపురం	9553235551
సింధియా	9985411688

పోలీస్ స్టేషన్ల ఫోన్ నంబర్లు

గోపాలపట్నం ట్రాఫిక్: 2760264

లా అండ్ ఆర్డర్: 2520933



కొత్తపాలెంలో పోలీస్ అధికారిగా వినాయకుడు



మల్కాపురంలో తల్లి పార్వతితో ఊయలలో..



శ్రీహరిపురంలో 32 అడుగుల వినాయకుడు



బుచ్చిరాజుపాలెంలో గోపాలుడుగా...

జై..జై..గణేశా!

ఘనంగా వినాయక చవితి మహోత్సవాలు

సృజనాత్మకంగా విగ్రహాల తయారీ

ఆకట్టుకుంటున్న మండపాలు



మర్రిపాలెం రైల్వే క్వార్టర్‌లో 30 అడుగుల వినాయకుడిని దర్శించుకున్న గణబాబు



అప్పలనరసింహం కాలనీలో కాటమరాయుడుగా..

ప్రశాంతినగర్‌లో ఓడ రూపంలో మండపం





శాంతినగర్ యూత్ ఏర్పాటు చేసిన వినాయకుడు

గోపాలపట్నం: వినాయక చవితి మహోత్సవాలు వాడవాడలా అంగరంగా వైభవంగా జరిగాయి. చవితిని పురస్కరించుకుని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఉత్సవ మండపాల్లో ఘనంగా చవితి పూజలు నిర్వహించారు. కాగా ఈ ఏడాది కూడా చవితి ఉత్సవాల నిర్వహణలో నిర్వాహకులు చాలా పోటీపడ్డారు. ఉత్సవ మండపం నిర్మాణం నుంచి ఉత్సవ విగ్రహ ప్రతిమ వరకూ ఎంతో వైవిధ్యంగా, సృజనాత్మకంగా ఉండే విధంగా తయారు చేశారు. పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఉత్సవ మండపాలు, ఉత్సవ ప్రతిమలను తిలకించడానికి జనాలు భారీగా తరలివచ్చారు.

కొత్తపాలెం గ్రామంలోని యువబాయ్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న చవితి ఉత్సవాల సందర్భంగా పోలీస్టేషన్ ఆకారంలో ఏర్పాటు చేసిన సెట్ ఎంతో ఆకర్షణీయంగా నిలిచింది. అధికారుల గదులు, లాకప్‌ల ఏర్పాటు ఎంతో ఆకర్షణీయంగా నిలిచాయి.ఇదే ప్రాంతంలోని అప్పలనరసింహనగర్ లో నిర్వహిస్తున్న చవితి ఉత్సవాల్లో కాటమరాయుడుగా గణపయ్య దర్శనమిచ్చాడు. కోడి పందాలు జరుగుతుంటే న్యాయనిర్ణేతగా గణపయ్య కూర్చున్నట్టు ఏర్పాటు చేసిన సెట్ ఎంతగానో ఆకట్టుకుంది. ఇక గోపాలపట్నం ప్రశాంతినగర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓడ ఆకారంలోని మండపం ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఎన్ఏడీ ప్రాంతంలో..

ఎన్ఏడీ జంక్షన్: ఎన్ఏడీ కొత్తరోడ్డు పరిసర ప్రాంతాల్లో వినాయక చవితి వేడుకలు వైభవంగా నిర్వహించారు. మర్రిపాలెం వుడా లేఅవుట్ లక్ష్మీగణపతి ఆలయం, సాకేత్‌పురం మహాగణపతి ఆలయాలలో ఉదయం నుంచి విశిష్ఠ అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుచ్చిరాజుపాలెంలో స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణుడి అవతారంలోని వినాయకుడి విగ్రహం అందరినీ ఆకట్టుకుటుంది. శాంతి నగర్ యూత్ ఆధ్వర్యంలో పందిరిలో సూర్యప్రభ వినాయకుడు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. మర్రిపాలెం రైల్వే క్వార్టర్స్‌లో 30 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే పి.గణబాబు, డీఆర్ఎం ముకుల్ శరన్ మాథూర్ వచ్చి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం సాయంత్రం నుంచి భక్తులు పందిళ్లలో ఉన్న వినాయకులను దర్శించుకునేందుకు బారులు తీరారు.

పారిశ్రామిక ప్రాంతంలో..

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతంలో వినాయచవతి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మల్కాపురం ఎస్సీ కాలనీలో స్థానిక యువకులు ఊయలలో పార్వతిదేవి, వినాయకుడు ఊరేగుతున్నట్టు, ప్రకాశనగర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రతినిధులు వినాయకుడు గరుడ వాహనంపై సంచారం చేస్తున్న విగ్రహం ఏర్పాటు చేశారు. శ్రీహరిపురం సరస్వతి గ్రౌండ్‌లో రాయల్ ఫ్రండ్స్ ఆధ్వర్యంలో 32 అడుగల ఎత్తుగల విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.



కొత్తపాలెం యువ బాయ్స్ ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్ సెట్



గరుడ వాహనంపై..

ఎస్ఎస్‌టీఎల్ సమీపంలో కారు బోల్తా

తాటిచెట్లపాలెం : ఎన్ఏడీలోని ఎస్ఎన్‌టీఎల్ ఎదురుగా శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఓ కారు అదుపుతప్పి బోల్తా పడింది. బోల్తా పడినపుడు కారులో నుంచి పొగలు రావడంతో వెంటనే ఆపి వేశారు.

కారులో వున్న ఇద్దరు వ్యక్తులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. రోడ్డు మధ్యలో ఉన్న కారును కంచరపాలెం ట్రాఫిక్ పోలీసులు క్రేన్ సహాయంతో తొలగించారు.



రహదారి మధ్యలో బోల్తా పడిన కారు

జీవీఎంసీ ఏఈపై యువకుడి దురుసు ప్రవర్తన

మల్కాపురం: కుళాయి పన్నులు చెల్లింపులు...అక్రమ కుళాయి కనెక్షన్ల వ్యవహారం తనిఖీలు చేస్తున్న మంచినీటి సరపరా విభాగం అదికారులపై రామకృష్ణాపురం ప్రాంతానికి చెందిన ఓ యువకుడు తిరగబడి బీభత్సం సృష్టించాడు. దీంతో సదరు అధికారులు భయభ్రాంతులకు గురై మల్కాపురం పోలీసులకు ఈ విషయమై సమాచారం అందించారు. 45 నుంచి 49 వార్డులకు సంబంధించిన మంచినీటి సరఫరా విభాగం ఏఈ సునీల్‌కుమార్ తన సిబ్బందితో శనివారం రామకృష్ణాపురం ప్రాంతంలో కుళాయిల బిల్లులు ఎవరెవరు చెల్లించాలి, అలాగే అక్రమ కుళాయి కనెక్షన్‌ల తనిఖీలు చేపట్టారు. ఇంతలోనే ఓ యువకుడు ఏఈపై, సిబ్బందిపై దుసురుగా వ్యవహరించాడు. దీంతో ఏఈ మల్కాపురం పోలీసులకు సమాచారం అందించారు. ఇటీవల ఓ అక్రమణ నిర్మాణం విషయంలో కూడా కొందరు వ్యక్తులు జీవీఎంసీ అధికారులపై తిరగబడ్డారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఆంధ్రజ్యోతి
గాజువాక
5
విశాఖ సిటీ। ఆదివారం 27 ఆగస్టు 2017
గాజువాక । కూర్మన్నపాలెం । అక్కిరెడ్డిపాలెం । ఉక్కుటౌన్‌షిప్ । ఉక్కునగరం । పెదగంట్యాడ

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

గాజువాక	9985411180	ఉక్కు టౌన్‌షిప్	9966240100
గాజువాక టౌన్	9985411688	అగనంపూడి	9160903339
కూర్మన్నపాలెం	9246673446	పెదగంట్యాడ	7386962447
అక్కిరెడ్డిపాలెం	9618114765	ఆటో నగర్	9030939948


ఉక్కు టౌన్‌షిప్‌లో..


డ్రైవర్స్‌కాలనీలో.. 'వారధి కడుతున్న గణనాథుడు'


వెంకటేశ్వర కాలనీలో వినాయకుడికి పూజలు


టీవీఎన్ కాలనీలో తిరుమల గణపతి

జై జై గణేశ..

వాడవాడలా వినాయక ఉత్సవాలు
కొలువుతీరిన విభిన్న గణపతులు


వెంకన్నపాలెంలో గణనాథుడు


కొత్త గాజువాక సీతారాంనగర్‌లో రాజీవ్ యూత్ ఆధ్వర్యంలో రాజగణపతి

కూర్మన్నపాలెం/ ఆటోనగర్: పారిశ్రామిక ప్రాంతంలో వినాయక చవితిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అందరి ఇళ్లలోనూ భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. వడ్లపూడి లోని శ్రీ వాసవీ కల్యాణ మండపం ఆవరణలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో కారుమూరి మహేష్, సోము సతీష్, రాజేష్ పూజలు నిర్వహించారు. భరత్‌నగర్ ఐటీఐ సమీపంలో ఏర్పాటు చేసిన నవ శీర్ష గణనాథుడిని మాజీ కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు, పద్మజ దంపతులు దర్శించుకున్నారు. ఎస్టీబీఎల్‌లో నెమలి వాహనంపై ఊరేగుతున్న వినాయకుడికి ఎస్టీబీఎల్ అధినేత గుత్తికొండ వీరభద్రరావు పూజలు చేశారు. కణితి కాళింగుల వీధిలో ఏర్పాటు చేసిన బొజ్జ గణపయ్యను దర్శించిన వారిలో ప్రగడ వేణుబాబు, దుగ్గపు దానప్పలు, శ్రీను, ముద్దపు దామోదర్, శంకరరావు, మురళీ మోహన్ ఉన్నారు. 'పని వద్దు బడి ముద్దు' అంటూ బాల కార్మికులను ప్రోత్సహించ వద్దనే సందేశంతో జూనియర్ కేసీసీ రాయల్స్, కాశీపాలెం గ్రామ యూత్ కమిటీ వారు ఏర్పాటు చేసిన గణేష్ ప్రతిమ పలువురికి ఆదర్శప్రాయంగా నిలిచింది. శ్రీరామనగర్, పాత కర్ణవానిపాలెంలో ఏర్పాటు చేసిన ఏకదంతునికి మండపంలో డాక్టర్ కరణంరెడ్డి నరసింగరావు, కరణం కనకారావు, పప్పు శంకర రావు తొలి పూజ నిర్వహించారు. టీవీఎన్ కాలనీలో బాల వినాయక సేవా సంఘం ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవాలయ గర్భ గుడి సెట్‌ను నిర్మించి వినాయక విగ్రహం ఏర్పాటు చేశారు. ద్రోణంరాజు కల్యాణ మండపం వద్ద మండపం సెట్ భక్తులను విశేషంగా అలరిస్తోంది. గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద సంతోష్, నవీన్, నాని. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అక్కిరెడ్డిపాలెంలో..

అక్కిరెడ్డిపాలెం: అక్కిరెడ్డిపాలెం యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో హైస్కూల్ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన 35 అడుగుల భారీ వినాయకుడిని మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య తదితరులు దర్శించుకున్నారు. ప్రసన్నగిరిపై గణపతి ఆలయంలో జరిగిన వేడుకల్లో దేవస్థానం ఛైర్మన్ గణపతిరాజు రాజేశ్, మేనేజర్ పద్మావతి తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. వెంకటేశ్వరకాలనీలో ఏర్పాటు చేసిన 20 అడుగుల వినాయకుడికి కె.పార్వతీశం, యువశ్రీ ప్రత్యేక పూజలు చేశారు. తుంగ్లాంలోని నీలాపు వీధిలో, మార్కండేయ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవాలను టీడీపీ నేత కాకి గోవిందరెడ్డి తొలి పూజ చేసి ప్రారంభించారు.

పెదగంట్యాడలో..

పెదగంట్యాడ: వెంకన్నపాలెం, గంగవరం గ్రామాల్లోని వినాయక ఉత్సవాల్లో వైసీపీ నేత ధర్మాల శ్రీను ప్రత్యేక పూజలు చేశారు. 52వ వార్డులోని వినాయక మండపాల వద్ద మాజీ కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు, ములకలపల్లి ఈశ్వరరావు, తులసీదాస్ పూజలు చేశారు. సంకటమోచన గణపతి దేవాలయంలో జరిగిన పూజల్లో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, మంత్రి రాజశేఖర్, శ్రావణ్ షిప్పింగ్ అధినేత సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. హెచ్‌బీ కాలనీలో జరిగిన పూజల్లో యెల్లేటి శ్రీను పాల్గొన్నారు.

చిననడుపూరు, సీతానగరం, రజకవీధిలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సత్యనారాయణపురంలో జరిగిన వేడుకల్లో దొడ్డి రమణ ప్రత్యేక పూజలు జరిపారు. వుడా కాలనీలో జరిగిన వేడుకల్లో బీజేపీ నేత గోలి శంకరరావు పాల్గొన్నారు.

పాతగాజువాకలో వినూత్న రూపాల్లో..



గాజువాక టౌన్: పాతగాజువాకలో షాపింగ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'మోటు-పట్లు' వినాయకుడిని రూపొందించారు. మంగళగిరి కాంప్లెక్స్ షాపింగ్ మాల్ వద్ద సిద్ధి, బుద్ధి ప్రసన్న వినాయకుడిని ఏర్పాటు చేశారు.

అగనంపూడిలో..

అగనంపూడి: పెదమడక సంపత్ వినాయక ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ప్రతినిధులు మోటూరి వెంకటరమణ, మడుగల నర్సింగరావు, విందుల నారాయణరావు, మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో లక్ష్మీగణపతి హోమం నిర్వహించారు. కొండయ్యవలసలో మెగా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక ఉత్సవాల్లో స్టీల్‌ప్లాంట్ సీఐ లక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బలిరెడ్డి సత్యనారాయణ, బలిరెడ్డి శ్రీను, చందూ రమేశ్, సాయిన సన్యాసిరావు, కొర్రాయి నాగార్జున ఏర్పాట్లు పర్యవేక్షించారు. పాతఅగనంపూడి నూకాంబికా యూత్, అట్టవానిపాలెం,

టౌన్‌షిప్‌లో..

ఉక్కుటౌన్‌షిప్: టౌన్‌షిప్‌లోని 12సెక్టార్లలో, ఉక్కుక్లబ్, స్టీల్‌క్లబ్‌లో, వివిధ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలను ప్రతిష్టించారు. ఉక్కు కార్మిక సంఘ నాయకులు మంత్రి రాజశేఖర్, గంధం వెంకటరావు, ఎన్.రామారావు, జె.అయోధ్యరాం, నీరుకొండ రామచంద్రరావు, పాడి త్రినాథరావు, విళ్లా రామ్మోహన్‌కుమార్, నల్లూరు సూర్యనారాయణలు ఆయా మండపాల వద్ద పూజలు నిర్వహించారు. ఉక్కుక్లబ్‌లో కార్యదర్శి దుర్గాప్రసాద్, స్టీల్‌క్లబ్‌లో కార్యదర్శి విద్యుత్‌కుమార్ వర్మలు పూజల్లో పాల్గొన్నారు.



కూర్మన్నపాలెంలో నవదుర్గ గణపతి


ఫార్మాసిటీ పునరావాస కాలనీలో..

కాలనీల్లో తగ్గిన సందడి

పోలీసు శాఖ తీరుపై నిరాశ

గాజువాక టౌన్: పారిశ్రామిక ప్రాంతంలో గతేడాదితో పోల్చితే ఉత్సవ సందడి తగ్గిపోయింది. పోలీస్ శాఖ కఠిన నిబంధనలతో ఉత్సవ నిర్వాహకులు వెనక్కితగ్గారు. లైటింగ్ సందడిగాని, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఎక్కడా కనిపించలేదు. పాత గాజువాక జంక్షన్ నుంచి ఆటోనగర్, కొత్తగాజువాక జంక్షన్ నుంచి పాత గాజువాక జంక్షన్ వరకు గతంలో 50 చోట్లకు పైగా ఉత్సవాలు జరిగేవి. ఈ ఏడాది ఆ సంఖ్య ఐదుకే పరిమితమైపోయింది. అలాగే.. చవితి రోజున విగ్రహాలను దర్శించుకునేందుకు భారీగా ప్రజలు తరలివచ్చేవారు. ఈసారి జనాల సందడి కూడా లేకపోవడంతో రోడ్లన్నీ బోసిపోయాయి. ఇక.. కాలనీలు, అపార్ట్‌మెంట్లలో గతేడాది సుమారు నాలుగు వేల మండపాలు ఏర్పాటుచేయగా ఈసారి కేవలం 400కే పరిమితమవడంతో ఎక్కడా సందడి కానరాలేదు.


రైతు కష్టాలను తొలగించేందుకు తపస్సు చేస్తున్న వినాయకుడు


శిలానగర్‌లో ఫలాలతో గణపతికి అలంకరణ